REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHUPRASAD

Vol. 27 } మద్రాసు 28-5-40 మంగళవారము MADRAS, TEUSDAY MAY 28, 1940 { No. 53

హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

ప్రధానకార్యాలయము:—మచిలీపట్టణము.

31-12-1939 తేదీన
ప్రభుత్వదిపాజిటుక్రింద రు. 82,253
వెట్టు బదిధరల మార్పు క్రింది క్షేమనిధి } ,, 6,449

శ్రీ దుర్గాకళామందిరము,

27-5-40 సోమవారము

మొదలు

జయభారతీ మువీటోన్ వారి టాకీఫిల్ము

నిరంకుశం
SHARIF DAKU

రాబోవు తెలుగుటాకీ

31-5-40 తేది మొదలు

వాహినీవారి

సుమంగళి

నెరసిన వెంట్రుకలు??

నెరసినవెంట్రుకలకు కప్పులను ఉపయోగింపవలదు. మా తైలము నుపయోగించినచో 60 సంవత్సరములైనను వెంట్రుకలు నెరవవు. కొన్ని వెంట్రుకలు మాత్రమే నెరసియుండినచో రు. 2/- లు ఖరీదు గల బుడ్డిని కొని వాడినచో చాలును. అధికముగ వెంట్రుకలు నెరసినచో రు. 3/8 లు ఖరీదు గల బుడ్డి మందు వాడినచో చాలును. పూర్తిగ వెంట్రుకలు నెరసియుండిన రు. 5/- లు ఖరీదు గల సీసా చాలును. గుణము లేనిచో ఇచ్చిన డబ్బుకు రెండింతలు వాపసు చేయబడును.

ఉత్తరములు ఇంగ్లీషున వ్రాయవలెను.

Mrityunjaya Sudha Oushadhalaya,
No. 281, P. O. Katrisarai (Gaya)

ఫాన్సీ లివర్ రిస్టువాచ్ రు. 2-12-0

చిన్నసైజు 5 పరులు గ్యారంటీ. గుండ్రని రకము, చదరము లేక నలచదరము ఖరీదు రు 2/12. శ్రేష్ఠమైనది రు 3/4 బంగారు వర్ణము గలది రు 3/8 శ్రేష్ఠమైనది రు 4/8. బొమ్మలో వున్నమాదిరి లేడీవాచ్ రు 6/0 రాళ్లతోకూడ రోల్డుగోల్డు వాచ్ రు 8/0 శ్రేష్ఠమైనది రు 10/, తపాలఖర్చుప్రత్యేకం. Pioneer Watch Co. (A. M.) P. B. No. 11428, Calcutta

రైళ్ల రాకపోకలు

(సెంట్రల్ యం. యస్. యం. రైల్వే.)

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 20	ఉ. 7 20
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 8 0	రా. 6 35
పూరీ పాసింజరు	రా. 8 30	ఉ. 10 45
కాచలి పాసింజరు	మ. 12 40	మ. 2 50
బొంబాయి మెయిలు	రా. 8 50	ఉ. 6 5
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 25	సా. 5 35
రాయచూరు పాసింజరు	ఉ. 9 25	సా. 8 55
కజీపేటపాసింజరు	—	ఉ. 9 45
కజీపేటపాసింజరు	—	రా. 9 30
బెంగుళూరు మెయిలు	రా. 9 25	ఉ. 6 15
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 10
బెంగుళూరు పాసింజరు	ఉ. 6 25	రా. 8 7
బెంగుళూరు పాసింజరు	రా. 9 40	ఉ. 5 35
బోలారోపేట పాసింజరు	మ. 12 15	మ. 2 0
కొట్పాడి పాసింజరు	సా. 5 30	—
అరక్కోణం పాసింజరు	సా. 6 25	—

యస్. ఐ. రైల్వే (సెంట్రలు)

మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 7 35
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 10	ఉ. 6 30
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 5	ఉ. 8 35

(ఎగ్మూరు)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె	రా. 9 0	ఉ. 6 50
షెనోయ్ పాసింజరు	ఉ. 7 30	రా. 7 5
తిరువండ్రం ఫాస్ట్ పాసిం	రా. 9 40	ఉ. 6 5

(కార్డులైను)

తిరుచినాపల్లి ఎక్స్‌ప్రె	రా. 10 15	ఉ. —
తిరుచినాపల్లి ఫాస్ట్ పాసిం	—	మ. 2 55
తిరువండ్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 15	ఉ. 7 5
ధనుష్కోటి ఫాస్ట్ పాసిం	ఉ. 11 35	మ. —
,, (నెం 25) ,,	—	ఉ. 7 10

(బీచి)

పూంబరం పాసింజరు	ఉ. 6 17	ఉ. 9 21
,, ,,	మ. 1 30	సా. 5 42
,, ,,	సా. 5 56	రా. 9 8

అమృతాంజనము వారి

46 సం॥

తామరతైలము

తామర, తీట, ఏనుగుగజ్జి, శోఫ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.

పాటర్

డార్లింగ్

దంతచూర్ణము

పండ్ల పోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తోముటకు బాగుగా నుండును.

డబ్బి 1 కి 0-2-0.



ఆంధ్రగ్రంథమాల

శతకకవుల చరిత్ర

వంగూరు సుబ్బారావుగారు రచించినది. శతకవాఙ్మయముయొక్కయు శతకకవులయొక్కయు సమగ్రమైనచరిత్ర దీనిలో వివరింపబడియున్నది. వెల 1-8-0

తంజాపురాంధ్రనాయకరాజ చరిత్ర

కురుగంటి సీతారామయ్యగారు రచించినది. తంజావూరును పరిపాలించిన ఆంధ్ర నాయకరాజుల చరిత్రోదంతములు సవిస్తరముగా వివరింపబడియున్నవి. అనేక చిత్రపటములతో సంకలితమై యున్నది. వెల 1-0-0

జీర్ణవిజయనగర చరిత్ర

కుందూరు ఈశ్వరదత్తుగారు రచించినది. కృష్ణదేవరాయల రాజధానియైన హంపీ విజయనగరముయొక్క ప్రాచీన వైభవమును కన్నులకు కట్టినట్లు వివరించుచున్న చారిత్రక గ్రంథము. అనేక చిత్రములతో సంకలితమైనది. వెల 1-0-0

ప్రార్థన గీతావళి

త్రికాలములయందును పఠనచేయుటకు ఉపయోగపడునట్లు ఉపనిషత్తులు మొదలైన వాటినుండి సంకలితములయిన శ్లోకములు. తాత్పర్యముతోకూడ ప్రకటింపబడినవి. వెల 0-4-0

(పైగ్రంథము లన్నియు కొలదిప్రతులు మాత్రమే కలవు.)

ఆంధ్రవాఙ్మయసూచిక

1927-వ సంవత్సరము వరకును ముద్రితములైనట్టియు, అముద్రితములై వివిధభాండాగారములం గున్నట్టియు ఆంధ్రగ్రంథముల పట్టిక. వెల 1-0-0

శతకమంజరి

భక్తిసంపుటము. ప్రాచీనశతకముల క్రోడీకరణము. వెల 1-0-0

ఆత్మకథ

నేటికాలమునకు యుగపురుషుడుగా పరిగణింపబడుచున్న గాంధీమహాత్ముని యొక్క సమగ్రమైన జీవితచరిత్ర ఇది. ఈచరిత్రము మహాత్ముడే స్వయముగా వ్రాసియున్నాడు. శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు దానిని సరళమైన శైలిలో ఆంధ్రీకరించియున్నారు. రెండు సంపుటములు. వెల 1-12-0

భీష్ముడు

ఇది ఒక నాటకము. గ్రంథకర్త పోణకా పిన్నిశెట్టిగారు. నాటకకళా ధురంధరులైన హెన్రిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాంతు' అను మూల గ్రంథముయొక్క ఆంగ్లానువాదము దీనికిమాతృకకాల దేశానుసారముగా కొన్ని మార్పులతో లక్ష అనుసరింపబడియున్నది. వెల 1-0-0

అళియరామభూపాలుడు

టి. శివశంకరముగారు రచించినది. విజయనగరపు రాజు అళియరామరాయల సమగ్ర జీవితచరిత్ర. త్రివర్ణ, ద్వివర్ణ, ఏకవర్ణ, చిత్రములతో సర్వాంగసుందరముగా ప్రకటితమైన చరిత్ర గ్రంథము. వెల 1-0-0

(కొలది ప్రతులుమాత్రమే మైసూరులు కలవు.)

చాల పద్దెనుబడినవి. పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్రగ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు.

అల్పరోగసాయనశాల,
ముక్త్యాల
ఆయుర్వేదౌషధములకనిలయము

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రకటన

గుంటకల్లు-బెజవాడ సెక్షనులో కంభం, దొనకొండ స్టేషనుల మధ్య అతివృష్టివలన చెడిపోయిన లైను బాగు చేయబడినది. ప్రయాణీకుల బండ్లు సరాసరి నడచుచున్నవి.

లైనంతటను ప్రయాణీకుల బండ్లు యథాప్రకారముగా నడుచుచున్నవి.

మదరాసు.
28-వ మే 1940.

టి. స్టీఫెన్‌సన్,
చీఫ్ కమర్షియల్ మేనేజరు.



విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన ఈ ఉత్తమోత్తమ నవలను గ్రంథరూపంగా ప్రకటించినాము. అమ్మకమునకు సిద్ధముగా నున్నది. ఆశాభంగం చెందకుండా ప్రతులకు వెంటనే ఆర్డరు ఇచ్చుకోవడం మంచిది. వెల 8 అణాలు మాత్రము—తపాలాఖర్చు వేరు.

ఆంధ్రగ్రంథమాల : : తపాలాపెట్టె 212 : : మద్రాసు.

కావలెను

పట్టుబట్టలు, చీరెలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ధర్మాయి వేరేయివ్వబడును. సెక్యూరిటీ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. కోరినచో ఉచితముగా వివరములు, శాంపిల్సు పంపబడును.

Alfred Palace, Ludhiana.

WANTED

Persons of either sex to sell Silk Sarees, Shirtings, Suitings etc., Monthly remuneration Rs. 150/- rising to 300/- Samples free.

Bharat Knitting Works (Regd.),
LUDHIANA.

ఔషధములు

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్.

శాస్త్రీయమైనట్టియు, రహస్యము లేనట్టియు ఔషధములకు పుట్టినిల్లు.

చ్యవనప్రాశము

వాడిచూడుడు. బలహీనము, దగ్గు, క్షయ మొదలగు దీర్ఘ వ్యాధులలో ఉపయోగము.

1 పౌను రు. 3/- 4 ఔన్సులు రు. 1/-

మారు రూపాయలకు తక్కువకాని ధరావత్తు కట్టగల ఏజంట్లు కావలెను. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి. ఎ., ఎమ్. బి. అండ్ సి. ఎమ్. మానేజింగు డైరెక్టరు, 43, హారీసు రోడ్డు, పాంటు రోడ్డు, మదరాసు. No 1



వేలము నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానముల బంగారు, వెండి వగైరా

తిరుమల తిరుపతి దేవస్థానములో చాబడిన బంగారు, వెండి వగలు వగైరా వస్తువులు, 1940-వ సంవత్సరము జూన్ నెల 5-వ తేది బుధవారము పగలు 1 గంట మొదలు, తరువాత వేలము పూర్తి అనువర్తకు ప్రతిదినమును పగలు 12 గంటలకు ప్రారంభించి, మద్రాసు 13, 14 సెకండ్ లైన్ వీధిలో నుండు దేవస్థానము ముద్రాక్షరశాలయందు వేలము చేయబడును. పదకు వేలములో పనాలు చేయగోరువారు ముందుగా రూ. 200/- ధరావత్తు కట్టవలెను. వేలముయొక్క మిగతి విషయములను మద్రాసు, పచగు దేవస్థానము ప్రెస్ మేనేజరువారిని గాని, తిరుమల తిరుపతి దేవస్థానముల కమీషనరు వారి ఆఫీసులో గాని అడిగి తెలిసికొనవచ్చును.

(Sd) సి. సాంబయ్య,
కమీషనర్.

INDIA EQUITABLE INSURANCE CO., Ltd.,
CALCUTTA.

ఇండియా ఈక్విటబిల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్. కలకత్తా.

పట్టాదారులకు నోటీసు

పట్టాదారుల డైరెక్టరుల ఎన్నికను గూర్చి.

1938-వ సంవత్సరపు భీమా చట్టము 48 వ (1) సెక్షను ననుసరించి పట్టాదారులలో నుండి ఇద్దరు డైరెక్టర్లను యెన్నుకొనవలసి యున్నది. కొని అర్హతగల వారిపద్దనుండి రెండేదరఖాస్తులు వచ్చియుండుటచే 1940 వ సం॥ మే నెల 31-వ తేదీన జరుగగలదని తొలుత ప్రకటించిన సమావేశము 1939-వ సం॥ భీమా నియమావళి లోని 14 మూలు 3 వ సబ్-మూలు ననుసరించి, పద్దనుపట్లు యిరుమూలముగా ప్రకటించడమయినది.

శ్రీ బి. కె. మండల్ గారును, శ్రీ హెచ్. బి. మిత్రాగారును పైనిబంధన ననుసరించి కంపెనీ పట్టాదారుల తరపు డైరెక్టర్లగా ఎన్నుకొనబడినట్లు కూడ ప్రకటించడమయినది.

డైరెక్టర్ల బోర్డు ఆర్డరుతో.

నెరసిన వెంట్రుకలకు స్వస్తిచెప్పండి.

రంగులు పూసికొను, మా 'బీరేంద్ర మోహిని సువాసన తైలము'ను వాడి 60 ఏండ్లవరకు జుట్టు నల్లగా నుండునట్లు చేసుకొనండి. కొంచెముగా నెరసినట్లయిన రు 2/- సీసా, చాల నెరసిన రు 3/4 సీసా, తాదాపు పూర్తిగా నెరసిన రు 4/8 సీసా. పనిచెయ్యనిచో రెట్టింపుసర వాపసు

END GREY HAIR STORE,
P. O Katrisarai (Gaya)

Letter-Writing is growing to be the essential requirement of success. You cannot neglect to Master the Art.
The 10th Ed. of K. M. BANERJEE'S WIDE WORLD
ENGLISH CORRESPONDENCE
Contains hundreds actual and Typical Letters, covering the whole of Commercial and business Correspondence, Family Correspondence, School Correspondence, General Forms, Service Rules, Submission of Petition to Government, together with a new chapter on every day useful definitions. Price Re. 1/12, Post As. 7.
INDUSTRY BOOK DEPT.,
22, R. G. KAR Road,
SHAMBAZAR, CALCUTTA.

మదనకామేశ్వర లేహ్యం

బలవర్ధకమయినది. మేహము, నికౌకిక, నిస్సత్తువ, పక్షవాతము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తిని, కలిగించుటలో అప్రతిహతమయినది. 2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బి రు 1-4-0 వి. పి. 0-7-0

(1) వి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరికేపి - నెల్లూరుజిల్లా.

శ్రేష్ఠమైన గడియారము



క్రొత్త ఫాన్సీల ఆకారము రు 3/8 మాదిరి గడియారమును చూచి మోసపోకుడు. రు 9/- విలువగలిగే ప్రస్తుతము మాచే రు 3/8 కు మాత్రమే అమ్మబడుచున్నది.

వేలకొలదిమంది ఈగడియారమును మెచ్చుకొనిరి. 8 సంవత్సరములు గ్యారంటీ. 8 గడియారములు ఒకేసారి కొనిన పోస్టేజీ ఉచితము.

MIDLAND WATCH Co.,
9-1A. Chintamoni Das Lane.
Calcutta 23

ఆంధ్రదేశ వార్తలు

బదినేహాళు

మే 26:— అదవానిస్టేటులోని బదినేహాళు గ్రామం శ్రీ రావుసాహెబు తిమ్మారెడ్డిగారి బోర్డు ఉన్నత ప్రాథమిక పాఠశాల భవనమున 26-5-40 వ తేదీన "పౌనక-సంఘము" శ్రీ బి. రంగారెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమాయెను. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ తిమ్మారావు గారు మాట్లాడిరి. (ఒ. వి.)

కనుపర్రు

మే 22:— నర్సరావుపేట తాలూకా, కనుపర్రు గ్రామంలో క్రొత్తగా రేడియో స్థాపించబడినది. యుద్ధవార్తలు వినుటకు గ్రామజనులు తండోపతండములుగా రేడియోవద్ద మూగుచున్నారు. యిదివరలో గ్రామంలో గ్రంథాలయం వల్ల జరిగిన ప్రచారమునకు ఇది దోహద మిచ్చుచున్నది. (ఒ. వి.)

పెద్దూరు

మే 24:— యీ దినం చిత్తూరుజిల్లా, పలమనేరు తాలూకా, పెద్దూరు గ్రామంలో నుండు కాంగ్రెసుకమిటీ సత్యాగ్రహ కమిటీగా మార్చబడినది. సదరుకమిటికి శ్రీ పి. పాపయ్యనాయుడు గారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. శ్రీ ఏ. యం. కృష్ణయ్య, బి. గంగయ్య, పాపయ్యనాయుడు, యస్. మునసామిగార్లు సత్యాగ్రహ ప్రమాణపత్రముపై సంతకములు చేసినారు. (ఒ. వి.)

జయపురం

24-5-40 తేదీని జయపురం మహిళాసంఘం యొక్క ద్వితీయ సమావేశము జరిగెను. ఇటీవల జయపురంలో క్రొత్తగా మహిళాసంఘము ఒకటి ఏర్పడెను. ఈసంఘమునకు శ్రీ జయపురం సంస్థానము చీఫ్ ఫారెస్టు ఆఫీసరు శ్రీ శంకరు ఆల్వారిపతి శ్రీమతి కమలా ఎస్. ఆల్వారు అధ్యక్షత వహించిరి. ఇచ్చటి లేడీ డాక్టరు మిస్ శాంతమ్మాక్ గారు దీనికి కార్యదర్శిని. ఇట్టి మహిళాసంఘ మేర్పడుట కిదియే ప్రథమపర్యాయము.

* * *

ఆగా మెమోరియల్ టోర్నమెంట్సు జయపురంలో సుమారు 15 దినములనుండి జరగుచున్నవి. కోరాపుట్టి పోలీసు ఏ. బి. లు కోరాపుట్టి లోకల్ ఎ. బి. లు. కోరుపుట్టిస్కూలు, నవరంగపురం జంక్షన్, జయపురం జాలీబదర్సు ఏ. బి. లు జయపురంజట్టు జయపురం స్కూలు టీము, మొత్తము పదిటీములు పోటీచేసినవి. 24-5-40 తేదీని సైనల్సులో కోరాపుట్టి పోలీసు ఏ. టీము విజయ మందినది. (స్వ. వి.)

ఎలమంచిలి

మే 25:— గత మార్చినెల 26 తేదీని దేవరం గ్రామములో సప్పావాళ్లు, కూరందాసువాళ్లు అను 2 కక్షలవారికి గోతులచిలక అనే పొలము విషయమై జరిగిన కూనీల సందర్భమున, సదరు 2 పార్టీలవారిమీదను పోలీసువారు పెట్టిన క్రిమినల్ కేసులు 2 యీనెల 7 తేదీ నుండి నేటివరకు స్థానిక 2 వ క్లాజు మేజిస్ట్రేటువారగు శ్రీ పెద్దాడ వెంకటేశ్వర్లుగారి ఎదుట విచారణ జరుగుచున్నది. ప్రథమమున ఒక పార్టీ యగు కూరందాసువారిని ముద్దాయిలుగా చేర్చి, 2 వ పార్టీవారిని మొత్తం 40 మందిని సాక్షులుగా విచారణ గావించిరి. ముద్దాయిల తరపున శ్రీ బుర్రా హనుమన్నశాస్త్రి, ఓరుగంటి సోమసుందరంగార్లును, పోలీసు తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వి. శ్రీనివాసరావుగారును వాదించిరి. రెండవ పార్టీ అగు సప్పావారిమీద పెట్టినకేసులో తుని డాక్టరుగారు తప్ప తక్కిన 24 సరు సాక్షులు విచారణ గావింపబడిరి. సదరు రెండుకేసులలోను డిఫెన్సు సాక్ష్యములేదు. రెండవకేసులో ముద్దాయితరపున ప్లీడరు లేదు.

తిరిగి కేసు తే 27 దీకి వాయిదా వేయబడినది. యింతవరకు సప్పావాళ్ల తరపున 8 గురు, కూరందాసు వాళ్లతరపున ఒకరు సదరు హాల్యిల సందర్భమున మృతి నొందిరి. (స్వ. వి.)

నిడదవోలు

మే 21:— మొన్నటి రాత్రినుండియు నిచుట జడివాన కురియుచున్నది. యింతకుముందు తీవ్రముగా గాయపడ్డ ఎండలు, యింతటినో లిస్తనని పూహించబడుచున్నది. నిన్నటిరాత్రి వీచిన గాలికిన్నీ, వర్షమునకును యీ పురమునకు చెంత నల వద్దమ్మతోట పనిపాడున చేలయందు ఆగి యుండిన వాకిళ్ళవుల గ్రామమునకు చెందిన ఒక నల్లవాని గ్రారెలుమందయందు దాదాపు నూరుమందుల గ్రారెలు చనిపోయినవని తెలియనగుచున్నది. పాన్నాపురం గ్రామమునందును దాదాపు రెండువందల గ్రారెలు చనిపోయినవని తెల్పబడుచున్నది.

ఈ నిపాస్తవ్యులగు శ్రీమతి లక్ష్మిబాయి గారు, యిచ్చటి పురవాసులకోసమై పాఠశాలావరణమునందు శుక్రవారం రాత్రి కుష్ఠవ్యాధిగాన ప్రదర్శనము గావించి శ్రోతలమన్నకు బాగు రాలైరి.

పోలీసు యిన్స్పెక్టరు బదిలీ

చాలాకాలమునుండి యిచ్చట పోలీసు సబ్ యిన్స్పెక్టరుగా నుండిన శ్రీ టి. మాధవరావు గారు, జమ్మలమడుగు సర్కిలుకు పోలీసు యిన్స్పెక్టరుగా నియమింపబడియున్నారు. వారి గౌరవార్థము శుక్రవారం రాత్రి స్థానికపోలీసు వారు అల్పాహారవిందు గావించిరి. (స్వ. వి.)

రేపల్లె

మే 25:- ఈ టవునులోగల శ్రీ వేణుగోపాలస్వామి ఉసుమహేశ్వరస్వామిగార్ల ఉత్సవములకు శ్రీ రాజామణిక్యారావు వెంకటనాయకీనరావు బహద్దరు జమీందారుగారు స్వయంగా వచ్చి అంబారీఉత్సవములు చేయించినందులకు పురవాసు లెల్లరు అమితానంద భరితులైరి. (స్వ. వి.)

జమ్మలమడుగు

మే 26 :— శ్రీ నారాపుర వెంకటేశ్వరస్వామివారి రథోత్సవము నిన్నటి రోజు ఇచ్చట జరిగినది. పరిసరగ్రామాలనుంచి ప్రజలు అనేకులు వచ్చియుండిరి. యీసారి శ్రీ పాణ్యం పెద్దమునిరెడ్డి, బి. రామాశాస్త్రిగార్లు ధర్మకర్తలుగ నుండి శ్రీ స్వామివారి ఉత్సవములు యథావిధిగా జరిపించిరి. (స్వ. వి.)

కనగాల

మే 25:— కనగాలలో రేపల్లెతాలూకా ఎలిమెంటరీ ఉపాధ్యాయ సంఘసభ 2-6-40 తేదీ పగలు 1 గంటకు రేపల్లెరేంజి సీనియర్ డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీయుతులు దర్భా వెంకట్రామయ్యపంతులుగారి యాజమాన్యమున జరుగును. అని జనరలు కార్యదర్శి కన్తారికుటుంబరావుగారు వ్రాయుచున్నారు.

సత్తెనపల్లె

మే 23:- సత్తెనపల్లె ఫిర్కా మూడల గ్రామంలో వయోజన విద్యాప్రచారం చురుకుగా జరుగుచున్నది. శ్రీ యం. వెంకటేశ్వరరావుగారున్నూ, శ్రీ శేషగిరిరావుగారున్నూ 21 వ తేదీ సాయంత్రం బహిరంగసభలో ప్రపంచయుద్ధాన్ని గూర్చి యూరప్ మాపు సహాయంతో విపులంగా చెప్పారు. పత్రికలు చదివి వినిపించారు. 22 వ తేదీ ఉదయం తూర్పుబజారున, సాయంత్రం దక్షిణ బజారున సభలు జరిగాయి. యింటింటికి తిరిగి కుటుంబాల లెఖ్ఖలు తయారుచేస్తున్నారు.

రెండు సెంటర్లలో రాత్రి పాఠశాలలు జరుగుచున్నవి. 50 మంది చిన్న పెద్దలు, కూలీలు రైతులు తరఫీదు తీసుకుంటున్నారు. (స్వ. వి.)

తెనాలి

మే 26:— తెనాలి పురపాలకసంఘ సమావేశము నిన్నటిదయం 3 గంటలకు రాలి సత్యనారాయణచౌదరి బి యే. గారి అధ్యక్షతను జరిగి చినరావూరి పార్కులోనికి అన్నిమతముల వారిని రానిచ్చుటకును, గుంటూరు శ్రీ కృష్ణాశ్రమంలో తయారగు వస్తువులను తెనాలిపురపాలక సంఘమునకు తెప్పించుటకును, గుంటూరులోని శారదానికేతనమునకు రు 100 లు విరాళముగా నిచ్చుచు పురపాలనసంఘము తరపున సదరు శారదానికేతనములో చదువుచున్న ముగ్గురు ఒకరిని పంపుటకును గాంధిఇర్విన్ పార్కులోని రేడియో భవనములో శ్రీమహాత్మాగాంధీగారి చిత్రపటమును స్థాపించుటకును, తిలక్ చౌకునందును, గాడిబావివద్ద, గాంధిచౌకులోను, 3 యెలెక్ట్రిక్కు గడియారములు కొనుటకును, 12వ వార్డును రెండుగా విభజించుటకు నుద్దేశించినరావూరు పార్కుకు రిపైజుడు యెస్టిమేటు 3,600ల రూపాయిలు శాంక్షన్ జేయుచును, గంగానమ్మ గుడిపిథిని గుంటూరు రోడ్డుతో కలుపుటకు తూర్పు కాలువమీద వంతెన వేయుటకును తీర్మానించిరి.

తెనాలి తాలూకా హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘము యొక్క వార్షికోత్సవం 16-6-40 తేదిన జరుగును. (స్వ. వి.)

కడప

మే 24:— ఈజిల్లాలో జిల్లాబోర్డు పరిపాలనలో ఉండు ఎలిమెంటరీ పాఠశాలల పరిపాలనను అభివృద్ధిపరచుటకై జిల్లా విద్యాశాఖాధికారియైన శ్రీ సి. రఘునాథయ్యంగారు జిల్లాలో నుండు డిప్యుటీ ఇన్స్పెక్టర్లను కడపకు పిలిపించి ఒక సమావేశము జరిపిరి. ఆ సమావేశమునకు జిల్లాబోర్డు అధ్యక్షురాలైన శ్రీమతి కె రామసుబ్బమ్మగారు కూడ హాజరైయుండిరి.

ఈ సమావేశంలో (1) జిల్లాబోర్డు ఎలిమెంటరీ పాఠశాలలలో పనిచేయు ఉపాధ్యాయుల సూర్పులను గురించియు, (2) అనుపయోగమగు పాఠశాలలను తొలగించుట గూర్చియు, (3) బాగుగా పనిచేయుచున్న పాఠశాలలలో సిబ్బందిని ఎక్కువచేయు విషయము గూర్చియు, (4) క్రొత్తగా పాఠశాలలను పెట్టుటగూర్చియు ముఖ్యముగా చర్చింపబడెను. లోయరుగ్రేడు స్కూళ్లకు హయ్యరుగ్రేడు టీచర్లను వేయడం వీరేతాలూకా టీచర్లను ఆగూ తాలూకాలకే వేయడంవల్ల పాఠశాలల అభివృద్ధి ఆగునని పలువురు యెరగబడెను. పాఠశాలలు చక్కగా పనిచేయవలెనని ఉపాధ్యాయులను పలుమారు మార్పుచేయరాదని తీర్మానింపబడెను. అనుపయోగం పాఠశాలలను మూయుటకు తీర్మానింపబడెను. రాయచోటి తాలూకాలో క్రొత్తపాఠశాలలను పెట్టుటకు తీర్మానింపబడెను. (స్వ. వి.)

కీ॥ శే॥ సూర్యదేవర చిన వెంకటకృష్ణయ్యగారు

సుమ్మపూడి, మే 25:— తుమ్మపూడి వాస్తవ్యులైన సూర్యదేవర చిన వెంకటకృష్ణయ్యగారు 22-5-40 తేదీన స్వర్గస్థులైరి. వీరు కమ్మవంశీకులు. వీరు యోగాభ్యాసపరులై నిత్యము యిద్దరికి సదావర్తియిచ్చుటలు ఏర్పాటులుచేసి, యింగులకు కొంతభూమిని వ్రాసియిచ్చిరి. బాలింతరోగములకు సూతికాభరణమాత్రలు ఇచ్చుచుండిరి. వీరు సూర్యదేవర సంజీవరాయణంగారి పె[illegible] గారు. వీరి వయస్సు 75 సంవత్సరములు.

వాశిరెడ్డి రామానాయుడు.

నూజివీడు

మే 26:— సుప్రసిద్ధాంధ్రనటకులును, నాట్యాచార్య బిరుదాంకితులునగు కీ॥ శే॥ యడవల్లి సూర్యనారాయణరావుగారి స్మారకదినోత్సవం నిన్న సాయంకాలము స్థానిక యువజన సాంఘిక సమితి పక్షమందిరమున జరిగినది. సభకు శ్రీ యర్రాజు మాధవాచార్యులు బి. ఏ. (ఆనర్సు) గారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులు దినవనారాయణరావు, వైద్యుల శ్రీనివాసరావు, కూనపులి సుబ్రహ్మణ్యముగార్లు నాట్యాచార్యుని జీవిత విశేషములనుగురించి ఉపన్యాసముల నొసంగిరి. నాట్యాచార్యునకు చేయబడుచున్న ప్రయత్నములకు తోడ్పడవలయునని తీర్మానము చేయబడినది.

* * *

19 వ తేదీనుండియు సూర్యదర్శనముగూడ లేకుండజేసి ఆరురోజులు ఎడతెరపిలేకుండ పట్టినముసురు నిన్నటినుండియు తగ్గిపోయినది. ఈ ప్రాంతములలో ఈ ముసురునలన పెద్ద పెద్ద వర్షములు లేకపోయినను నానుడు వర్షము మాత్రము నిరంతర మీ యారురోజులను కురియుచునే యున్నది.

నూజివీడులో సంపన్నవైశ్యులును యువకులునగు శ్రీ పెనుగొండ నారాయణరావుగారు పెద్దబజారు చౌకీలో నున్న తమపాపులో రేడియో యంత్రము నమర్చి ప్రజలెల్లరును వచ్చి వినుటకుపీలుగా యంత్రముఖమును బజారులోనికి త్రిప్పవీర్పాటు గావించిరి. పట్టణములో నెనుటను బహిరంగమగు రేడియో వార్తాసౌకర్యము లేక ఈ యుద్ధపరిస్థితులలో వార్తల నెప్పటికప్పుడు వినుటకు తహతహపడు పౌరులెల్లరును శ్రీనారాయణరావుగారి రేర్పాటుచేసిన సౌకర్యము యొక్క లాభమును పొందుచున్నారు.

కర్నూలు

మే 25:— జిల్లాలోకుష్టరోగనివారణకొరకు తగువేర్పాటులు చేయనిమిత్తం నిన్నటిదినము జిల్లాకలెక్టరు ఖానుబహదూరు మహమ్మదు హుమయూనుసాహెబుగారి అధ్యక్షతను ఒకసభ జరిగెను. ఆళ్లగడ్డలో కుష్టురోగులకుగాను ప్రత్యేకముగా నిర్మింపబోవు పెద్దలకు అంచనాపంపించవలసినదని ఆళ్లగడ్డ తహశీల్దారుగారు నిన్నటిస్థానిక శాసనపభ్యుడైన డా॥ సామ్యుయల్ గారినికోరిరి. తిరువెల్లలో కుష్టురోగ కేంద్రమును యేర్పాటుచేసి పనిచేయుచున్న డాక్టరు రాబర్టుసును తన కేంద్రమునకు కావలసిన పరికరములను తెలుపవలసినదని కోరుచు ఒక తీర్మానము గావింపబడెను.

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలోను, కోయిలకుంట్ల ఆస్పత్రిలోను నున్న కుష్టురోగులకుగాను దినమునకు ప్రతి ఒక్కరికి రెండున్నర అణాన్నర వంతున ఖర్చుచేయుటకుగాను కమిటివారు మంజూరుచేసిరి. పత్తికొండ, మద్దికేర, వెలుగోడు, గడివేముల, యెర్రగుండపాలెం ఆస్పత్రుల్లో కుష్టురోగులకు చికిత్స నిచ్చుటకుగాను తగు ఔషధములు వుంచవలసినదని జిల్లాబోర్డు అధ్యక్షునికోరుచు తీర్మానించిరి. పోలకల్లు ఆస్పత్రిలో యిప్పటున్న పెద్దుగాక మరియొక పెద్దును నిర్మించుటకును యిందుకు అధ్యక్షుడు, కార్యదర్శి, తగు స్థలము నూచించవలసినదిగా తీర్మానించిరి.

కర్నూలు డివిజనల్ మేజిస్ట్రేటుగారగు నవాజుహుసేనుగారు ఒక సమావేశము యేర్పాటు చేసి, కర్నూలుపట్టణము జంతుహింసా నివారణ సంఘమును యేర్పాటు చేసిరి. యీక్రిందివారు కార్యనిర్వాహక వర్గమునకు యెన్నుకోబడిరి. అధ్యక్షుడు జిల్లా కలెక్టరు ఖానుబహదూరు మహమ్మదు హుమయూనుసాహెబు, ఉపాధ్యక్షులు జిల్లాజడ్జి పి. రాజగోపాలమ్, జిల్లా సూపరింటెండెంటు ఖానుబహదూరు ఖలీలుల్లా బీడా, కార్యదర్శి మున్సిపల్ కమిషనరు పి. పిచ్చిరెడ్డి కోశాధిపతి జే. రామయ్య, మరి 14 మంది కార్యనిర్వాహకసభ్యులుగా యెన్నుకోబడిరి.

తాడేపల్లిగూడెం

మే 26:— ఈ తాలూకాలో సుమారు 20 గ్రామములందు నాగి కురుపు వ్యాధికలదు. కాబట్టి తాడేపల్లిగూడెం హెడ్ క్వార్టర్సుగా కొవ్వూరు తాడేపల్లిగూడెం తాలూకాలకు నాగి కురుపు వ్యాధి నివారణ చికిత్సోపాయాలవసరమున ఏలూరు రిజర్వు పోలీసు ఇన్ స్పెక్టరు గారు సరాజుగా రిచబుకు స్పెషల్ ఆఫీసరుగా బదిలీ కాబడి భార్జి పున్నుకున్నారు.

* * *

సహకార భూమితనఖాస్వాంశల సబుకిరణ ప్రస్తారు ఎన్. వెంకటరామయ్యగారు సహకార పద్ధతిని పాలవర్తక సంఘ పేర్పర్చ ప్రయత్నిస్తున్నారు.

*

సూర్య తాలూకా తెనుగోడ్డారు శ్రీరం జగన్నాథస్వామి నాయుడుగారు డెప్యూటీ కమ్యూనిటీ టాక్సు ఆఫీసరుగా బదిలీఅయినది.

* * *

మార్టేరు దగ్గరి చినమలం పంచాయతీ బోర్డు పునర్నిర్మాణం జరిగింది. మద్రాసు ప్రభుత్వం పూర్వపంచాయతీని సూపర్ సీడ్ చేసింది. భీమడోలు, కైకరం పంచాయతీలను సూపర్ సీడు చేయుట కాక్షేపణలున్న తెలుపనున్నది. పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ ఆఫీసరు సి. పి. సుబ్రహ్మణ్యంగారు పెంబపాడు పంచాయతీ మాజీ సభ్యులపై తేబడిన ఆరోపణల విచారించారు. యిందులో కొందరిపై సర్చార్జీలు కూడ ప్రభుత్వం తెచ్చింది.

* * *

ఇవాళ యిక్కడ హిందూ, క్రీస్తు, మహమ్మదీయ దేవాలయాల్లో మిత్రమండలి విజయమునకై ప్రార్థనలు జరుపబడెను (స్వ. వి.)

బందరు

ధరల కంట్రోలుకు అనమ్మతి

బందరులో లోగడ ప్రభుత్వముచే ధాన్యము, బియ్యము ధరల నిర్ణయించి, ధరల కంట్రోలు చేయుటకుగాను ఏర్పాటుచేయబడిన కమిటీవారి ధరల నిర్ణయమునకు అసమ్మతి తెలుపుటకుగాను బందరులోని ధాన్యపు వర్తకులు, ధాన్యపు ఫ్యాక్టరీల యజమానులు 24-5-40 తేదీన గోడౌను పేటలోని శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రమందు శ్రీ పల్లిపోతు సుబ్బారావుగారి అధ్యక్షతను సభజరిపి ధరల నిర్ణయములను ఆక్షేపించుచు తీర్మానించిరి.

అమ్మకపుపన్నుకు వర్తకుల అసమ్మతి

అమ్మకపుపన్నువలన సామాన్యప్రజలకును వర్తకులకున్నూ కలుగుచున్న బాధలనుగురించి విచారించుటకున్నూ, బిల్లింగురూల్సు సవరించుటనుగురించి విచారించుటకును, నిన్నటిరోజున బందరులోని దుకాణములన్నియు మూసివేసి వర్తకులు సాయంకాలము బృందావనటాకీ హాలునందు శ్రీ చిట్టా సుందరరామయ్య పంతులుగారి అధ్యక్షతను సభ జరిపిరి. ఈసభకు ప్రోత్సాహకులు శ్రీ చల్లపల్లి రాజాగారును, బెజవాడ ఓటర్ల కమిటీ కార్యదర్శిగారైన శ్రీ రావూరి సోమసుందరం పంతులుగారును.

అధ్యక్షులును, సోమసుందరంగారును, శ్రీ తాడేపల్లి చిన శ్రీరాములుగార్లును అమ్మకపుపన్ను, పల్లికు హోల్సు ఆస్ట్రకింద బిల్లింగు రూల్సు ప్రజలకు కలుగజేయుచున్న యిబ్బందులు, నష్టములను గురించి ఉపన్యసించిన పిదప యీ దినవ తీర్మానములను ఆమోదించిరి. (1) మద్రాసు గవర్నరుగారు అమ్మకపు పన్నును 1-4-40 తేదీ నుంచి 0-8-0 నుండి 0-4-0 తగ్గించినందుకు యీ సభవారు కృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచున్నారు. (2) ప్రస్తుతం సేలం వగైరా జిల్లాలలో మద్యపానని షేధము అమలులో నున్నది గాన ఆజిల్లాలలో మాత్రమే సదరు అమ్మకపు పన్నును వసూలు చేసినను మిగతా అన్ని జిల్లాలలోను సదరు పన్నును తీసివేయ గలందులకు యీ సభవారు అభిప్రాయపడుచున్నారు. (3) సదరు విషయము గురించి గవర్నరుగారి వద్దకు రాయబారము వెడలుటకుగాని యింకేమైన అవసరమగు చర్యలను జరుపుటకుగాని, అందుకు అవసరమైనసొమ్మును వసూలుచేయుటకును శ్రీయుతులు చిట్టా సుందరరామయ్య పంతులుగారు, తాడేపల్లి శ్రీరాములుగారు జల్లు వెంకటసుబ్బారావుగారు, తటవర్తి నాగపోతరావుగారు మాటూరి లక్ష్మీనరసింహారావుగారు మోటమర్రి లక్ష్మీనరసింహారావుగారు పిల్లారిశెట్టి పార్థసారథి నాయుడుగారు చల్లపల్లి రాజాగారు, రావూరు సోమసుందరం పంతులుగారు, జల్లు వెంకటసుబ్బారావుగారు నేటు హుస్సేన్ సాహెబుగార్లు గల సభుకమిటీని నిర్ణయించిరి. (4) అమ్మకపుపన్ను అమలుజరిగే జిల్లాలలో లెక్కలుతనిఖీ చేయుట వగైరా నిమయములవల్ల వర్తకులకు కలిగే యిబ్బందులను పరిశీలించి వ్యాపారమునకు ఎట్టి భంగము లేకుండా గౌరవప్రదముగాను సుఖపుగాను వుండే పద్ధతులతో చట్టమును మార్పించుటకును మద్రాసు గవర్నమెంటువారిని యీ సభవారు కోరుచున్నారు. (5) యీమధ్య నుని సిపాలిటీలలో అమలులోపెట్టిన బిల్లింగురూల్సు పట్టణముల పాతభాగములలోను, బీదసాదలనివాసములకును చాలా కష్టములు కలుగజేసి నష్టములగా నున్నవిగాన వీధిప్రక్క వున్నంతవరకు గోడఎత్తు తగ్గించుటవల్ల యిండ్ల భద్రతకు భంగకరముగా యున్నది. కనుక ప్రస్తుతము యీ రూల్సును, ఆపి, ప్రజలను సంప్రతించి దగారీతిని మార్చుటకును ప్రభుత్వమును ఈసభవారు కోరుచున్నారు. (స్వ. వి.)

* * *

కృష్ణాజిల్లాబోర్డు మీటింగు

బందరు మే 26:— కృష్ణాజిల్లాబోర్డు వారి సాధారణసభ నిన్నటి ఉదయం యలమర్రు గ్రామములోని హిందూ ఎలిమెంటరీ స్కూలునందు జరిగెను. బోర్డుఅధ్యక్షులగు శ్రీ కోలవెల్లి లక్ష్మణ్యనాయుడుగారు అధ్యక్షతవహించిరి. ఎజండాలోయున్న ఘనూరు 140 అయిటములు సాధ్యవిషయములకు నెందియుండి పరిష్కారము చేయబడెను. అనంతపూరు జిల్లాబోర్డువారు ఒక లక్ష రూపాయల ఋణము నూటికి సాలుకు రూ 3/-ల వడ్డీతో 20 సంవత్సరములలో తీర్చునటుల కోరలెనని కోరుచూ పంపిన ఉత్తరమును చదవబడెను. యీ బోర్డువారు నూటికి సాలుకు 3½ రూపాయల వడ్డీకి అనంతపూరు బోర్డువారు ఒప్పవలయైన కావలసిన ఋణమును ప్రభుత్వపు అనుమతితో నిచ్చుటకు తీర్మానించిరి.

కృష్ణాజిల్లాబోర్డు కాంగ్రెసుపార్టీ వక్షమునటయు, కాంగ్రెసు మహాసభలు పట్టణములలో గాక పల్లెలలో ఏర్పాటుచేయబడు నాచారము ప్రకారము కృష్ణాజిల్లాబోర్డువారు కూడ బోర్డు మీటింగులను యికనుండి పల్లెలలో జరుపుటకు నిశ్చయించినటులను తెలియుచున్నది. పల్లెలలో జరుపబడు మీటింగులలో మొట్టమొదటిదనము యలమర్రు గ్రామములో జరిగినది మొదటిది.

(స్వ. వి.)

తిరువనంతపురములో ప్రార్థనలు

తిరువనంతపురము, మే 27 —

మిత్రమండలి విజయమునకై తిరువాన్కూరు సంస్థాన మంతటను అనేక దేవాలయములు, చర్చీలు, మసీదులు, యితర ప్రార్థనస్థలములందు ప్రార్థనలు జరుపబడెను. (అ. ప్రె.)

గ్రంథాలయములు - నాగరకచిహ్నములు

రాష్ట్రీయ ఆంధ్ర గ్రంథాలయ సభ

కళ్యాణి, మే 27:— ద్వితీయరాష్ట్రీయ ఆంధ్ర గ్రంథాలయమహాసభ నిన్నటిదినం కళ్యాణియందు జరిగినది. ఆచార్య ప్రకాశగిరి రామమూర్తిగారు అధ్యక్షత వహించిరి. ఆ సందర్భమునం దిట్లుపన్యసించిరి.

ఈ యపూర్వావకాశముచే మనమందరమిచ్చోట చేరగల్గినందులకు సంతసించెదను. అన్యరాష్ట్రీయుల మధ్య విడిపోయియుండు ఆంధ్రులమను మన మందరమును మన వ్యక్తిత్వమును చెల్లడించుటకును, పరస్పర సంబంధ బాంధవ్యములను నిః పుష్టనుటకును నిట్టి మహదావకాశము లభ్యపడరములు. లేనిచో, జాతియొక్క గౌరవ ప్రతిష్ఠలకును, వ్యక్తిత్వమునకును అంతరాయము లేర్పడు చుండును.

గ్రంథాలయోద్యమము క్రొత్తదికాదు. పూర్వకాలమునుండి విద్యాధికులు సుప్రసిద్ధ గ్రంథములను భద్రపఱచి మానవ విజ్ఞానానికి సాయపడిరి. (నలంద) (తక్షశిల) విశ్వవిద్యాలయములలో నుత్కృష్టమగు గ్రంథాలయము లున్నట్లు చరిత్రకారులు తెలుపుచున్నారు. అచ్చు పరిశ్రమ తెలియని యా కాలములో సహితము ఎంత శ్రమకైనను నోర్చి వానిని భద్రపఱచి మనకందజేసిన వారిని యెంత కొనియాడినను తీరదు.

గ్రంథాలయములు ఆధునిక నాగరికతకు ప్రధాన చిహ్నములు. ప్రాచ్యదేశాలలో నీయుద్యమము చాల చురుకుగ పనిచేయుచున్నది. ఏ దేశములో నెన్ని గ్రంథములున్నవో, యెన్ని గ్రంథాలయము లున్నవో దానిపై యా దేశపు నాగరికతను నేడు లెక్కపెట్టుచున్నారు.

మనదేశములో నింకను గ్రంథాలయోద్యమము శైశవస్థితిలో నున్నది. జనసామాన్యములో నింకను నూటికి 90 మంది విద్యావిహీనులుగ నున్నారు. చదువు నేర్చినవారిలో సహితము అనేకులు పల్లెటూళ్లలోనుండి తగిన అవకాశములు లేక నేర్చినవిద్యను మరచి పోవుచున్నారు. కాన మనదేశములో గ్రంథాలయములకు చాల ప్రాముఖ్యత నివ్వవలసియున్నది. ప్రతిగ్రామములోనుండ గ్రంథాలయముల నెలకొల్పి సామాన్యజన జ్ఞానాభివృద్ధికి పాటుపడవలసియున్నది.

(ఒ. వి)

పిడుగువలన నష్టము

పెనుపర్రు, మే 26:—

ఆఫ్గనిస్థానమునందు గజ్నీదగ్గర పిడుగు పడి 200 గొఱ్ఱెలు, గొఱ్ఱెలకాపరి చచ్చిపోయిరి. చహారీకారు అనుచోట పిడుగుపడి కట్టెలుకొట్టువాడొకడు చచ్చిపోయినట్లు వార్త వచ్చినది.

అభివృద్ధి మార్గమున మరియొక క్రొత్తవిషయము



గోద్రేజ్ కంపెనీ తమకు గల గొప్ప సామర్థ్యము, జాతీయాభిమానములవలన నిరంతరము ముందుకు సాగుచు, నూతన వికాసముల నందుచున్నది. నిరంతర పరిశోధన, కృషివలన గోద్రేజ్ నేడు మరియొక క్రొత్తసబ్బును సగర్వముగ నొసంగుచున్నది.

గోద్రేజ్ Vatni వత్ని (మాతృభూమియే కద)

వనవులి టాయిలెట్ సబ్బులు



దాని పేరునకు తగినటులనే యున్నది. గొప్ప విజ్ఞాన శాస్త్రజ్ఞులు, చర్మవ్యాధి నిపుణుల పరీక్షలకు నిలువగలిగి విఖ్యాతినొందిన గోద్రేజ్ పరిశుభ్రత నమసరించి తయారుచేయబడి, అసమానమైన జాతీయ సబ్బు అయియున్నది.

దేహ సౌందర్యము, పరిశుభ్రత హిందూదేశ వంశపారంపర్యపు హక్కు. చల్లని వృక్షవ్య సహిత నూనెలు "వత్ని"లో చేరియున్నందున చర్మమునకు నూతన సౌందర్యము నొసంగును, దీని మృదువైన నురుగు నందలి సువాసన చిట్టచివరకు మీ కౌనందము కలుగచేయును. నేడే మీరు ప్రథమపర్యాయము కొని తెచ్చిన యీ శుభ్రమైన పెద్దబిళ్ల ఎలాటి కల్తీ వస్తువులు చేరక - నిత్యకృత్యపు సబ్బుగా మారగలదు.

ఒక బిళ్ల 3 అణాలు

అతిథులకు బహూకరించు బిళ్లలుగూడ గలవు.

Godrej మూలికా సమము మేనేజ్ మెంటు వత్ని వాళ్లు PRODUCT

గోద్రేజ్ సోప్స్ లిమిటెడ్

అమ్మకశాఖ

డిలైల్ రోడ్డు బొంబయి

స్వదేశీశాఖ సంబంధపు సువాసనసబ్బుల తయారుచేయు నిపుణులు. జంతువులక్రొవ్వు చేరలేదని శుభ్రత నూటికి 100 వంతులు పూచీ యొసంగబడును.

ఉపాధ్యాయుల సమస్యలు

డా॥ లక్ష్మణస్వామిమొదలియారు గారి పరిష్కారసూచనలు

చెన్నరాష్ట్ర 31 వ విద్యాసమావేశము

అంబాసముద్రము, మే 23 :—

డా॥ ఎ. లక్ష్మణస్వామిమొదలియారుగారి అధ్యక్షతను చెన్నరాష్ట్ర 31 విద్యాసమావేశము అంబాసముద్రములో నేడు ప్రారంభమాయెను. అందు వారి అధ్యక్షోపన్యాసములోని కొన్ని భాగముల నిట పొందుపరచుచున్నాము.

నేడు ప్రపంచమంతయును యుద్ధమేఘము లావరించియున్నవి. జర్మనీ పీచమడంచి, ప్రజాస్వామ్య స్వాతంత్ర్యములను రక్షింప బూనుకొన్న మిత్రమండలి విజయము మనమూహింపవలసియున్నది. ఉపాధ్యాయులకు బాలురకు నిజమైన దేశభక్తి, జాతీయత, అంతర్జాతీయత విశ్వమానవ సౌభ్రాతృత్వములనురించి యుక్తమగువిధమున బోధింపవలసియున్నది. భారతీయులు విభేదముల మరచి సోదరులవలె మెలగవలసియున్నది. అప్పుడే దేశము సుభిక్షమై సౌఖ్యసంపదల కౌలవాలమై ధీరులకాటపట్టయి వరలగలదు.

ఉపాధ్యాయునివిధి

భావిపౌరులగు బాలబాలికలకు యుక్తమైన విజ్ఞాన, నైతిక, దైహిక విద్యల నొసంగి దేశమునకు మనవిధిని నెరవేర్చుకొనుట మన ప్రథమ కృత్యము. తదుపరి మనకు సంబంధించి కలతపెట్టుచున్న సమస్యలెన్నో గలవు. వీటివత్తిడి ఎంతగాఢతరమైనను మన ప్రథమ విధిని నెరవేర్చుటలో ఎంతమాత్రము వెనుదీయరాదు.

విద్యాపరమావధి

మన దేశమందేగాక, ప్రపంచమందెల్లెడలను నేడు విద్యావిధానము సంస్కరింపబడవలెనని అందోళన చెలరేగుచున్నది. నిరంతరము మారుచున్న పరిస్థితులకు అనుగుణ్యముగ విద్యావిధానమునుతీర్చిదిద్దుటకు ప్రస్తుత విద్యావిధానముపై విమర్శలు క్రుతిమించుచున్నవి. వ్యక్తులయుక్తమగు పౌరులుగ తీర్చిదుచేసి దేశమునందును, ప్రపంచమునందును అతడు తన విధిని యుక్తముగ నెరవేర్చుచు సంఘమునకు భారముగాక దానికి తోడ్పడునట్లు చేయుటయే విద్యయొక్క పరమావధి యనదగును.

విద్య ఎట్లుండవలెను?

ప్రాథమిక మాధ్యమిక కళాశాల విద్యలు దేనికది సంపూర్ణముగ నుండవలెను. ప్రాథమిక విద్య నిర్బంధ మైనర్చి ఉన్నతవిద్య నభ్యసించినను, అభ్యసింపకపోయినను, వ్యక్తులకు శాశ్వత విజ్ఞాన బోధకముగ నుండవలెను. మాధ్యమిక (సెకండరీ) విద్యాభ్యాసము పూర్తియగుటతోడనే ఏదో ఒక వృత్తి స్వీకరించుటకు తగిన శక్తిగాని, పరిశ్రామిక విద్యాభ్యాసమునకు అర్హునిగ జేయుటగాని విశ్వవిద్యాలయవిద్య నభ్యసించుటకు అర్హునిగ జేయుటగాని, వృత్తివిద్యల నభ్యసించుటకు అర్హునిగ జేయుటకుగాని తగి యుండవలెను. విశ్వవిద్యాలయ విద్యాభ్యాసమునకు తగిన లేలితేటలుగాని, తగిన ధనసామర్థ్యముగాని యున్నవారలే దీనినభ్యసింపదగును. ఈ రకపు విద్య ఎంత హెచ్చుగ వ్యాప్తిజెందిన సంఘమున కంతి శ్రేయము. పట్టములు పొందినంతమాత్రమున పండితులనుటకు వీలులేదు. నేడు విశ్వవిద్యాలయవిద్య ఉన్నతపథమునుండి క్రిందకు పడినదన్న దాని బోధకుల తప్పుగాని, తత్స్వరూపము గారణము గాదు.

విద్యా సంస్కరణ

ఒక రాష్ట్రములోని సమస్యలు మరియొక రాష్ట్రమునందుండవు. ఒక రాష్ట్రమునందలి పద్ధతులు మరియొక రాష్ట్రమునకు సరిపడవు. అందులకై విద్యాసంస్కరణలో ప్రధానవిషయములందు ఏకత్వము, ప్రధానవిషయములలో భిన్నత్వము, సర్వేసర్వత్రా సామర్థ్యము బాటింపదగును. అంతియగాని విశాల భారతఖండమునందు ఒకే విధానము ననుసరింతుమని చెప్పసంస్కర్తల యత్నములు మొదలంబ వ్యతిరేకస్థితులు నిచ్చునన్న ఆశ్చర్యముగాదు.

ప్రాథమిక విద్య

ప్రాథమిక విద్య, ఏకాక్షరాస్య పరీక్ష, మన దేశమందెంతటిదో అభివృద్ధిగాంచవలసి యున్నది. ఒకేరకపు విద్యాబోధనము సాధ్యముగాదు. బోధనావేళల నిర్ణయము ఆయా ప్రాంతముల వీలునుబట్టి చూడవలెను. దూరదృష్టి, దీర్ఘాలోచన, అకుంఠిత దీక్షలతో ఈ విద్యాప్రచారము గావించిన మూడు నాలుగేండ్లలో నుక్కని ఫలితములు కనుపడును.

మాధ్యమిక (సెకండరీ) విద్య

ఒక గమ్యస్థానమును నిర్ణయించి మాధ్యమిక విద్యలో భిన్నమార్గము లేర్పరచవలెను మన మాధ్యమిక పాఠశాలలన్నిటిను ఒకేరకపు విద్యను అనుసరించుటచే విఫలమై, ప్రపంచములో బ్రతుకు తెరువు గానంజేయవారల సంఖ్యను తక్కించు చేయుటకే తోడ్పడెను. ఈ రకపు విద్య విశ్వవిద్యాలయమువారు ఏర్పరచుచున్నారను గోలయేతప్ప విశ్వవిద్యాలయతరగతులకర్హులుగ చేయుటకేగాని దీనికి వేరు అభిప్రాయము లేదు. ఎస్. ఎస్. ఎల్. సి. స్కీము వచ్చినపుడు అర్హులని ఉన్నతోపాధ్యాయులుండి పత్రముల పొందువారిని ప్రధానాధ్యాపకులుగ జేర్చుకొనవచ్చునని ఏర్పరుపబడెను. పరీక్షలు, పరీక్షాసమాధానపత్రముల పరిశీలన, పాఠ్యపుస్తకాలపై అధికారము ఎస్. ఎస్. ఎల్. సి. బోర్డువారే వుండుచున్నదిగాని విశ్వవిద్యాలయమునకు గాదు. కొంత ప్రమాణమునకు లోబడని విద్యార్థుల చేర్చుకొనుట విశ్వవిద్యాలయములు గూడా గలవు. 'బి' గ్రూపువిషయముల చాల పాఠశాలలు నిర్లక్ష్యము చేయుటచే దీనివలన దలపెట్టినపారిశ్రామికస్వరూపము రాకపోగా అసలు అదర్శమేపోయినది. విశ్వవిద్యాలయ ప్రవేశమునకు వీలుగాని ఇతర విషయముల ఐచ్ఛికాఖ్యాసమునకు గూనవారు 100 కి 10 మొదలు 15 గురుండుట సంతోషకరము. అట్లని విశ్వవిద్యాలయవిద్యాభ్యసనము నిరుత్సాహపరుపవలె ననుట నామతము గాదు. యెన్నియో కుటుంబములు, కొంప, గోడు, ఆస్తి, పాస్తి, అమ్ముకొని పిల్లలకు చదువుచెప్పించి, తినుటకు తిండిలేక అల్లాడుచు నిరాశ చెందిన వారి నెందరిని మనము గనుటలేదు!

పబ్లికసర్విస్‌నకు ప్రవేశము

పబ్లిక్ సర్విస్‌లో సమస్తా మొదలగు వుద్యోగములకు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష అర్హత గనుంచి, వయస్సు ప్రమాణము తగ్గింపవచ్చును ఇటులు అనేక దేశములలో చేయబడుచున్నది ఇందువలన మాధ్యమికతరగతి ప్రజలకు సౌఖ్యము చేకూరగలదు. ప్రభుత్వశాఖలలో సామర్థ్యము కొంతవుననుటకు సత్యేతరము. ప్రస్తుతము ఉద్యోగములలో చేర్చుకొను పద్ధతి బాగుగలేదు.

పునరుద్ధరణ

1937 సం॥ ప్రభుత్వపుటుత్తర్వు ననుసరించి ఒక వయస్సున పారిశ్రామికవిద్య నభ్యసించుటయో, విజ్ఞానవిద్య నభ్యసించుటయో ఎన్నుకొను ఏర్పాటు ఉండవలెనని యున్నది. తరువాత వార్ధా విద్యావిధానము వచ్చినది. ఏ విధానము నైన పునరుద్ధరణచేయుటలో ప్రభుత్వ ఆర్థికస్థితి, నిర్ణయప్రదేశములలో నుంచు అమలుపరచి పరిశీలించుట, విద్యార్థులకు భారములేకుండునట్లు చూచుట, సమర్థులై ఉత్సాహముతో పనిచేయు తగినంతమంది ఉపాధ్యాయులుండుట అను ప్రాథమిక విషయములు దృష్టిలో నుంచుకొనినచో ఎటువంటి ఉత్తమవిధానములైన తయారు చేయవచ్చును.

పారిశ్రామికస్వరూపము

మాధ్యమికవిద్యకు పారిశ్రామికస్వరూప మివ్వవలెనని ఎల్లరంగీకరించినదే కాని, దాని నేవిధముగ ఆచరణలో నుంచవలెననుటలోనే తంటా వచ్చుచున్నది. ఆయావిషయములందు ఆశయ మున్నవారికి ఆయా పరిశ్రమలలో నామూలాగ్రముగ తర్ఫీదునిచ్చి, అందున్నతస్థానముల బడయుటకు అవకాశము లేర్పరచవలెను. తక్కువ తెలివితేటలు గలవారే దీనినభ్యసింపవలెననుట కన్న ఘోరమింకొకటుండబోదు.

మాతృభాషలలో బోధన

మాతృభాషలలో మాధ్యమిక విద్య బోధింపవలసిన అవసరము నంతగనొక్కి చెప్ప నవసరము లేదు. నూతన విద్యాబోధనపద్ధతులు గమనించి, సమర్థులైన ఉపాధ్యాయు లున్నపుడే ఇది ఫలవంతము కాగలదు. దీనికితోడు విశాలవిజ్ఞానము గల ఆంగ్లభాష గూడా నభ్యసింపవచ్చును.

దేహపరిశ్రమ

దేహపరిశ్రమ ప్రతి పాఠశాలలోను ప్రభుత్వము నిర్బంధము చేయుట మోదావహము కాని ఏయేవిద్యార్థుల కెట్టి పరిశ్రమ అవసరమో గమనించిన తప్ప ఇతర నిర్బంధములు ప్రమాదములని గమనింపదగును.

ఉపాధ్యాయుని హోదా

ఉపాధ్యాయుడు సక్రమముగ తన విధిని నెరవేర్చవలెనన్న అతని కెట్టి ఆందోళనలు, బాధలు వుండరాదు. సంఘములో ముందు ఎవరికూటు ఎటువున్నను 'నిరాడంబర జీవనము, మహోన్నతమైన భావములు ఉపాధ్యాయునికే యుండవలెనంటారు. జీతముల తగ్గింపు వచ్చిన వీరిమీదనే విరుచుకుపడుదురు. సరియైన బోధన గావలెనని నచో ఇట్టి బాధలు కష్టములు పనికిరావు. రాజకీయ మార్పు లెట్లున్నను, ఉద్యోగమునకు ముప్పు లేక చక్కగా జీవితము గడపుకొనుటకు తగిన విజ్ఞానసామర్థ్యములు గల ఉపాధ్యాయులు ముఖ్యముగ ప్రాథమిక పాఠశాలలలో ఎంతయో అవసరము.

విద్యావ్యాప్తి - తత్ఫలితములు

స్థానికసంస్థలు ఎన్నియో పాఠశాలలు స్థాపించి, చిన్న పాఠశాలలను, మాధ్యమిక పాఠశాలలుగ మార్చినందువలనను, డబ్బు తగినంత చాలక ఉపాధ్యాయులజీతముల తగ్గించుటయు, వాటినైనను సరిగా ఇవ్వకపోవుటయు, తటస్థించుచున్నది. ఇంతియగాక కొంతమందిసభ్యులు అధ్యక్షులు మర్యాదవరపము నెరుగక అధికారోన్మత్త తలకెక్కి ఉపాధ్యాయుల తమసేవకులగ నెంచి పాఠశాలలవ్యవహారములలో అవసరజోక్యము గలిగించుకొని కొన్ని సందర్భములలో జెవరించుటయు ఉద్యోగములనుండి తీసివేయుటయు గూడా సంభవించుచున్నది. స్థానిక సంస్థలు, సభ్యులు తమ తమ అధికారముల గుర్తించి హద్దులలో మెలగ నెంత వలపరచుకొనిన నంత మంచిది. ప్రైవేటు సంస్థలక్రింద నడుపు పాఠశాలా పరిపాలకవర్గములకు గూడా ఇది వర్తించును.

ఉపాధ్యాయుల హక్కులు, రక్షణలు

గత ఇరువది యేండ్ల అనుభవమునుబట్టి అధికారులు ఉపాధ్యాయులకు ఉద్యోగరక్షణ, తగిన జీతము, ఇతరుల జోక్యములేనట్టి స్వాతంత్ర్యము, అన్యాయము జరిగిన న్యాయము జరుగుటకు విన్నపముచేసుకొను అవకాశములు ఉండునట్లు చూచవలెను. ఇదివరలో విద్యాశాఖా డైరక్టరు ఉపాధ్యాయులకు తోడ్పడుటకు వెనుదీయలేదు. స్థానాంగారి అధ్వర్యమున మన హక్కులు రక్షణలు యుక్తముగ గౌరవింపబడునను ఆశతో మనముండవచ్చును.

అప్పీలుబోర్డు

స్థానికసంస్థలక్రిందను, ప్రైవేటుపాలక సంస్థల క్రిందను పనిచేయు ఉపాధ్యాయులకు అన్యాయము జరిగినపుడు అప్పీలు చేసుకొనుట కొక బోర్డు వుండవలెను. అందు ఉపాధ్యాయవృత్తి వివిధ పరిపాలకశాఖలకు ఒక్కొక్క ప్రతినిధి, విద్యాసమస్యల ననుభవమున్న ఒకసభ్యుని ప్రభుత్వము నామినేటు చేయదగును. రాష్ట్రములో వేరువేరు భాగముల వ్యవహారముల జూచుచూ, అయిదేండ్లపాటు ఉండు అధికారము గలిగి, తమ అధికారమును మేరమీరక వర్తించుటకు అయి దారుసంఘము లుండవలెను. ఇది ఎంతయో ఉపయోగకారిగా నుండగలదు. కొన్ని బోర్డులనుండి మరికొన్ని బోర్డులకు ఉపాధ్యాయుల మార్పు చేయు ఏర్పాటుగూడా చింతనీయమైనదే.

బాధ్యతలు

ఉపాధ్యాయవృత్తి మహత్తరమైనది. ఇందున్నతప్రమాణములు పడిపోకుండునటులు తగిన ప్రజాభిప్రాయబలముండవలెను. ఉపాధ్యాయుడు సంఘమునకు మిత్రమై, తత్వబోధకుడై, సచివుడై మెలగవలెను. అట్టి ఉన్నతపథమునం దుండవలసినవారు సత్యాగ్రహమునకు సమ్మెలకు దాతీయుటను శ్రీనివాసశాస్త్రి, డా॥ రెడ్డిప్రభృతులు ఖండించుచుండిరి. ఆత్మరక్షణకు సమ్మె చాలా మోటురకపు సాధనము. ప్రజాదృష్టి నిటు మరల్చి న్యాయము జరుగుటకు తోడ్పడునటు యెప్పుకొనవలసినదే గాని, ఆత్మవిశ్వాసము, దూరదృష్టి లేకపోవుట, నిరాశ, పెంకెస్వభావములే వీటికి కారణములనుటకు సందియము లేదు. అట్టి పద్ధతుల నెంతమాత్రము హర్షింపరాదు. సమ్మె రెండువైపుల చదును గలిగిన ఆయుధమనియు, అది ఆత్మవ్యాఘాతమునకే తోడ్పడునని గమనించి, వాటి కితరులేకుండ జేయదగును. పాఠశాలలకు, కళాశాలలకు అనవసరప్రచారము చేయరాదు.

విద్యార్థిసమూహములు

పాఠశాలలలోనూ కళాశాలలలోనూ, భాషాప్రయుక్తముగ గాని, మత, జాతి, సమూహములకు తావుండరాదు. ఆసంస్థల ఆదర్శము తెట్టివైననూ, ఎంత జాగ్రత్తగ మెలగినను అవి వక్రమార్గములు పట్టుటకు ఎన్నియో సావకాశములున్నవి. అందువలన ఐకమత్యమును పెంపొందించుటకే తోడ్పడదగును.

శిక్షణ

శిక్షణ నేడు విద్యార్థులలో పెచ్చుపెరుగుచున్నది. అన్ని మతములు విద్యార్థులకు శిక్షణ ప్రాముఖ్యమును తెలిపియున్నవి. ఉపాధ్యాయుని ఆదర్శవర్తనము ఇందులకు తోడ్పడును. మోటు శిక్షణ పనికిరాదు. అతడు విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రులతోనూ సంబంధము కలిగించుకొనుచుండవలెను.

ఖర్చు

సాధ్యమైనంతవరకు విద్య కనుఖర్చు తగ్గింపవలెను. మాటిమాటికి పాఠ్యగ్రంథముల మార్చుట అవసరమను నోటుపుస్తకముల నుంచుట చాల భారమగును. జీతముమాట అట్లుండనిగందు. వీటిని గమనించి ఒక్క అణా ఖర్చు హెచ్చైనను బీదలకు కష్టమని పాఠశాలాధికారులు గుర్తింపవలెను. తల్లిదండ్రులు పిల్లలకు డబ్బు పంపుటలో ఆలోచించి జాగ్రత వహింపవలెను.

ఉపసంహారము

విద్యాసమస్యలు అనంతములు. వాటి నన్నిటిని నిచ్చట చర్చించుట దుస్సాధ్యము. ఉపాధ్యాయు డెల్లప్పుడును జిజ్ఞాసువై విద్యార్థియై యుండవలెను. విద్యార్థులకు సంఘమునకు మన బాధ్యత ఎంతయో కలదు. నిత్యోత్సాహము నిరంతర సేవాభిలాష చేతనే, ఎట్టి బాధలనైన మరచి ఉపాధ్యాయుడు తన విధిని నెరవేర్చవలెను. ఉన్నతాదర్శములతో మెలంగి ఉన్నత పథానువర్తను లై ఉత్సాహాతిశయ శక్తులతో ఉరులేర దేశభక్తితో ఉపాధ్యాయులు తమ విధిని నెరవేర్చి భావితరములవారికి పరంజ్యోతులై వలపవలెను.

చెన్నరాష్ట్ర ప్రాసెస్ సర్వర్లసభ

వేతనాది సౌకర్యములు గోరుట

"బెయిలిఫ్" అని నామకరణము చేయవలెను

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, మే 23:—

15 వ మద్రాసు రాజధాని సివిల్ కోర్టుల ప్రాసెస్ సర్వర్ల మహాసభ నేటి సాయంకాలము ముగిసెను. సభానంతరము శ్రీ కమ్ముల అప్పన్నగారు ప్రాణాయామప్రదర్శనమును, శ్రీ పి. సుబ్బారావుగారు వ్యాయామప్రదర్శనమును గావించిరి.

తీర్మానములు

మహాసభవారు క్రిందితీర్మానములు గావించిరి.

ప్రాసెస్ సర్వర్లను పేరుచిత్తముగలేదు గావున ముందు వారిని "బెయిలిఫ్" అని నామకరణము చేయవలయు ననిరి. ప్రాసెస్ సెర్వర్లవలన గవర్నమెంటు కధికాదాయము వచ్చుచున్నది. గనుక, వారి ప్రస్తుత వేతనములు చాల తక్కువగ యున్నవి కనుకనూ కనీసము 22-1-35 స్కేలు ప్రకారం జీతనము నివ్వవలయునని యు, రెవన్యూ, యుద్యోగస్తులవలె ప్రయాణఖర్చులు, దినభత్యములు యివ్వవలయుననియు, సమయ జీతము ప్రకారము పెన్షనున్నూ, పని చేసిన ప్రతి సం॥కు 1 నెలచొప్పున గ్రాట్యూయిటీయున్నూ, రుగ్మత లీవున్నూ యివ్వవలయునని యూ, రికార్డు పేపర్లు అలమారాయుట, పంకాలాగుట వారి సక్రమవిధులను హైకోర్టు ఆర్డరు రద్దుచేయవలెననియు, ప్రాసెస్ సర్వర్లను న్యాయాధికారుల యిండ్లవద్ద కాపలాయుంచుకొను వాడుకతగ్గింపవలసినదనియు, తీర్మానములు గావించిరి.

తరువాత ఈ క్రిందివారుగల కార్యనిర్వాహక వర్గమెన్నుకొనబడెను.

అధ్యక్షుడు వి. తాతయ్యగారు, ఉపాధ్యక్షులు జనాబ్ మహమ్మద్ హుసేన్, కార్యదర్శి కె లోకనాథన్, సహాయ కార్యదర్శి డి. ఆదినారాయణ, కోశాధికారి ఎస్. సీతారామయ్య సభ్యులు, బి. నారాయణ (పెద్దాపురం) కె. నారాయణ (కాకినాడ), ఏ. రంగయ్య (రామచంద్రపురం), కె. సభాపతిరావు (రాజోలు) పి. వెంకటస్వామి (ఏలూరు) పి. వెంకట్రాయుడు (తెనాలి) షేక్ సాదరుద్దీన్ (బళ్ళారి) పి. నాగభూషణం (నుచిలీపట్టణం).

ఆహ్వాన సంఘాధ్యక్షుని యుపన్యాసము

22 వ తేది మహాసభ ప్రారంభ మైనపుడు ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ కనకవల్లి సంజీవరావునాయుడు (గవర్నమెంటు ప్లీడరు) గారు స్వతిథిగుల నాహ్వానించుచు యిట్లనిరి. "ప్రాసెస్ సెర్వర్ అను పదమునకు యుచితముగను, గౌరవదాయకముగను లేదు. కావున బెయిలిఫ్ అనిగాని, ప్రాసెస్ ఆఫీసర్ అనిగాని వాడిన బాగుండునని నా యభిప్రాయము. వీరి పేరు గౌరవప్రదమైయుండునట్లు మార్చుటయే గాక, వీరికి పోలీసు ఉద్యోగస్థులవలెను, ఎక్సైజు యుద్యోగస్థులవలెను దుస్తులను కూడ ఏర్పాటు చేయవలయును. వీరి జీతములు, సంవత్సర వేతనాభివృద్ధులు కూడ అధిక మొనరింపబడవలయును. బెంగాలులోను, బొంబాయిలోను వీరి వేతనములు ఎక్కువగ యివ్వబడుచున్నవి. ఆ ప్రకారము యిచ్చుట గూడ మార్పులు గావింపబడవలెను."

తరువాత రాజధానిలోని వివిధ ప్రాంతములలోయున్న ప్రాసెస్ సెర్వర్ల సంఘములవారు సభాధ్యక్షప్రారంభకులకు స్వాగత పద్యములను జదివిరి.

ప్రారంభోపన్యాసము

తరువాత తమ ప్రారంభోపన్యాస సందర్భమున దివాను బహదూరు కె ఎస్. రామస్వామి శాస్త్రియారుగా రీక్రింది విషయములు నుడివిరి.

"నజారతే న్యాయశాఖకు కార్యనిర్వహణ శాఖయు, ప్రతిష్ఠ చేకూర్చునది యయియున్నది. ఈ శాఖవలనే, న్యాయ నిర్వహణమునకు ప్రతిష్ఠగాని, అప్రతిష్ఠగాని సంభవించును. న్యాయపరిపాలనకు, న్యాయాధిపతులలో శక్తిసామర్థ్యములు,ఋజుప్రవర్తన మెంత ముఖ్యమో, ప్రాసెస్సులు సంతృప్తికరముగ అమలు జరుపుటకూడ అంత ముఖ్యము. ప్రస్తుతము ప్రాసెసు సర్వర్లకిచ్చుచున్న జీతములు కఱవుభత్యము మాత్రమే. మద్రాసులో పాకీ పనివాండ్ర జీతములకన్న, ప్రాసెస్ సర్వర్ల జీతములు తక్కువ కనుక జీవితము గడపుటకు కావలసిన కనీసపు జీతములకొరకు మీ సంఘము గట్టిప్రయత్నములు చేయవలెను.

జీతముల అభివృద్ధియేగాక, యుద్ధమువలన జీవితవ్యయము పెరిగిపోయినందున, కఱవు అలవెన్సుకూడ మీరు కోరవలసియున్నది. ఆదియేగాక, రివిన్యూ బంట్రోతులకు, పోలీసు బంట్రోతులకూ ప్రయాణభత్యము లిచ్చుచూ, మీకు మాత్ర మివ్వకుండుట శోచనీయము. మీకు వృద్ధాప్యములో కనీసము నెల 1కి రు. 8/- పెన్షను యిచ్చు ఏర్పాట్లకొరకు ప్రయత్నింపవలెను."

అధ్యక్షోపన్యాసము

తరువాత అధ్యక్షులగు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు తమ అధ్యక్షోపన్యాసమందీ క్రింది సంగతులు దెల్పిరి:—

"ప్రాసెసులు సక్రమంగా అమలు జరుగనినాడు, న్యాయమే అమలు జరుగదు. న్యాయ నిర్వహణ సమర్థతతోను, నిష్పక్షపాతముగాను జరుగుటకు యితర నిర్వహణశాఖ లెంత యవసరమో, ప్రాసెస్ సర్వర్ల శాఖకూడ అంత అవసరమే."

"మీ విధులను నిర్వహించుటలో మీరు ఉన్నత నైతిక పథాన్ని అనుసరిస్తే, మీ యుద్యోగ గౌరవమును, తాహతును నిలుపుకొనెదరు. ఆ నిర్వహణములో మీరు పక్షపాతమునకు గాని, ఏ యితర పలుకుబడికి గాని లొంగి పోగూడదు. ఒకరు పొరపాటు చేస్తే అది అందరినీ గౌరవరహితులుగా చేస్తుంది."

"ప్రాసెసు సర్వర్లను, రికార్డు పెట్టెలు మోయించుట మొదలగు నీచకార్యాలకు వినియోగించే వాడుక మానవలెను. ప్రజల దృష్టిలో వారి గౌరవమును తగ్గించేపను లేవీ చేయరాదు. మీరు కూడ మీ యుద్యోగ ధర్మాన్ని ఎంత సమర్థతతోనూ, ఎంత నీతితోనూ, నిర్వహిస్తారో అంత తాహతులు, హెచ్చు చేసికొనినవా రగుదురు."

తరువాత మహాసభ లేపటికి వాయిదా వేయబడెను. (స్వ. వి.)

బొంబాయి ప్రభుత్వం

పూనాకు పోవుట మానుకొనెను

బొంబాయి, మే 27:—

బొంబాయి ప్రభుత్వం వేసవికై పూనాకు పోవుట మానుకొనెను. (అ. ప్రె.)

చిగుళ్లు రక్తం కారునా? . . .

పయోరియా వల్ల మీ పండ్లు పోగొట్టుకొనకండి

ఫర్హాన్సు వాటిని కాపాడగలదు!

చిగుళ్లు బలహీనముగా వుంటే పయోరియా శీఘ్రంగా వస్తుంది. ఆధ్వంకరమైన వ్యాధివల్ల గట్టిపళ్లుకూడా ఊడిపోతాయి. చిగుళ్ల వెంట రక్తం కనుపించగనే శ్రద్ధ వహించండి. ఫర్హాన్సుతో వాటిని రోజూ తోమండి.

డా॥ ఆర్. జె. ఫర్హాన్ గారి ప్రత్యేక పయోరియా నివారిణిగల యీ ఫర్హాన్సు టూత్ పేస్టు మీ చిగుళ్లను గట్టిపరచి పయోరియా అంటకుండ కాపాడుచుండును. సకాలంలో వాడినట్లయిన ఫర్హాన్సు పయోరియా రాకుండా చేస్తుంది.

మీ దంతవైద్యుని సలహా వినండి. ఫర్హాన్సు వాడుట నేడే ప్రారంభించండి. అందమైన ప్రకాశమానములైన పండ్లను, బలిష్ఠములైన చిగుళ్లను పొందగలరు.

40 F-10



"BRUSH YOUR TEETH NOW WITH FORHAN'S" R.J. Forhan D.D.S.

'ఆస్ప్రో' దివ్యౌషధము

సెంట్రికి జ్వరానికి



యుంధ

'ఆస్ప్రో' హృదయమునకుగాని ఉదరకోశమునకుగాని హాని కలుగచేయదు

పెల 3 బిళ్లలు తరువాత ఒక అణా

ప్రతి బిళ్ల ఎన్నిసంవత్సరాలవరకైనా గాలిగానీ నీరుగానీ సోకిచెడకుండ పరిశుభ్రముగా వుండేలాగు శాస్త్రోక్తముగా సీలుట్టైటుచేయబడుచున్నది

ఇండియాకు ఏజంట్లు: జే. యల్. మారిసన్ సన్ అండ్ జోన్సు (ఇండియా) లిమిటెడ్, పి. ఓ. బాక్సు 1870, మదరాసు.

పామిడి, ప్యాపిలి చందాదారుల కొక మనవి

మా ఆంధ్ర దైనిక పత్రిక సచిత్ర వారపత్రిక మరి భారతి మాసపత్రికలను పై రెండు స్థలములయందు సహా వారి స్వంత పూచిపైన విక్రయించుటకు మా గుత్తి న్యూస్ వెండరుగా రగు శ్రీయుత యల్. యస్. కృష్ణమూర్తి గారినే 1-6-40 తేది నుండి నియమించి నారమని తెలియగోరెదము.

మేనేజరు.

గంటలపంచాంగం

శ్రీ విక్రమ సం॥ వైశాఖ బహుళ

మే 30 గురువారం

న॥ రా 9-26 పూభా రా 8-4 వర్జ్యం లేదు భో 6-27 ఉ 22.

మే 31 శుక్రవారం

న॥ రా 11-28 ఉ రాభా 10-42 వర్జ్యం ఉ 6-43 మొ 8 29 కు.

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ మే నెల 28-వ తేది

మంగళవారము

భారతదేశ రక్షణము

జర్మనీ అరక్షితములగు చిన్న రాజ్యములపై అకారణముగ దండెత్తి వాని స్వాతంత్ర్యమును భంగపరచి దౌష్ట్యముతో నాక్రమించుటను జూచుచుండగా, భారతదేశ మేమగునో అను నాందోళన నాయకులలో గల్గినది. వారు గాంధిమహాత్ముని అహింసా వాదమును ఖండించుచున్నారు. ఆయన కండ్లయెదుట జరుగుచున్న ఘోరములను జూచుచు నింకను భారతదేశ రక్షణముమాట మాట్లాడదేమ ని నిందించుచున్నారు. ఆయన అహింసా సిద్ధాంత బోధనముతోనే భారతరక్షణమునకు సైనికనివహములను సిద్ధము చేయవలెననువాదము ప్రాధాన్యమును వహించ లేదనువారు గలరు.

"కాంగ్రెసు నాయకులు కోరినట్లు కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీని సమావేశపరిచినంత మాత్రమున ఇంగ్లాండు తన ధర్మమును నెరవేర్చినట్లు గాదు. భారతదేశములో తగినంత సైన్యమును సిద్ధముచేసి యే దైన దండయాత్ర వచ్చినయెడల దాని నెదుర్కొనుటకు దగినశక్తి నీ దేశమునకు గలుగ జేయవలెను. అప్పుడే ఇంగ్లాండు తన ధర్మమును నెరవేర్చినట్లగును. అప్పుడే యీ దేశమునందు విశ్వాసము నుంచినట్లగును." అని మితవాదనాయకులగు సర్ చెమన్లాలు సెటల్వాడుగారొక ప్రకటనలో దెలుపుచున్నారు. భారతదేశమునకు అధినివేశ స్వాతంత్ర్యము నిచ్చినను, సంపూర్ణ స్వాతంత్ర్యమునిచ్చినను దేశరక్షణకు దగిన సంసిద్ధత లేకపోయినయెడల ప్రయోజన మేమియును లేదని వారి నమ్మకము. నూటయేబదియేండ్లనుండియు బ్రిటను యీ దేశమును పాలించుచు, ఈ దేశమున రాజపుత్రులు, మహారాష్ట్రులు, మహమ్మదీయులు ఇంకను యెన్నియో యోధజాతులుండగా దేశరక్షణకుగాను గావలసిన సైన్యము నీ దేశమునుండి సిద్ధముచేయకుండుటను, యీ దేశమునకు నౌకాబలము, వాయువిమానబలము లేకుండచేయుటను వారు విమర్శించుచున్నారు. జపానులోవలె నిర్బంధ సైనికశిక్షణమును సేవను యేర్పాటు చేయవలెనని వారు కోరుచున్నారు. ఈ ఆలోచనను విమర్శను భారతీయులైనవా రందరును సామాన్యముగ బలపరచి తీరెదరు. కాని భారతదేశము స్వాతంత్ర్యమును బడసినపుడే రక్షణ సమస్యయు భారతపరిస్థితుల కనుకూలముగ పరిష్కారము గాగలదు.

ప్రస్తుతము యుద్ధము దిన దినప్రవర్ధమానమగుచుండగా భారతనాయకులు చూచీ చూడ్డనట్లు, పట్టీపట్టనట్లుండరాదు. భారత ప్రభుత్వము భారతదేశమున సైన్యము నెంతవరకు సాధ్యమగునో అంతవరకు సిద్ధముజేయ బూనుట సముచితముగ నున్నది. విశ్వ విద్యాలయములు సైనికులను తరిబీయతు చేయుటకును యిదియే సమయము. గత మహాసంగ్రామసమయమున ప్రారంభించిన యీ శిక్షణము నన్ని విశ్వవిద్యాలయములును యిచ్చినయెడల, సైనిక శిక్షణమును శాస్త్రమును బోధనాంశముగ జేసియున్నయెడల యిప్పటి కెందరో దేశరక్షణకు సిద్ధమైయుండెడివారు. గతమును గూర్చి ఆలోచించి ప్రయోజనము లేదు. ఇప్పటికైనను భారతప్రభుత్వము భారతదేశరక్షణభారమును భారతీయుల చేతిలోనే యుంచుటకును, భారతదేశ రక్షణభారము భారతీయులదే యని వారు తెలుసుకొనుటకును దగినప్రయత్నములను సంపూర్ణముగ చేయవలెనని కోరెదము. ఈ విషయమున భారతీయులయందు సంపూర్ణవిశ్వాస ముంచినయెడల బ్రిటను తనధర్మమును నిర్వర్తించిన దగును. భారతీయులును స్వదేశరక్షణమునందు దమకుగల జుగుప్సను ప్రకటించుచు యిపుడు భారతప్రభుత్వము గలుగజేయు నవకాశముల నుపయోగించుకొనెదరని తలంచెదము.

అమెరికా వైఖరి

ఐరోపా యుద్ధరంగమున జరుగుచున్న సంఘటన లితర దేశముల యందువలెనే, అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రజాభిప్రాయమునందు గూడ తీవ్రమగు మార్పుల గలుగ జేయుచున్నవి. సంయుక్తరాష్ట్ర రక్షణను గురించి రూజువెల్టు అధ్యక్షుడు నిన్న గావించిన రేడియో ప్రసంగము ఈ మార్పును సూచించుచున్నది. ఇంత వరకును సంయుక్తరాష్ట్రప్రజలు ఇతర ఖండములయందు జరుగు యుద్ధములయందు తమదేశ మేవిధముగను జోక్యము గలిగించుకొనరాదని భావించుచుండెడివారు. అందుకొరకుగా నొక తటస్థ విధాన శాసనమును గూడ గావించుకొనిరి. కాని, ఇటీవల జర్మను లవలంబించు యుద్ధ పద్ధతు లీ యభిప్రాయమును మార్చివేసినవి. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో, తటస్థముగ నుండుట సాధ్యము గాదను విషయమును అమెరికా వాసులుగూడ అకస్మికముగ దెలిసికొనుచున్నారు.

ఇతర ఖండములకు దూరముగ నుండుటచే, అమెరికాకు ఇతర దేశములదాడి అసంభవ మను భావము నిరాధారమైనదని రూజువెల్టు గారు హెచ్చరించిరి. సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువా రిటీవల నవలంబించిన ఆయుధ నిర్మాణ కార్యక్రమమును గాంచుచో, సంయుక్త రాష్ట్రములు గూడ ఇపుడు శత్రుదాడుల శంకించుచున్నటుల స్పష్టమగును. అట్టి శత్రుభయమును తొలగించుకొనుటకుగాను, బ్రహ్మాండమగు నౌకాదళమును సైనికదళమును సిద్ధపరచుటకు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువా రిటీవలనే ఒక కార్యక్రమమును నిర్ణయించుకొనిరి. 50 వేల పైమానికులను తయారుచేయుటకును, సాలుకు 50 వేల విమానముల నిర్మింపగల యంత్రాలయముల నిర్మించుటకును ప్రయత్నింపవలె నని రూజువెల్టు హెచ్చరించెను. ఈ కార్యక్రమము ముగియుచో, సంయుక్తరాష్ట్రములకు దుర్భేధ్యమగు విమానసౌకాదళ మేర్పడు ననుట నిశ్చలంశయము.

కాని, నేటి ప్రపంచ పరిస్థితులలో, ఎంతబలవంతమైనను ఒక్క దేశము పూర్తిగ స్వబలముపైనాధారపడి ఆత్మరక్షణ మొనర్చుకొనజాలదు. ఇతరులతో కలిసిననేగాని అది సాధ్యముగాదు. ఈ విషయమును రూజువెల్టుగారుగూడ గుర్తించినటుల— "తాటస్థ్య మసాధ్యమని యు, ప్రమాదకరమని యు" వారుగా వించిన హెచ్చరికవలన స్పష్టపడగలదు. అట్టిచో, సాధ్యమైనంతత్వరితముగ సంయుక్త రాష్ట్రములుగూడ—తాము ధర్మయుతమని నమ్మినపక్షమున జేరుట మంచిది. సంయుక్తరాష్ట్రప్రజాభిప్రాయ మింకను అట్టి విధానము నామోదించు స్థితి రాలేదని భావించుచో, ఇతరవిధముగనైన, తాము అభిమానించు మిత్రమండలికి సహాయ మొసగవలెను. ఇంకను సంకోచములతో కాలయాపన మొనర్చుచుండుట వివేకము గాదు.

వ్యాఖ్యలు—విమర్శలు

బొంబాయి, బీహారు, మధ్యరాష్ట్రములు, సంయుక్తరాష్ట్రములు, ఒరిస్సా ప్రభుత్వాలవారు శాసనసభ్యులకు స్పీకరు, డెప్టీస్పీకరు, ప్రెసిడెంటు మొదలైన ఉద్యోగస్థులకు జులై 1 నుండి జీతాలీయకుండా ఒకచట్టం చేసేలాగు ప్రకటించారు. మన మద్రాసు ప్రభుత్వం మాత్రం యింకా ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. వారున్ను యిట్లాంటి రేపో యిదేవిధమైన నిర్ణయాన్ని ప్రకటించవచ్చు. ఇక మిగిలిన సరిహద్దురాష్ట్రం గూడా యీ మార్గాన్నే అనుసరిస్తుంది.

* * *

అయితే యిట్లాచేసారని ఆశ్చర్యం చెందవలసిన అవసరంలేదు. గవర్నర్లు చట్టంప్రకారం సర్వాధికారాలు వహించేటప్పుడు శాసనసభలతో సభ్యులతో సంబంధంలేకుండా వ్యవహారాలు నడిపేటప్పుడు యీ జీతాల ఖర్చుమాత్రం యెందుకని అనుకొని ఉండవచ్చు. కాని శాసనసభలను అసెంబ్లీలను రద్దుచేయకుండా యెప్పుడుబట్టితే అప్పుడు;వాటిని సమావేశపరచటాని కవకాశం ఉన్నప్పుడు శాసనసభ్యుల సభ్యత్వం పోవప్పుడు వారికిచ్చేజీతాలను మాత్రం యీయవద్దనటం అసందర్భంగా ఉంది.

* * *

ఇంకోసంగతేమిటంటే, యిట్లా జీతాలను యీయవద్దంటూ కారణం ప్రతిష్టంభం యింతలో తొలగిపోయేటట్లు లేదనే అభిప్రాయాన్ని గవర్నర్లు తెలిపారు. భారతమంత్రి వైస్రాయి గూడా దీన్ని పోగొట్టటానికి తమ శక్తినంతా ధారపోస్తామన్న ధోరణిలో మాట్లాడారు. ఇప్పుడీప్రకటన చేయటం చూస్తేవారికిగూడా ఆ ఆశ పోయినట్లు కనిపిస్తుంది. కాంగ్రెసు సభ్యులు యెప్పుడైతే ఉద్యోగాలలో నుంచి బైటికివచ్చారో అప్పుడే సభ్యులు గూడా జీతాలు పుచ్చుకోటంలేదని ప్రకటిస్తే బాగుండేది. దాంతో ఆసహాయం సంపూర్ణంగా ప్రకటించి ఉండేవారు. ఇప్పుడు ఆలోపాన్ని ప్రభుత్వాధికారులే లేకుండా చేసారు.

* * *

అయినా యిప్పుడీరాష్ట్రప్రభుత్వాలీ విషయంలో యిట్లాచేసినయ్యాని ఆలోచింపనక్కర్లేదు. ప్రస్తుతం రాజ్యాంగప్రతిష్టంభం తొలగదని భారత మంత్రికి వైస్రాయికి గట్టిగా అభిప్రాయ మేర్పడి ఉండవచ్చు. జిన్నాగారిపట్టుదల నానాటికి యెక్కువవుతున్నది. ముస్లింలీగుతో సంబంధంలేకుండా కాంగ్రెసు కోరినట్లుచేయటం బ్రిటిషు ప్రభుత్వంవారి కిష్టంలేదు. కాంగ్రెసు ముస్లింలీగు కలసి తమభేదాలను పోగొట్టుకుంటేగాని రాజ్యాంగవిషయం ఆలోచించటంలేదని భారతమంత్రి అభిప్రాయం. ఇది యేమీ కుదిరేటి కాదు. యుద్ధమయ్యేదాకా యీపరిస్థితి యిట్లా వుండవలసినట్లే కనబడుతుంది.

* * *

అంబాసముద్రంలో నిన్న జరిగిన చెన్నరాష్ట్ర విద్యావిషయక మహాసభకు అధ్యక్షత వహించిన డా॥ ఏ లక్ష్మణస్వామి మొదల్యారుగారు మాట్లాడుతూ,చదువు చెప్పించటం తలిదండ్రులకు భారంగాకుండా చేయాలనే అభిప్రాయాన్ని తెలిపారు. ఇది నిజంగా ఆలోచించదగ్గవిషయం. జీతం భారం గాదన్నారుగాని అదిన్నీ యెక్కువేఅయింది. నాలుగో తరగతికి అయిదో తరగతికి పెలకు రూపాయిన్నర, రెండు యిచ్చిక్కేయెంతమంది చెప్పించుకోగలరో మొదల్యారుగారాలోచించాలి. జీతాలు తగ్గించాలి. మిగిలినఖర్చులు తగ్గేటట్లు చేయాలి.

* * *

తరచుగా పుస్తకాలు మార్చడం, ఖరీదైన పుస్తకాలుపెట్టడం, లెక్కలేనన్ని నోటుపుస్తకాలు కొనిపించడం వీదలైన వారికి భారంగా ఉండడమే కాకుండా పిల్లలకు లెక్కలేనన్ని పుస్తకాలతో నోట్సులతో చదువుగూడా భారంగానే ఉంటుంది. పిల్లలు ఆడుకుంటూ పాడుకుంటూ అనేకవిషయాలను పుస్తకాపేక్ష లేకుండానే నేర్చితే బాగావస్తుంది, జ్ఞాపకముంటుంది. ఏవిధంగానైనా యెక్కువ ఖర్చు లేకుండా చదువు అన్నితరగతులవారికి అందుబాటులో ఉండేటట్లు చేయాలని శ్రీమొదల్యారుగారు చేసినసూచనను విద్యాధికారులు గమని సే బాగుంటుంది.

బెల్జియం ఇక యుద్ధం చేయదు

లియోపాల్డు రాజుగారి నిర్ణయము

ఫ్రెంచిప్రధాని విజయప్రతిజ్ఞ

పట్టువిడువక పోరాడి జయించెదము

ప్యారిసు, మే 28:—

ఫ్రెంచి ప్రధాని యగు రేనాడుగారు నేడు రేడియోలో యిట్లు ప్రకటించిరి:—

బెల్జియం రాజగు లియోపాల్డుగారు తమ మంత్రులందరును కాదు కూడదని ఏకగ్రీవంగా ప్రతికూలాభిప్రాయమును తెలియజేసినప్పటికిని లక్ష్యముచేయకుండా బెల్జియం ప్రభుత్వం ఇక జర్మనీతో యుద్ధం చేయకూడదని నిర్ణయం చేసిరి:—

రేనాడుగారిట్లు ప్రకటించిరి:—

గత రాత్రి జరిగిన యొక దారుణవిషయమును నేను ఫ్రెంచి ప్రజలకు వెల్లడిచేయవలసియున్నది. బెల్జియం సైన్యముయొక్క సహాయమును ఇక ఫ్రెంచివారు నమ్మకూనియుండజాలరు.

నేటి ఉదయం 4 గం॥ నుండియు జర్మనులను ఎదిరించి బ్రిటిషుసేనలు ఫ్రెంచి సేనలు మాత్రమే పోరాడుచున్నవి. (రూ)

మనసేనలు రెండు ఖండములుగా చీలిపోయినవి. ఒకఫ్రెంచిసేన ఫ్రాన్సులో సోమునదివద్ద పోరాడుచున్నది. రెండవ ఫ్రెంచిసేన బెల్జియంలో బ్రిటిష్‌సైన్యంతో కలిసి జనరలు బ్లాంకార్డు గారి సేనానాయకత్వంక్రింద పోరాడుచున్నది. ఫ్రాన్సు ఇంగ్లాండుల సహాయము తనకు కావలెనని కోరుచు బెల్జియంరాజు 18 రోజులక్రిందనే మనకు విజ్ఞాపన పంపుకొని యుండెను. ఫ్రాన్సు ఇంగ్లాండుల సహాయం కావలెననే విన్నపము పంపుకొన్న ఆ లియోపాల్డు రాజు, గత డిసెంబరు మాసంలో మిత్రమండలి సైనికాధికారవర్గముతో బెల్జియం సైనికాధికారవర్గం సంప్రతించనక్కరలేదని నిరాకరించిన ఆలియోపాల్డురాజు, జర్మనులతో పోరాడుటకు మిత్రమండలితో నాడుఏకీభవించిన యీ లియోపాల్డురాజు,—నేడు తన మీదకు ఆక్రమంగా దండెత్తివచ్చిన శత్రువులకే తన దేశమును ఒప్పగించెను. తనకొరకై పోరాడిన మిత్రమండలి సైనికుల త్యాగమును, సేవాసహాయమును ప్రశంసించుచునైనను కృతజ్ఞత చూపుచునైనను ఒక్కమాట కూడ పలుకలేదు. ప్రపంచ చరిత్రలో ఇటువంటి దెన్నడును కని విని ఎరుంగము.

బెల్జియం రాజుయొక్క మిత్రులందరును కలతో ఏకీభవించక ప్రతికూలురై నప్పటికినిగూడ లియోపాల్డురాజు ఆ రీతిగా నిర్ణయించెనని బెల్జియంమంత్రివర్గమునకు తెలియజేసెను. ఇటువంటి దురదృష్టములకు నిలువగల్గుటవల్ల నే ఫ్రాన్సు అంతికంతకు ప్రతిభగుడించినది. ఇదివరకు కంటె ఇప్పుడు ఫ్రాన్సులోని అన్నిపక్షములవారును మరింత ఏకీభవించి ఒక్క సంకల్పముతో నున్నారు.

సోమునదీ ఎయిమునదీ తీరములవరుసను ఫ్రెంచిసేనలు స్థిరముగా ఫ్రెంచి సర్వసేనాని తాను నిర్ణయించుకొన్న ప్లాను ప్రకారంగా ఫ్రెంచిసేనలను కట్టుదిట్టము చేసియున్నాడు.

మనము చెక్కుచెదరక పోరాడి జయించవలెను.

బెల్జియం రాజుయొక్క మంత్రులు ఎంత చెప్పినా వినక యీ రీతిగా నిర్ణయించినాడని బెల్జియం మంత్రివర్గము తెలియజేసినది. బెల్జియం మంత్రులు తాము స్వతంత్రించి ఒక క్రొత్త సైన్యమును సిద్ధముచేసెదమనిన్ని, ఫ్రాన్సుకు సహాయము చేసెదమనిన్ని బెల్జియంలో మా అందుబాటులో నున్న సాధన సంపత్తి నంతను మిత్రమండలియొక్క సహాయార్థమై సమర్పించెదమనిన్ని బెల్జియం మంత్రివర్గము నాకు తెలియజేసినది. (రూటరు)

సేనాధిపతితో ఫ్రెంచిమంత్రులసంభాషణ

ప్యారిసు, మే 28:—

ప్రస్తుత యుద్ధపరిస్థితులను గూర్చియు,యితర దేశాలతో ఏర్పడియున్న వ్యవహారసంబంధములనుగూర్చియు ఫ్రెంచి సర్వసేనాధిపతియగు జనరలు వేగాండుతో ఫ్రెంచిప్రధాని యగు రేనాడున్ను, ఫ్రెంచిమంత్రులున్ను కలిసి గత రాత్రి ప్రెసిడెంటు లీబ్రనుగారి అగ్యక్షతను సమావేశమై సంభాషించిరి.

నేడు ఉదయం (లండనులైము ప్రకారం) 7-30 గంటలకు ఫ్రెంచిప్రధాని ఒక ప్రకటన చేయును. అది రేడియోలో వెల్లడిచేయబడును. (రూటరు)

ఇ. ఎస్. కృష్ణమూర్తి

సిమ్లా, మే 28:—

వాణిజ్యశాఖ అండర్ సెక్రెటరీ ఇ. ఎస్. కృష్ణమూర్తిగారు ఎగుమతి సలహాసంఘ కార్యదర్శిగా నియమింపబడిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

అమెరికా తాటస్థ్యము

రూజువెల్టుగారి ప్రసంగము

పత్రికల విమర్శలు

న్యూయార్కు, మే 27:—

రూజ్వెల్టుగారు రేడియో ఉపన్యాసం చేయడంలో ఒక ఉద్దేశమేగాక ఇంకా ఎక్కువ ఉద్దేశాలు కలిగియుండెనని అందరు అనుకొంటున్నారు. మొదటి సంగతి, ఆయన ఏకాకివాదులకు చీవాట్లు పెట్టడానికి ఆ సమయమును వినియోగించెను. యుద్ధసైన్యము లాయుధసైన్యములకు బలమును సరించి ఆయన నొక్కి చెప్పడం, అబలము చేశమును, దక్షిణ అమెరికాను దాడినుండి రక్షించుటకు తగినంతగా ఉండలేదని పత్రికలలో రేడియోలో సూచనలు విని ఆందోళనపడి, భీతావహుడైన ప్రజలను శాంతపరచడానికి ఉద్దేశింపబడినది. అమెరికా ప్రపంచంలో ఒక ముఖ్యభాగము అని ఆయన గట్టిగా నొక్కి చెప్పగ, గత రెండువారాలలో "అనేక భ్రమలు కూలిపోవడం" గురించిన ప్రస్తావన అమెరికా ప్రజలను "మానసికముగా సంసిద్ధపరచడములో" జేరొక్కానిన చర్యల కొందరి అభిప్రాయము.

లండను, మే 27:—

డెయిలీ టెలిగ్రాఫు మార్నింగు పోస్టు పత్రిక యిట్లు వ్రాసెను. అయిరోపాఖండంలోని పరిస్థితులను, వానివలన కలిగెడి ప్రమాదోపద్రవములను అమెరికాలోని భిన్నతత్వములవారు ఇప్పుడిప్పుడు నిద్రమేల్కొని గ్రహిస్తున్నారు. మిత్రమండలి యెడల అమెరికాకు కలుగుచున్న అభిమానము యొక్క క్రియారూపకమైన ఫలిత పర్యవసాన మెట్లుండునో చూడవలసియున్నది. ఇకముందు వారాలలో యుద్ధ సందర్భము లెట్లు పరిణమించునో దానినిబట్టి అమెరికా ప్రత్యక్షంగా ఎంతవరకు సహాయముచేయునో నిర్ణయము కాగలదు. అమెరికా తటస్థ చట్టము యీ వరకే ఆచరణలో రద్దు అయినట్లుగ నున్నది.

డెయిలీ మెయిలు పత్రిక

మిత్రమండలికి అమెరికావల్ల సాధనసామగ్రి సమకూడుట విషయంలో ఎక్కువ సహాయం లభించగలదని ఆశపెట్టుకొనవచ్చును. కాని, అమెరికా సంయుక్త రాష్ట్రములు ప్రభుత్వం మాత్రం యుద్ధంలోనికి స్వయంగా దిగదు. (రూటరు)

ఫ్లాండర్సు యుద్ధం

మిత్రమండలిసేనలు జయింపగలవు

పారిసు, మే 27:—

ఫ్లాండర్సులోని యుద్ధంలో మిత్రమండలి సేనలు చేజారి స్థానములను తిరిగి చేజిక్కించుకొనవచ్చును. జర్మనులు యీ ఫ్లాండర్సు యుద్ధంలో జయంపొందిరనిచెప్పుటకు అవకాశం చాలా తక్కువ అని స్విజర్లాండు వార్తాప్రతినిధి లీ జర్నలు అను ఫ్రెంచిపత్రికకు వ్రాసెను. (రూటరు)

ఐర్లాండులో సంరక్షణపు ఏర్పాటులు

రిజర్వు తరగతులకు

డ్యూటీలో చేరవలెనను ఉత్తరువులు

డబ్లిను, మే 27:—

యుద్ధకార్యమునకు తగువిధమున ఐర్లాండు సేనను సిద్ధపరుప ఐర్లాండు ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. రిజర్వు తరగతులకు చేరినవారందరు వెంటనే డ్యూటీలో చేరవలయునని ఉత్తరువులు ప్రకటింపబడినవి. వాలంటీయరులను రిక్రూటు చేయుటకు తగు ఏర్పాటులు గావింపబడినవి. హఠాత్తుగ ఆకాశమార్గమున ఐర్లాండుపై శత్రువులదాడి జరుగకుండునట్లు ప్రభుత్వమువారు తగు కట్టుదిట్టములను గావించుచున్నారు. దేశద్రోహుల ప్రచారమును అణచుటకు తగు ఏర్పాటులు గావింపబడినవి. అన్ని నగరములందు దీపములను ఆర్పివేయ ఏర్పాటులు అమలునందుంచబడినవి.

జర్మను స్త్రీలకు నిర్బంధ వాసము

బొంబాయి నోటీసులు

బొంబాయి, మే 28:—

బొంబాయిలో నున్న జర్మనుస్త్రీలునిర్బంధ వాసమున నుంచబడెదరు. రేపు నిర్బంధమకాములకు పంపబడడానికి సిద్ధముగా ఉండవలసినదని ఈ జర్మను "ఆర్యను" "స్త్రీలకు బొంబాయి పోలీసులు నోటీసిస్తున్నారని తెలుస్తున్నది.

యుద్ధప్రారంభమున జర్మనులను నిర్బంధమున ఉంచబడినప్పుడు స్త్రీలను కొన్ని నియమములతో స్వతంత్రముగా ఉండనిచ్చారు.

ప్రభుత్వ రైల్వేల పబ్లిసిటీ కార్యాలయం

కలకత్తాకు మార్చుట

సిమ్లా, మే 27:—

ప్రభుత్వ రైల్వేల సెంట్రలు పబ్లిసిటీ శాఖ యొక్క కార్యాలయమును ఢిల్లీ నుండి కలకత్తాకు మార్చెదరు. లండనులోని పబ్లిసిటీ కార్యాలయము రైల్వేబోర్డువారి ప్రత్యక్షాధికారము క్రిందికి వచ్చును. పై నెలలోగా ఈ మార్పులు పూర్తి యగును. (అ. ప్రె)

ఐకమత్యావసరము

బెంగాలు ఫార్వర్డు బ్లాకు ఖండన

ఆచార్యనరేంద్రదేవుడుపన్యాసము

గయా, మే 27:—

విట్టీపార్కులో నుపన్యసించుచు 'స్వరాజ్యమనగా తెల్లవారి నిరంకుశప్రభుత్వస్థానే నల్లవారి నిరంకుశప్రభుత్వ మేర్పడుటయని అర్థముకాదు. ప్రతివారికిని వోటింగు అధికార ముండుటయనియు, ప్రజలందరిచేతను ఎన్నుకొనబడిన ప్రజారాజ్య మేర్పడుటయు నని అర్థము' అని శ్రీ ఆచార్యనరేంద్రదేవుగారు చెప్పిరి. తనకు 'ఫాసిజము' 'ఇంపీరియలిజము' రెండు యిష్టములేదని ఆచార్యుడు చెప్పెను.

రాంఘరు కాంగ్రెసు తీర్మానములో మైనారిటీలకు తగిన రక్షణలుండెనని ఆయన చెప్పెను. దేశములోనన్ని పార్టీలవారును ఏకముకావలెనని ఆయన ఉద్బోధించెను. దేశప్రజలు నియమనిగ్రహములు కలిగి ఒక్కనివలె వ్యవహరించు టవసరమని ఆయన చెప్పెను. వ్యక్తులెంత పెనుసులాడినను ప్రయోజనములేదు. పాకిస్థానును తీవ్రముగా ఆచార్యుడు ఖండించెను. పోలెండుకు బలీయముగ నేనలం డెనుదానికంటె పెద్దరాజ్యముల కది ఆహుతి యయ్యెననియు, దీనిని జాచివైనను మనము నీతి నేర్చుకొనవలెననియు ఆయన చెప్పెను. ఫార్వర్డు బ్లాకు చర్యలను ఆచార్యుడు ఖండించెను. బెంగాలులో ఫార్వర్డుబ్లాకువారు లీగుతో చేరిరనియు, రద్దుచేయబడిన బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ సహాయముతో కొయలిషనుమంత్రివర్గ మేర్పరుప ప్రయత్నించిరనియు ఆయన చెప్పెను. వీరికి ఆయన అసమ్మతి దెలిపెను. గయలో జరిగిన మతకలహములకు ఆచార్యుడు దుఃఖించెను. మరియు కార్మికులకు యుద్ధఫలవెన్నం యిచ్చునట్లు చేసినందుకు ఆయన స్థానికమిల్లు యూనియనువారి నభినందించెను.

అ. ప్రె.

సత్యాగ్రహులకు పండిత పంతు ఉద్బోధము

అల్మోరా, మే 27:—

భారతదేశమునకు త్వరలో స్వాతంత్ర్యము లభించు నవకాశము కలదని తారిఖేటు కాంగ్రెసులో సమావేశమైన సత్యాగ్రహుల నుద్బోధించుచు 1 సంవత్సరం మాజీప్రధాని పండిత గోవిందవల్లభ పంతుగారు చెప్పిరి. ప్రపంచము యుద్ధజ్వాలలచే వారవింపబడి యుండెననియు, చిన్నదేశములవారు తమ స్వాతంత్ర్యమునకై ధైర్యముతో పోరాడుచుండిరనియు ఆయన చెప్పెను. ఎంతో త్యాగమైన చేయుటకు వారు వెనుదీయుటలేదని ఆయన చెప్పెను. ఈ త్యాగములలో సహస్రాంశమైనను భారతీయులు స్వాతంత్ర్యమునకై చేయలేదు. మన ఆశయము దౌర్జన్యరహిత మార్గములద్వారానే కొనసాగగలదు. కావున మనము శాంతముగా నుండవలెను. గాంధిజీ మనల నెప్పుడు ఆజ్ఞాపించునో చెప్పజాలము. కాని అన్నిటికి మనము సిద్ధముగా నుండవలెను అని ఆయన చెప్పెను.

ప్రస్తుత రాజకీయ విషమపరిస్థితులలో తారాఖేటు సత్యాగ్రహాశ్రమమువంటి ఆశ్రమముల ప్రాముఖ్యము స్పష్టము కాగల దని పండితుడు చెప్పెను. కేవలము ఆయుధబలముపై నాధారపడి దేశస్వాతంత్ర్యమును స్థిరముగా కాపాడుకొనుటెంత దుర్ఘటమో యిప్పుడు జరుగుచున్న ఐరోపాయుద్ధము స్పష్టముచేయుచుండె నని ఆయన చెప్పెను. ఈ విషమసమయమున మన బాధ్యత అపరిమితముగా నున్నదని ఆయన చెప్పెను.

తారాఖేటు సత్యాగ్రహ కాంగ్రెసు నేడు సమాప్తము చేయబడెను. పండిత పంతుగారు నేటి మధ్యాహ్నము సైనికులు వెళ్లెదరు. (అ. ప్రె.)

పంజాబు నాయకుల విజ్ఞాపనము

లాహోరు, మే 27:—

తాత్కాలికముగా నైనను వివిధపార్టీల వారును, వివిధ తరగతులవారును తమ విభేదములను చంపుకొని తమ సర్వశక్తులను దేశమును రక్షించుటకు వినియోగింపవలె నని పంజాబు నాయకులు 20 మంది ఒక ప్రకటనలో చెప్పుచున్నారు. ఈప్రకటనలో సంతకము చేసినవారిలో రాజా నరేంద్రనాథు, రాజా సర్ దయాకిషన్‌కౌలు, సర్ గోకులచందునరాంగ్, సర్ అబ్దుల్ కాదర్, దివాన్‌బహదూర్ కిషన్ కిషోరు, నవాబ్ నసీర్ అలీఖాన్, సర్దార్ ఉజ్జలసింగు మున్నగువారుకలరు. ఇంగ్లండులోనీ సమయమున నందరు తమ విభేదములను తొలగించుకొనినట్లే ఈదేశములోగూడ జరుగవలెనని వారు కోరుచున్నారు. (అ. ప్రె.)

రైల్వే ఛార్జీలు

అవసరమైనచో తగ్గింపబడును

ప్రభుత్వంవారి జవాబు

కలకత్తా, మే 27:—

బడ్జెటుసమయమున రైల్వేఛార్జీలు నూటికి 12½ చొప్పున హెచ్చింపగా చాలా విమర్శలు బయలుదేరెను. "ప్రత్యేక సందర్భములలో కష్టములకలిగినచో ఆ సందర్భములందు మాత్రము రైలుఛార్జీలు తగ్గించుటకు అధికారము రైల్వేలకిచ్చుడున్నది. రైలుఛార్జీల హెచ్చింపుయొక్క ఫలితములు జాగ్రత్తగా గమనించుచున్నాము. రైల్వేఆదాయమునకు హెచ్చుఛార్జీలు నష్టకరమని తోచుచో ఛార్జీలు తగ్గింతుము" అని ఇండియా ప్రభుత్వంవారు విమర్శలకు జవాబు చెప్పుచున్నారు. అ. ప్రె.

ఉత్తర ఫ్రాంసులో యుద్ధం

మిత్రమండలి సైన్యములు నిలిచి పోరాడుట

జర్మనులకు అపారసైనిక నష్టం

లండను, మే 27:—

ఉత్తరఫ్రాన్సులో యుద్ధపరిస్థితి నానాటికి మరింతదారుణంగా ఉంటున్నదని లండనులోని అధికారప్రముఖులు చెప్పుకొనుచున్నారు.

ఫ్యారిసు, మే 27:—

ఉత్తరఫ్రాన్సులో పోరాటం అంతకంతకు మరింత భీకరమగుచున్నది. ఫ్లాండర్సులోని యుద్ధము కేవలము ఆత్మరక్షణకొరకై చేయబడుచున్న పెద్దపోరాటముగా నున్నది. అమితమైన పట్టుదలతో ఉడుముపట్టుతో ఉభయ సేనలు పోరాడుచున్నవి.

జర్మనులు ఎంతనష్టమైనను లక్ష్యంచేయకుండా పోరాడుచున్నారు.

లిస్‌వద్ద సమరము ఉగ్రరముగా నున్నది. జర్మనులదాడి అక్కడ అతి తీవ్రంగా ఉంది.

వెలెన్సీనీసువద్ద జర్మనులు దాడివెడలిరి. కాని ఫ్రెంచిసేనలు అచటి ప్రదేశములను భాగీచేసి పోయినవి.

కలోనుకోట నిన్న జర్మనుల వశమైనది. నేటి యుదయము కేలేరేవులో ఇంకను ఫ్రెంచిసేనలు ఉన్నవి.

సోమునదివద్ద జర్మను సైనికులను ఫ్రెంచివారు సంహరించుచున్నారు.

ఆర్గోనువద్ద గత శనివారంనాడు ఫ్రెంచివారు పోగొట్టుకొన్న ఒక ప్రదేశమును ఫ్రెంచివారు తిరిగి రాబట్టుకొనిరి.

ఈ ప్రదేశం అంతయుఖ్యమైనది కాకపోయినను జర్మనులకు ఇచట చాలాజనష్టం కలిగినది.

వెనుకటి సంగ్రామంలో ఫ్లాను యుద్ధమందు జర్మనులు ఏవిధంగా తమ సైన్యముల నన్నింటిని తిండోపతండములుగా యుద్ధభూమికి పంపియుండిరో ఆవిధంగా నేడు జర్మనులు తమసేనలను అపారంగా యుద్ధరంగానికి పంపుచున్నారు. అతి శీఘ్రంగా తాము ఆక్రమింపదలంచిన చోట్లను ఆక్రమించుటకు యీరీతిగా ఎంత జనష్టమైనను లక్ష్యంచేయక పోరాటం సాగించుచున్నారు. శేలమీదను, ఆకాశంమీదను కూడ అతి ఘోరంమైన యుద్ధం సాగుచున్నది వెనుకనున్న జర్మనుసేనలు నడచి వచ్చుచున్న రోడ్లమీద మిత్రమండలి విమానాలు బాంబులను వేయుచున్నవి. వంతెనల మీదను వేయుచున్నవి. జర్మనులు రేవులమీద వేయుచున్నారు.

యుద్ధరంగంలో విమానముల ఝుంకారములు, ప్రేలుచున్న బాంబుల ధ్వని, ఫిరంగి మోటారుల సంఘర్షణలు, ఫిరంగులయొక్క పిడుగువంటి గర్జనములు ఇవన్నియు కలిసి యుద్ధరంగమంతయును ఘోరనరకమువలెనున్నది. ఆధ్వనులకు చెవులు పగిలిపోవుచున్నవి.

లిస్‌నదివద్ద బెల్జియం సేనల వశమందున్న ప్రదేశమువద్ద మెనిను యుద్ధరంగంలోనే జర్మనులు అతిఘోరంగా పోరాడుచున్నారు.

ఇంత ఘోరమైన జనష్టంతోకూడా జర్మనులు చాలా కొద్ది ప్రదేశములు మాత్రమే ఆక్రమింపగల్గిరి.

నిన్నటిదినమంతా యుద్ధం జరుగుచునే యున్నది. గతరాత్రికూడా యుద్ధము జరిగినది.

రాత్రియంతయును బ్రహ్మాండంగా యుద్ధం జరుగుటకు యీ సంగ్రామంలో యిదే మొదటి పర్యాయము.

నేటి యుదయంకూడా యుద్ధం తీవ్రంగానే సాగుచున్నది.

వెలెన్సీనీసు రంగంలో కూడా జర్మనులు ఒక పెద్ద పోరాటం సాగించిరి.

గతరాత్రి ఫ్రెంచిసేనలు ఇచటినుండి తొలగిపోయి మరొకస్థావరము నేర్పరచుకొనినా ఈ ప్రదేశాన్నిరక్షించుకొనుటకై పోరాడుచున్న ఫ్రెంచిసేనలు వెనుకనున్న ఫ్రెంచి మూలబలమునకు చాలాదూరములో నుండుటవల్ల ఈసేనలు కూడా వెనుకకు రావలెనని ఫ్రెంచిసేనాని ఉత్తర్వు చేయుటవల్లనే యిచటి ఫ్రెంచిసేనలు వెనుకకు మరలెను.

జర్మనులు నిన్న సాయంకాలం బలోనును ఆక్రమించుకొన్న పిమ్మట కేలేరేవుమీదకు దండెత్తిరి.

నేటిఉదయం 9॥x0॥వరకు క్వేలేపట్టణమును ఫ్రెంచి సేనలు ఆక్రమించియున్నవి.

ఫిరంగులు మర ఫిరంగులను నిరంతర అగ్నివర్షంగా గుండ్లను ప్రేల్చుచుండగా జర్మనుమోటారు సైనికదళములు యీ అగ్ని గుండ్ల ప్రవాహమునకు ఎదురుగా అగ్ని జ్వాలలోనికి దుమికినట్లుగా ఎగబడి ముందుకు దుముకుచున్నవి. తాము మోటారుల మీద ఉన్నామనే ధైర్యముహుషారు వల్లనే ముందుకు ఉరుకుచున్నవో, లేక ఫిరంగి గుండ్ల వర్షంలో నుంచి అతి నేర్పుగా తప్పించుకొని అతి లాఘవంగా పోగల ప్రావీణ్యము వల్లనో మరేవిధముగా జర్మనులు అంతా పాపసంగా పోగల్గుచున్నారో బోధపడుటలేదు అని ఒక ఫ్రెంచిసైనికాధికారి చెప్పుచున్నాడు.

వేలకొలది జర్మనుల శవములు కుప్పలు తిప్పలుగా పడియుండుచున్నవి. జర్మను పటాలములూ వస్తు తమ సైనికాధికారితో సహా ఒక్కచోట నడిచియుండుట ఫ్రెంచి సైనికులు చూచిరి. ఈ శవరాశులమీదనుండి ఫ్రెంచిసైనికులు నడచిపోవుచున్నారు. ఈ జర్మను సైనికులందరును మరఫిరంగులకు ఆహుతియైనవారే.

ఆంగ్ల రష్యా వర్తక సంప్రదింపులు

సోవియటు ప్రభుత్వ జవాబు

సర్ స్టాఫర్డుక్రిప్సుగారు మాస్కోకు జయలు దేరుట

లండను, మే 27:—

వర్తకపు టాడంబడిక విషయమై సంభావణలు జరుప సర్ స్టాఫర్డు క్రిప్సుగారి నాయకత్వమున కొంతమంది ప్రతినిధులను మాస్కోకు పంపనుద్దేశించినట్లు బ్రిటిష్ ప్రభుత్వమువారు రషియా ప్రభుత్వమున కొకసూచన గావించియుండిరి. ఈ సూచనకు రషియాప్రభుత్వమువారు తృప్తికరమగు ప్రత్యుత్తరము పంపిరనియు కొన్ని స్వల్పమగు మరతులనుమాత్రము రషియా ప్రభుత్వము సూచించినదనియు రూటరు రాజకీయ విలేఖరి తెలుపుచున్నాడు.

నేటిదినము సర్ స్టాఫర్డుక్రిప్సుగారు విమానముపై మాస్కోకు ప్రయాణమైరి.

కెలేరేవువద్ద యుద్ధం

లండను, మే 27:—

కెలేరేవు మిత్రమండలి వశమందేయున్నది అని నేటిరాత్రి ప్యారిసు రేడియోలో చెప్పబడెను. ఒక్కపర్యాయం కెలేమీదికి దండెత్తివచ్చిన తోడనే 43 జర్మను విమానాలు మిత్రమండలి విమానాలచేతను క్రిందనుండి కాల్చబడిన ఫిరంగులచేతను పడగొట్టబడెను. ఫ్లాండర్సులోను, ఆంట్వర్పులోను జర్మనులు సాగించుచున్నయుద్ధములో వారి ఆయుధబలమును సైనికబలమును అపారముగా నష్టపడుచున్నారు.

ప్యారిసు, మే 27:—

ఉత్తరప్రాంతంలో నున్న జర్మనులు మెనిను వద్ద తమ దండయాత్రను సాగించుచునే యున్నారు. జర్మనులు చాలా శ్రేష్ఠమైన బలిష్ఠమైన సేనలను ఉపయోగించుచున్నారు. ఎంత నష్టం కలిగినా లక్ష్యం చేయకుండా పోరాడుచున్నారు.

వెలెన్సీనీసువద్ద ఒక్క రాత్రిలో మిత్రమండలిసేనలు మెట్టినదివద్ద మరాముగా ఉంచబడినవి. అచటనుండి వెనుకకు రప్పింపబడినవి.

సోమునదీతీరమువద్దను ఎయిసునదీతీరమువద్దను యుద్ధవిశేషము లేవియులేవు.

కెలేరేవు

నేటి ఉదయము 9 గం॥ వరకును కెలే పట్టణము ఫ్రెంచిసేనల వశమందేయున్నది.

ఉత్తరసముద్రం మొదలు మెనిను జిల్లావరకును గల ప్రాంతంలోగల బెల్జియం సేనలమీదకు జర్మనుసేనలు దండెత్తుచునే యున్నవి.

లిస్‌నదిమీదనున్న ఎయిర్ జిల్లాలో అధిక సంఖ్యాకముగానున్న జర్మనుసేనలతో బ్రిటిష్ సేనలు చాలా విజయవంతముగా పోరాడినవి.

సోము ప్రాంతంలో ఫ్రెంచిసేనలు దిగ్విజయంగా పోరాడినవి. మెట్ట సేనలకు తోడుగా విమానదళములుకూడా పోరాడినవి.

ఎయిసునదికి తూర్పుదిశను జర్మనులు పట్టుపడక దండయాత్రి సల్పుచునే యున్నారు. కాల్బలములో, ఫిరంగులు గతరాత్రియంతయును జరిగిన పోరాటంలో ప్రయోగింపబడుచునే యున్నవి. నేడుకూడా పోరాటం జరుగుచునే యున్నది. ఈ పోరాటంలో జర్మనులు చాలా నష్టపడిరి. మిత్రమండలి తమ స్థావరములను విడువక జాగ్రత్తగా నిలువబెట్టుకొని రక్షించుకొనుచున్నారు.

బెల్జియంలో జర్మను సేనలు అమితమైన ఆయుధబలంతో సంఖ్యాబలంతో పైబడి పోరాడుచున్నవి.

బెల్జియం సేనలకు బెల్జియంలోని కాల్వలు అంగరక్షకంగా నున్నవి.

ఓడలు కూడ ఆ కాల్వలలోనికి రాకల్గినవతలోకుగానున్నవి. లిస్‌నది ఎగువభాగంలో ఎయిరు ప్రాంతంలో బ్రిటిష్‌సేనలు జర్మనుసేనల పైబడినవి.

ఈ జర్మను మోటారు సైనికదళములు కెలే మీదకు దండెత్తి దంకిర్కు రేవును కూడా పనిపింపవలెనని యత్నించుచున్నారు.

జర్మను ప్రకటన

బర్లిను, మే 27:—

జర్మను ప్రభుత్వ ప్రకటన:—

జర్మను సేనలు ఫ్లాండర్సులోను, ఆర్టాయి వద్దను మెనిసుకు ఉత్తరముగా దండయాత్ర సాగించుచున్నవి.

అని మిత్రమండలి సైనిక మకాములను చొచ్చుకొని యైప్రెసు వరకుకూడ ముందుకు సాగి వెళ్లినవి. మెట్టపటాలముల ముందుకు సాగుటకు పైనున్న విమానదళములు చాలా తోడ్పడినవి. మిత్రమండలి సేనలను జర్మను సేనలు చుట్టుముట్టిన ప్రాంతంలో జర్మను విమానాలు ఎక్కువగా పనిచేసినవి.

లెన్సుకు వాయవ్యంగా నున్న జర్మను సైనిక స్థానముల మీదకు ఫ్రెంచి సేనలు వచ్చిపడెను. కాని వెనుకకు తరిమివేయబడెను. ఫ్రెంచి సేనలకు చాలా నష్టమయ్యెను. తీవ్రమైన పోరాటం జరిగినదినిమ్మట క్యాలేపట్టణము జర్మను సేనలచే పట్టుకోబడెను. మిత్రమండలి యొక్క యుద్ధనావపై జర్మనులు ఫిరంగులను కాల్చగా ఆయుధనావ తునులబడెను.

ఫ్రాన్సు దక్షిణభాగంలో ప్యారిసు నగరం చుటప్రక్కలను జర్మనువిమానాలు బాంబులను వేసెను. రీమ్సుకు దక్షిణంగానున్న రోడ్లమీదను రైల్వేలైనుమీదను బాంబులు వేయబడెను. ఒక విమానాశ్రయంలోని 20 మిత్రమండలి విమానాలు తునులబడెను. నిన్నటిదినము మిత్రమండలియొక్క 73 విమానాలు విమానయుద్ధములో పడగొట్టబడెను. వీనిలో 32 విమానాలు విమానయుద్ధములో పడగొట్టబడెను. క్రిందినుండి ఫిరంగులను కాల్చుటవల్ల 15 విమానాలు పడగొట్టబడెను. మిగిలినవి నేలమీదనే ధ్వంసము చేయబడెను.

నార్వేలోనికి

పర్వతప్రాంతాలలో పోరాడెగల సైనికులు ఇంకను చాలమంది ఆకాశగోడుగులతో నార్వేలోని నార్విక్‌పందు దింపబడిరి.

24-5-40 తేదిని నార్విక్ సమీపంలో విమానాశ్రయ యుద్ధనావపై బాంబులు వేయబడెను. ఆనావపై హాన్స్టాటువద్ద నేడు తిరిగి బాంబులు వేయబడెను. అది నీటిలో ముంచబడెను.

మిత్రమండలి విమానాలు గత రాత్రి జర్మనీ పశ్చిమభాగంలో కొన్నిచోట్ల బాంబులను వేసెను. ఆప్రదేశములు సైనిక సంబంధమైన స్థావరములు కావు. ఆబాంబులవల్ల విశేషనష్టమేమియు కలుగలేదు.

కొన్ని బ్రిటిష్‌సేనలను జర్మనులు చుట్టుముట్టడించి దిగ్బంధనం చేసిరి. ఈబ్రిటిష్ సేనలను తప్పించి ఇంగ్లండుకు చేర్చవలెనక బ్రిటిషువారు యత్నించిరి. కాని వారి ప్రయత్నములు కొనసాగలేదు. కారణ మేమనగా, ఇంగ్లీషు చానెలువద్ద కొన్నిరేవు లింకను మిత్రమండలి వశమం దున్నప్పటికిని ఆరేవులమీద జర్మనువిమానములు బాంబులను వేయుచున్నవి.

డంకిర్కు రేవు ధ్వంసమైనది

డంకిర్కు రేవు తునులబెట్టబడి నాశనం చేయబడినది.

బెల్జియంలో

లండను, మే 27:—

బెల్జియంలో బెల్జియంసేనలతో బ్రిటిష్ సేనలు ఫ్రెంచిసేనలు కలిసి జర్మను సేనలతో పోరాడినవి. బ్రిటిష్‌సేనలు తమ స్థానములను విడనాడక స్థిరంగా ఉన్నది. క్రిందినుండి ఫిరంగులను కాల్చుటవల్ల జర్మను విమానములు అనేకము పడగొట్టబడెను.

ఫ్రెంచిప్రకటన: నిన్న బెల్జియంలో జరిగిన పోరాటమందు 500 మంది జర్మనులు ఖైదీలుగా పట్టుకోబడిరి.

ఫ్రెంచి విమానములు చాలాబాగా పనిచేయుచున్నది. యుద్ధారంభమునుండియు ఇంతవరకు ఫ్రెంచివారు 2667 జర్మను విమానములను పడగొట్టిరి.

లిస్‌నదివద్ద పోరాటము

లిస్‌నదివద్ద ఘోరయుద్ధం జరుగుచున్నది. సాయంకాలమునకు యుద్ధము అత్యుగ్రముగా నున్నది. గతరాత్రి యంతయును జర్మనులు పోరాడుచునే యున్నారు. నేటిదినము బ్రహ్మాండమైన కాల్బలములను ఫిరంగుల శ్రేణిని జర్మనులు ప్రయోగించుచున్నారు. 25 మైళ్లవరకు విస్తరించిన యుద్ధరంగంలో తమకు కలుగుచున్న అపారనష్టములను లక్ష్యం చేయకుండా జర్మనులు పోరాడుచున్నారు. ఈ రంగంలో ఫిరంగి మోటారులను జర్మనులు ఎక్కువగా ఉపయోగించుటలేదు.

సోమునది వద్దనున్న ఫ్రెంచిసేనలు, కొలది దినముల క్రిందట అనదిని దాటిన జర్మను సైనికులను పట్టుకొనుచున్నారు. లేదా సంహరించుచున్నారు. ఈ సైనికులు దక్షిణంగా కొంత దూరంవరకు వచ్చియుండిరి.

అబ్బీవిల్లి మొదలుకొని పెరోను ప్రాంతం వరకు విస్తరించియున్న ఫ్రెంచిసేనలు జర్మను లాక్రమించిన కొన్ని గ్రామాలను వశపరచుకొనుటకు పోవురోడ్లను తిరిగి వశపరచుకోగలిగెను.

(రూటరు)

బెల్జియంలోనే హిట్లరు సర్వస్వం ఒడ్డుచున్నాడు

సీగ్ఫ్రీడు లైనునుండి సైన్యాలను తెచ్చుట

బ్రిటిషుసైన్యాల తీవ్రప్రతిఘటన

లండను, మే 27:—

జర్మనులు సీగ్ఫ్రీడు శిబిర శ్రేణినుండి స్వీజరులందు సరిహద్దునుండి క్రొత్తసైన్యాలను అతి వడిగా ఎక్కువగా ఫ్రాంసు ఉత్తరరంగమునకు తెచ్చుటబట్టి అచట యుద్ధం యెంత తీవ్రంగా జరుగుచున్నదో తెలుసుకొనవచ్చు నని రూటరు సైనిక విలేఖరి వ్రాయుచున్నాడు. జర్మను సైన్యంలో ఎక్కువభాగము ఓమి యుద్ధరంగమున యిపుడు కేంద్రీకరించబడినట్లు యున్నది. లిను ప్రాంతములందలి మిత్రమండలి శిబిరములు గతయుద్ధంలో పనిచేసినవారికి పరిపాటియైనవే. ఈ ప్రాంతములు టాంకులదాడి నెదుర్కొనుటకు సులభసాధ్యములు నేలచదునుగనుండి మోటారు దళములను స్పష్టముగ గోచరింపచేయును. ఇంతవరకు యుద్ధంలో శత్రువుల టాంకులు మోటారులు స్పెల్డుప్రాంతములందు అగపడకుండా చిక్కులు కలిగించుచుండును. ఫ్లాండర్సులో కాల్వలు గట్లు స్వతస్సిద్ధమగు ప్రతిబంధకములుగ నుండెడివి.

ఇంకా దక్షిణానికి అమియన్సు బాపామీల మధ్య సీసామెనవలె సన్నగనున్న యుద్ధరంగం

బులను వేసెను. రీమ్సుకు దక్షిణంగానున్న రోడ్లమీదను రైల్వేలైనుమీదను బాంబులు వేయబడెను. ఒక విమానాశ్రయంలోని 20 మిత్రమండలి విమానాలు తునులబడెను. నిన్నటిదినము మిత్రమండలియొక్క 73 విమానాలు విమానయుద్ధములో పడగొట్టబడెను. వీనిలో 32 విమానాలు విమానయుద్ధములో పడగొట్టబడెను. క్రిందినుండి ఫిరంగులను కాల్చుటవల్ల 15 విమానాలు పడగొట్టబడెను. మిగిలినవి నేలమీదనే ధ్వంసము చేయబడెను.

నార్వేలోనికి

పర్వతప్రాంతాలలో పోరాడెగల సైనికులు ఇంకను చాలమంది ఆకాశగోడుగులతో నార్వేలోని నార్విక్‌పందు దింపబడిరి.

24-5-40 తేదిని నార్విక్ సమీపంలో విమానాశ్రయ యుద్ధనావపై బాంబులు వేయబడెను. ఆనావపై హాన్స్టాటువద్ద నేడు తిరిగి బాంబులు వేయబడెను. అది నీటిలో ముంచబడెను.

మిత్రమండలి విమానాలు గత రాత్రి జర్మనీ పశ్చిమభాగంలో కొన్నిచోట్ల బాంబులను వేసెను. ఆప్రదేశములు సైనిక సంబంధమైన స్థావరములు కావు. ఆబాంబులవల్ల విశేషనష్టమేమియు కలుగలేదు.

కొన్ని బ్రిటిష్‌సేనలను జర్మనులు చుట్టుముట్టడించి దిగ్బంధనం చేసిరి. ఈబ్రిటిష్ సేనలను తప్పించి ఇంగ్లండుకు చేర్చవలెనక బ్రిటిషువారు యత్నించిరి. కాని వారి ప్రయత్నములు కొనసాగలేదు. కారణ మేమనగా, ఇంగ్లీషు చానెలువద్ద కొన్నిరేవు లింకను మిత్రమండలి వశమం దున్నప్పటికిని ఆరేవులమీద జర్మనువిమానములు బాంబులను వేయుచున్నవి.

డంకిర్కు రేవు ధ్వంసమైనది

డంకిర్కు రేవు తునులబెట్టబడి నాశనం చేయబడినది.

బెల్జియంలో

లండను, మే 27:—

బెల్జియంలో బెల్జియంసేనలతో బ్రిటిష్ సేనలు ఫ్రెంచిసేనలు కలిసి జర్మను సేనలతో పోరాడినవి. బ్రిటిష్‌సేనలు తమ స్థానములను విడనాడక స్థిరంగా ఉన్నది. క్రిందినుండి ఫిరంగులను కాల్చుటవల్ల జర్మను విమానములు అనేకము పడగొట్టబడెను.

ఫ్రెంచిప్రకటన: నిన్న బెల్జియంలో జరిగిన పోరాటమందు 500 మంది జర్మనులు ఖైదీలుగా పట్టుకోబడిరి.

ఫ్రెంచి విమానములు చాలాబాగా పనిచేయుచున్నది. యుద్ధారంభమునుండియు ఇంతవరకు ఫ్రెంచివారు 2667 జర్మను విమానములను పడగొట్టిరి.

లిస్‌నదివద్ద పోరాటము

లిస్‌నదివద్ద ఘోరయుద్ధం జరుగుచున్నది. సాయంకాలమునకు యుద్ధము అత్యుగ్రముగా నున్నది. గతరాత్రి యంతయును జర్మనులు పోరాడుచునే యున్నారు. నేటిదినము బ్రహ్మాండమైన కాల్బలములను ఫిరంగుల శ్రేణిని జర్మనులు ప్రయోగించుచున్నారు. 25 మైళ్లవరకు విస్తరించిన యుద్ధరంగంలో తమకు కలుగుచున్న అపారనష్టములను లక్ష్యం చేయకుండా జర్మనులు పోరాడుచున్నారు. ఈ రంగంలో ఫిరంగి మోటారులను జర్మనులు ఎక్కువగా ఉపయోగించుటలేదు.

సోమునది వద్దనున్న ఫ్రెంచిసేనలు, కొలది దినముల క్రిందట అనదిని దాటిన జర్మను సైనికులను పట్టుకొనుచున్నారు. లేదా సంహరించుచున్నారు. ఈ సైనికులు దక్షిణంగా కొంత దూరంవరకు వచ్చియుండిరి.

అబ్బీవిల్లి మొదలుకొని పెరోను ప్రాంతం వరకు విస్తరించియున్న ఫ్రెంచిసేనలు జర్మను లాక్రమించిన కొన్ని గ్రామాలను వశపరచుకొనుటకు పోవురోడ్లను తిరిగి వశపరచుకోగలిగెను.

(రూటరు)

జర్మను విమానాశ్రయములు ధ్వంసం చేయబడెను

బ్రిటిషు విమానముల దాడులు

20 శత్రువిమానములు నాశనమొనర్పబడెను

లండను, మే 27:—

నిన్నరాత్రంతా రాయలు విమానములు శత్రువుల మార్గములపై బాంబులు వేయుచుండెను. బెల్జియం, హాలెండులందు శత్రువు లాక్రమించిన విమానాశ్రయములపైగూడ దాడి జరిగెను. మన విమానాలు ఐదు తిరిగిరాలేదు.

ప్లేషింస్సు, బ్రుసెల్సు ఆంటువెర్పులందు బాంబులు వేయబడెను. బెల్జియం, పడమర దర్మనీలందుగూడ శత్రువులమార్గములు రాధారులపై బాంబులువేయబడినవి. రైల్వేజంక్షనులు, కాపలా అయుధమోటారులపై బాంబులువేయబడెను.

సాయంకాలంవేళ గలగాబాలోను చేరిన శత్రువుల ఆయుధమోటారులపై బాంబులువేసి చాల నష్టపరచిరి.

నేడు ఫ్లాండర్సులో పలుతావులందు బాంబులువేయబడెను. ఇంతవరకు మన విమానాలన్ని తిరిగివచ్చినవి.

శత్రువుల విమానాలు 28 నాశనమగుటో ఎక్కువగా చెడుటో జరిగినదని తెలియుచున్నది. శత్రువుల బాంబువిమానాలు 5 మన కాపలా విమానాలు పడగొట్టినవి.

ఆదివారం యుద్ధం

రైనులందు నుండి ఫ్రాంసు సరిహద్దువరకు రైలుమార్గము నదిమార్గము చెడగొట్టబడినది. ఆదివారంరాత్రి బ్రిటిషు విమానాల బాంబుల వలన యీ నష్టం కలుగజేయబడెను. అర్ధగంటలో విమానాలు బ్రుసెల్సు చేరువ మోటారు దళముపై బాంబులు వేయగలిగెను. సెర్విలైటు ఆర్పివేయబడెను. రైల్వేలైను వంతెన పడగొట్టబడెను. ఒక కొండపెన్ను మర ఫిరంగిదళము మూడు బాంబులతో నాశనం చేయబడెను. అచటనుకి దక్షిణమున రైల్వేలైనుపై సరిగా బాంబులు పడినవి. బెల్జియంలో ఒకరైల్వే జంక్షను చేయవను ఒక అడవిలో పడిన బాంబులు ప్రేలి, మందుగుండుకొట్టు కాలినట్లు చాల శబ్దమయ్యెను. రెండు పెద్ద బాంబులు 24 మోటారు కాపలా బండ్లపైబడి ప్రేలి పెద్దగుంటలులేని కొన్నిమైళ్ల వరకు అగుపడెను. (రూటరు)

కనడా సైన్యవృద్ధి

ఆయుధ కర్మాగారాలు 24 గంటలూ పనిచేయును

అటావా, మే 27:—

ప్రధాని మెకంజికింగుగారు కామన్సుసభలో యిట్లు ప్రకటించిరి. కనడా సైనికదళం, విమాన దళములు యూరోపులో విషమపరిస్థితుల కనుగుణ్యంగా పెంచబడును. రిజర్వు పటరనులు, వెటరను హోముగార్డులు గూడ ఎక్కువ చేయబడుదురు. నాల్గవ డివిజను తుపాకిదళము త్రొత్తగ చేర్చుకొనబడును. 5000 మంది కనడావారు విమానదళం జాబితాలో చేరినవారు, వెన్వెంటనే పనిలోకి పిలువబడుదురు.

మరుసుండు, ఆయుధముల కర్మాగారములు దినానికి 24 గంటలు పనిచేయుచునే యుండునని ప్రధాని ప్రకటించెను. (రూటరు)

మరీసన్న మొనర్చబడెను. పెర్మినివైపున ఫ్రెంచిసేనలు ఎదురుదెబ్బకొట్టినవి. అందుకనే శత్రువులు కోర్టిరాయి, లిసునగరములపై అనేకసారులు దాడిసలిపినవి. ఈ సీసామాకవంటి మార్గమును మిత్రమండలివారు మూసివేయగలిగినచో యుద్ధరూపమంతా మారిపోవును.

బ్రిటిషు సేనలపటిమ

చిన్నచిన్న బ్రిటిషు సేనల పటిమ తెలుపు వార్తలు లండను చేరుచున్నవి. 300మంది ఇంజనీరులదళము తుపాకులు మాత్రము కల్గిశత్రువులపాయుధ మోటారులు 100 దళమును ఎదుర్కొనెను. మోటారుసైకిలు మరఫిరంగులుగూడ శత్రువులవద్ద నుండెను. ఏడు గంటలసేపు మనవారు ఘోరాఘోరి యుద్ధంచేసి, మిగిలినవారు సురక్షితంగా విరమింపగలిగిరి.

బ్రిటిషువారి విమాన ప్రతిఘటనఫిరంగులు శత్రువులదాడిని ఆకర్షించినవి. ఒకచోట 170 మందిగల బ్రిటిషుదళము శత్రువులసైనికదళమును రేవుపైకి పోవుచున్నదానిని యెదుర్కొనెను. తమలో 2/3 వంతుమంది మడిసినంతవరకు యుద్ధం చేసిరిగాని లొంగిపోలేదు. మిగిలినవారు నేర్పుగ వెనుకకు మరలి, వెనుకనుండి వచ్చుచున్న అధిక బ్రిటిషుదళమును చేరినవి.

శరణాగతులను కాల్చుట

ఉత్తర ఫ్రాంసులో ఒకరోడ్డుపై పారిపోవుచున్న ఫ్రాంసుప్రజల కెదురుగా రోడువకు రెండువైపుల శత్రువులటాంకులు ఆగుపోవుచు వారిపై నిర్దాక్షిణ్యముగ మరఫిరంగులు ప్రేల్చినవి. శవములపై టాంకులు క్రుమ్ముకొని నడపించబడినవి. అని స్వయంగా చూచిన విలేఖరి వ్రాసెను. (రూటరు)

ఆహారపదార్థములసప్లై

దేశమంతట డిపోలయేర్పాటు

ఆహారపదార్థముల మంత్రిప్రకటన

లండను, మే 27:—

శత్రువులు బ్రిటనుపై వైమానికదాడులను జరుపప్రారంభించిన అహారపదార్థముల సప్లయిల విషయమై దేశీయులకెట్టి ఇబ్బంది కలుగనివిధమున ప్రభుత్వమువారు తగు ఏర్పాటులు గావించిరని ఆహారపదార్థములమంత్రి వుల్టను ప్రభువుగారొక ప్రకటనగావించిరి. రేవులలో ఆహారపదార్థములను నిలువయుంచుపద్ధతి మానివేయబడును. దేశమంతయు 800ప్రదేశములుగవిభజింపబడినది. ఒక్కొక్క ప్రదేశమున ఆహార పదార్థములనిలువచేయుటకు ఒక ప్రధానకేంద్రము ఒక అనుబంధకేంద్రము ఏర్పరుపబడును. ఈవిధమున దేశమున మొత్తముమీద 1600 డిపోలు ఏర్పరుపబడును. సప్లయిలన్నియు ఆడిపోలద్వారా జరుగును. ఈ ఏర్పాటువల్ల సరకుల రవాణావిషయమై అభ్యంతరము లేర్పడినను ప్రతిచోట సరుకులు నిలువయుండుటచె సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగదు.

విమానముల ఉత్పత్తి

ప్రత్యేకసంఘము ఏర్పరుపబడుట

లండను, మే 27:—

విమానముల ఉత్పత్తి విషయమై తగు ఏర్పాటులు గావించుటకు ముప్పురు సభ్యులతో ప్రత్యేకముగ ఒక సంఘమును విమానముల ఉత్పత్తిశాఖ మంత్రి బీవరుబ్రూకు ప్రభువుగారు ఏర్పరచిరి. సర్ ఆలను గ్రాడను స్మిత్‌గారు యస్. జె. ఇ. బ్రేక్‌గారు ఈ సంఘములో సభ్యులుగ నున్నారు. సి. డబ్ల్యు. స్టూయర్టుగారు సంఘమునకు అధ్యక్షులుగ నియమింపబడిరి. అన్ని విషయములందును ఈ సంఘమునకు పూర్తి అధికారము లివ్వబడినవి.

ఫ్రాన్సులో దేశద్రోహులకు శిక్షలు

పారిస్, మే 27:—

ఫ్రాన్సులో యుద్ధ సామగ్రిని తయారుచేయు ఫాక్టరినినిధ్వంస మొనర్చుటకై ప్రయత్నించిరనునేరము ఆరుగురు కార్మికులపైఆరోపింపబడెను. పారిసు మిలిటరి ట్రిబ్యునలువారు ఈనేరము విషయమై విచారణజరిపి నలుగురికి మరణదండన ఇరువురుకు 20 సంవత్సరముల కఠినశిక్ష విధించిరి.

ఫ్రాన్సులోని బ్రిటిషుసైనికులకు తప్పాళ్లు

లండను, మే 27:—

యుద్ధశాఖ తపాళ్లు అధికమగుచున్నందున కొంతకాలమువరకు ఫ్రాన్సులో నున్న బ్రిటను సైనికులకు పంపబడు టెలిగ్రాములు పార్సెలులు, పాకెటులు రిజిస్టర్లు అంగీకరింపబడవనియు మామూలు జాబులు మాత్రము అంగీకరింపబడునని బ్రిటను యుద్ధశాఖ వారొక ప్రకటన గావించిరి.

బ్రిటనులోని జర్మనుస్త్రీలు

నిర్బంధమునందుంచుటకు ప్రభుత్వ నిర్ణయము

లండను, మే 27:—

బ్రిటనులోనున్న 16మొదలు 60 సంవత్సరముల వయస్సుగల జర్మని ఆస్ట్రియా స్త్రీలను నిర్బంధమునందుంచుటకు దేశీయాంగ కార్యదర్శి ఉత్తరువులను ప్రకటించిరి. వీరందరు రూన్‌ద్వీపములో నిర్బంధమునందుంచబడెదరనియు 16 సంవత్సరముల వయస్సుకు లోబడిన సంతానమును తమతోకూడ తీసికొని పోవచ్చుననియు ఈ ఉత్తరువులయందు సూచింపబడినది.

లండనులో ఫాసిస్టుల అరెస్టులు

లండను, మే 27:—

నేటిదినము లండనునందలి బ్రిటిషు ఫాసిస్టులయూనియను కార్యాలయమును ఇంపీరియలు సాసిస్టులీగ కార్యాలయమును పోలీసువారు సోదాచేసి 20 మందిని అరెస్టు చేసిరి. ఇప్పటికి 80 మంది ఫాసిస్టులు నిర్బంధింపబడిరి.

రిజర్వు సైనికాధికారులు రిక్రూట్మెంటు

లండను, మే 27:—

రిజర్వు తరగతులకు చేరిన సైనికాధికారుల రిక్రూటుమెంటు కడచిన నవంబరు నెలలో ఆపివేయబడెను. 36 మొదలు 50 సంవత్సరములకు లోబడినవారిని కొంతమందిని మరల రిక్రూటు చేయుటకు యుద్ధశాఖవారు తీర్మానించుకొనిరి.

జార్జిరాజు సమీపపు బంధువుజాడల తెలియకుండుట

లండను, మే 27:—

రాజవంశమునకు చెందినవారును, జార్జిరాజుగారి బంధువులును, సైనికాధికారిగ బ్రిటిష్‌సేనలతో ఫ్రాన్సుకు వెళ్లినవారును అగు ప్రెడరికు ప్రభువుగారి జాడలు తెలియలేదని ఒక ప్రకటన గావింపబడినది.

మాల్టాలో కర్ఫ్యూఉత్తరువు

శత్రుసేనలు ప్రవేశించకుండా రక్షణ

జిబ్రాల్టరులో కర్ఫ్యూఉత్తరువు

మాల్టా, మే 27:—

రాత్రి 11 గం॥ మొదలు ఉదయము 5 గం॥ వరకు మాల్టాలో ఎవరును ఇండ్లను వదలి వెళ్లుట పలికి రాకూడదని మాల్టా గవర్నరుగారు ఉత్తరువులను ప్రకటించిరి. ఈ ఉత్తరువు నుల్లంఘించువారు శత్రువులకు సహాయపడువారు మరణదండనకు పాత్రులయ్యెదరని గవర్నరుగారు ప్రకటించిరి. గాలిసమ్మటముల ద్వారా శత్రుసేనలు మాల్టా ప్రవేశింపకుండుటకై ఈ ఉత్తరువులు ప్రకటింపబడినవి.

జిబ్రాల్టరు, మే 27:—

రేపటినుండి రాత్రి 11-30 మొదలు ఉదయం 5-30వరకు జిబ్రాల్టరులో సైనికపుటుడుపులు ధరించిన బ్రిటిషుసైనికులు తప్ప ఇతరు లెవ్వరు తమ ఇండ్లను వదలి వెలుపలికిరాకూడదని ఉత్తరువులు ప్రకటింపబడినవి.

జర్మను మకాములపై బాంబులు

లండను, మే 27:—

ప్లషింగువద్దనున్న విమానరేవులమీద బ్రిటిషు విమానాలు బాంబులు వేసెను. అగ్నిరగుల్కొనే బాంబులువేయబడెను. అచటి విమానాలు రెండు గంటలకాలము మండుచుండెను.

న్యూజాసదిని రైనునదిని కలిపెడి కాల్వమీది వంతెనలపై బాంబులు వేయబడెను. అవి చాలా చెడగొట్టబడెను.

జర్మనీకి సమీపంలోఉన్న గ్రెలెన్నువద్ద ఒక సుడ్

ధర్మబలము

రాజప్రతినిధి బ్రాడ్‌కాస్టు

సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయము

మద్రాసు, మే 27:—

రాజప్రతినిధి బ్రాడ్ కాస్టు ఉపన్యాసము విషయమై అభిప్రాయమడుగగా మద్రాసు మాజీ ప్రధానమంత్రి శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి గారి రిట్లు చెప్పిరి:-

దేశముయొక్క సంపత్తి నుపయోగించుకొనుటకు అనుకూలమగు రాజ్యాంగయంత్రము నేర్పరచుట మాత్రమే ఇంగ్లండు ఉద్దేశ్యమై, అసంఖ్యాక భారతప్రజలకోరు స్వాతంత్ర్యము నొసంగనుద్దేశ్యము వారికి లేనిచో ధర్మము తమపక్షమున నున్నదని రాజప్రతినిధి చెప్పినమాటలలో పభూయిష్టమైనవని చెప్పవచ్చును. కేవలము ఆర్థికసంపత్తిమీద నే ఆధారపడుచో బలవంతులును, ధర్మాధర్మ వివక్షత లేనివారును అగు జర్మనులను గెలచుట దుర్ఘటము. బ్రిటిష్ ప్రభుత్వమువారికి సలహానిచ్చువారు భారతీయులను రాజీపరచుటకంటె యుద్ధసమయమున బ్రిటిష్‌వారికి బాసగా సహాయములభింపగల రాజ్యాంగయంత్రము నేర్పరచుటకు యెక్కువ ప్రాముఖ్యి మొసంగుచున్నారను అభిప్రాయము నాకు స్థిరమగుచున్నది. నా భయములు సరియైనవికానిచో ఈ విషమసమయమున వ్యవహారములు మరియొకవిధముగా జరిగియుండెడివి. భారతదేశములు జరుగవలసిన దేమో చర్చిలుగారు గాంధిమహాత్ముడిగి ఆయన చెప్పినట్లు చేసియుండెడివారు." (అ. ప్రె.)

ప్రజాప్రతినిధి ప్రభుత్వమునే హర్షింపుడు

ప్రజలకు శ్రీ సి. రాజగోపాలాచారిగారి ఉద్బోధము

కరూర్, మే 26:—

కరూర్‌లో శ్రీ సి. రాజగోపాలాచారిగారుపన్యసించుచు నిన్న సాయంత్రము ఇటుల చెప్పిరి:—

"ప్రస్తుతము పశ్చిమరంగమున జరుగుచున్న సంగ్రామమును గమనించిన దౌర్జన్యము, పశుబలము నిరర్థకములనియు, జయించునవి సత్యధర్మములు గావనియు, దౌర్జన్యముపై, అధికతర దౌర్జన్యము విజయమొందుచున్నదనియు విశదమగుచున్నది. భారతదేశముపై తన అధికారమును వదలి బ్రిటను విజయమును చేపట్టవలెను. ఇందులకు దూరదృష్టి రాజకీయచతురత చూపి భారతదేశమునకు న్యాయముచేసిన, ప్రపంచమంతటి నైతికబలము అది గణించి విజయము పొందవచ్చును. కాంగ్రెసుపై మీకు ఆదరభక్తిప్రపత్తు లున్నచో మనకు విజయము నిశ్చయము. కాంగ్రెసు పదవులందున్నదినములలో మీ సంపూర్ణ విశ్వాసమును ప్రదర్శించుచుండిరి. ఇప్పుడు బాధ్యత లేని ప్రభుత్వమునెడ మీ ప్రతిఘటన తెలిపి సహాయనిరాకరణ చేతుమని మీ రెందుకు దెలుపరు? మీరు మీ దృఢాభిప్రాయమును వ్యక్తీకరింపకపోవుటవలననే, ఈ గవర్నరు సలహాదారుల పరిపాలన ఇంకనూ సాగుచున్నది. మీ ప్రతినిధుల ప్రభుత్వమును తప్ప మరియొక దానిని మీరు హర్షింపరాదు. మీ రిందులకు ప్రమాణములగైకొనినచో, ఎట్టి ప్రభుత్వము నైన వంచవచ్చును. మీ రందరూ సత్యాగ్రహమునకు సంసిద్ధులు గావలెను." (ఒ. వి.)

భయమునకు కారణము లేదు

పంజాబు ప్రధాని అభయము

లాహోరు, మే 26:—

ప్రధాన పార్లమెంటరీ సెక్రటరీ నవాబ్ ఆహమ్మద్ యార్ ఖానుదౌల్తానా గారికుమారై నిళాకు వచ్చిన పంజాబు ప్రధాని సర్ సికందర్ హయత్ గారు సాయంత్రము తిరిగి సిమ్లా వెళ్లిరి. భారతదేశప్రజలు అనవసరముగా భయపడ నవసరము లేదని, వెళ్లుటకు పూర్వము సర్ సికందర్ గారు చెప్పిరి. దేశశాంతికి భంగము కలుగకేయాం ప్రయత్నములు నడపుటకు ప్రభుత్వమువారు తగిన చర్యలు గైకొనిరని ఆయన చెప్పెను.

మౌలానా జఫరాలీఖాన్, డా॥ మహమ్మద్ ఆలమ్ మున్నగువారు ప్రధాని కలిసికొని ఖాన్సారు ఉద్యమము విషయమై చర్చించిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

సం॥ రా॥ లీగు కార్యవర్గ సభ

లక్నో, మే 26:—

సం॥ రా॥ ముస్లిములీగు వర్కింగు కమిటీ సభ ఛౌదరీ కలికుజ్జమాన్ గారి యాజమాన్యమున నేడు జరిగెను రాష్ట్రమునందలి మహమ్మదీయులలో 1/10 భాగము లీగులో చేర్పుటకు సభవారు నిర్ణయించిరి. జిల్లా కేంద్రస్థానములలో పత్రికా పరిషత్తులను, చేయగ్గములపై తయారైన వస్తువుల స్టాళ్లను తెరచుటకు సభవారు నిశ్చయించిరి (అ. ప్రె.)

మిత్రమండలి విజయము కోరుట

దేశమంతట ప్రార్థనలు

హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు పాల్గొనిరి

(అ. ప్రె.)

ఢాక్కా, మే 27:—

మిత్రమండలివారికి విజయము కలుగుటకుగాను, తూర్పు బెంగాలు సారస్వత సమాజపు పండితులు నిన్న ధాకేశ్వరీ దేవాలయమునందు ప్రత్యేక పూజ జరిపిరి. స్థానిక చర్చిలలో ప్రత్యేక ఉపాసనలు, మసీదులలో దేవాలయములలో ప్రార్థనలును జరుపబడినవి.

బికనీరు

బికనీరు, మే 27:—

మిత్రమండలివారికి సత్వరముగ విజయము కల్గునట్లు అనుగ్రహించ వలసిన దని బికనీరుసంస్థానమునందంతటా వివిధ దేవాలయములు, మసీదులు, గురుద్వారముల లోను, బికనీరు నగరమున చర్చిలోను ప్రత్యేక ప్రార్థనలు నిన్న జరుపబడినవి.

లింబ్డీ

లింబ్డీ, మే 27:—

నిన్న హాటకేశ్వర నివాసములో లింబ్డీగ్రామస్థులు సమావేశమై, మిత్రమండలివారివిజయము కై భక్తిపూర్వకముగ ప్రార్థించిరి.

భోపాలు

భోపాలు, మే 27:—

భోపాలు నవాబుగారి కోరికప్రకారము సంస్థానమునందలి అన్నిమతముల ప్రార్థనామందిరములలోను నిన్న మిత్రమండలికి విజయము కలుగవలెను. నాజీజం పూర్తిగా నాశనము కావలెను-అని ప్రార్థనలు జరుపబడినవి.

కటకం

కటకం, మే 27:—

స్థానికచర్చిలు, దేవాలయములలో మిత్రమండలివిజయమునకు ప్రార్థనలు జరుపబడినవి. బాప్టిస్టు చర్చిలో రెవ॥ ప్రధాన్ గారు ప్రార్థన నడిపిరి. తర్వాత రెవ॥ గంగాధర రథ్ గారు ఉపన్యసించిరి. కటక్ చండి (హిందూ దేవాలయము) లో సాయంత్రం రాయబహదూరు రాధాచరణ దాసుగారి పరిశీలన క్రింద పూజలు, ప్రార్థనలు జరిగినవి. తర్వాత సంకీర్తన నగరవీధులలో నడుపబడినది.

ఆలీఘరు

ఆలీఘరు, మే 27:—

మిత్రమండలికి విజయము, నాజీజమునకు పరాజయము కలుగవలెనని జమ్మామసీదులో వేలకొలది ముస్లిములున్న, మహావీరదేవాలయములో వేలకొలది హిందువులును ప్రార్థనలు చేసిరి.

రాంపూరు

రాంపూరు, మే 27:—

రాంపూరుసంస్థానమునందలి మసీదులు, దేవాలయములు, స్కూళ్లలో మిత్రమండలివిజయమునకు పూజాప్రార్థనలు జరుపబడినవి. యుద్ధము జయప్రదముగా త్వరగా ముగియవలెనని కోరుచును, శత్రురుగ్రాక్రమణ అసామాన్య పశుచర్యను ఖండించుచును రాంపూరు మునిసిపల్ బోర్డు తీర్మానము చేసినది.

కొల్హాపూరు

కోల్హాపూరు, మే 27:—

నిన్న ఉదయం మహారాజుగారివిజ్ఞప్తిననుసరించి కొల్హాపూర్ ప్రజలు మిత్రమండలి విజయమునకై సముష్టిప్రార్థనలు జరిపిరి. పాతరాజమందిరమునందలి భవానిచౌకులో జరిగిన ప్రార్థనలకు మహారాజుగారు, ఇతర ఉద్యోగులు హాజరయిరి. శ్రీ క్షత్రియ జగద్గురువుగారు ప్రార్థనలు నడిపిరి.

ఇండోరు

ఇండోరు, మే 27:—

మిత్రమండలివారి విజయమునకుగాను ఇండోరు సంస్థానమునందలి అన్నిదేవాలయములు, మసీదులు, చర్చీలలో ప్రార్థనలు జరుపబడినవి.

నిన్న రావురాజా నేటా సర్ హుకుంచంగుగారి అగ్రక్షతను జరిగిన బహిరంగసభలో, మిత్రమండలివారి యుద్ధప్రయత్నమునకు సాధ్యమైనంత ఎక్కువగా తోడ్పడవలెనని ప్రజలను కోరుచు సహాల్కారు మహారాజుగారు పంపిన సందేశము చదువబడెను. ప్రధానమంత్రి రాయిబహదూరు రల్మల్ దినానాథుగారును, ఇతర సంస్థానములు హాజరైయుండిరి. బ్రిటిషు యుద్ధ పోరుపు ఉద్యమమున అందరు చేరవలసినదని రాయ్‌బహదూరు కన్హయాలాలు భాండారీగారు విజ్ఞప్తిచేసిరి.

కర్నూలు

కర్నూలు, మే 28:—

నిన్న ఉదయం కర్నూలు ఆంజుమాన్ ముఫీదులో ముస్లిమీగ్‌వారు నవాబు ఆమీరుల్లాగారి అగ్రక్షతను మిత్రమండలివారి విజయమునకై ప్రార్థనలు జరిపిరి.

జాగీర్దారు నవాబు టలాటుల్లాఖానుగారును, మునిసిపలు కౌన్సిలరు మూసాఖానుగారును నాజీదురంతములను ఖండిస్తూ ఈ ఆపత్సమయమున బ్రిటనుకు ఇండియా ఏమరతులు లేక సహాయపడవలసినదని కోరిరి. మౌల్వీ ఇబ్రాహీం ఖానుగారు ప్రార్థనలు నడిపిరి. (ఒ. వి.)

రాజ్యాంగ ప్రతిష్టంభన తొలగించుమార్గము

కాంగ్రెసు కేంద్రములో అధికారం కోరవలెను

రాష్ట్రాలలో తిరిగి మంత్రిత్వము స్వీకరించవలెను

ప్రో॥ కీథ్‌గారి సూచనలు

భారతదేశములో కలిగిన రాజ్యాంగప్రతిష్టంభన గురించిన్నీ, సమాధానము కుదుర్చుటకు కాంగ్రెసు ఏమిచేయవలెనటు గురించిన్నీ ప్రొఫెసరు బెర్రీడేలు కీథ్‌గారు పి. ఆర్. లెలేగారికి ఉత్తరం వ్రాసినారు. అది బొంబాయి నుండి వెలువడు మార్నింగుస్టాండర్డు అనేఇంగ్లీషు దినపత్రికలో మే 24వ ప్రచురింపబడినది.

ప్రో॥ కీథ్‌గారు ఇట్లువ్రాసిరి:—

ప్రజాప్రతినిధిపరిషత్తు గురించిన కష్టములు

ప్రజాప్రతినిధిపరిషత్తు గురించిన ముఖ్యకష్టము ఏమంటే, అది నిజంగా ఏమైనా చేయుటకు అందులో అల్పసంఖ్యాకుల ప్రతినిధులు ఉండాలి. ముస్లిలీగువైఖరినిబట్టి, అల్పసంఖ్యాకుల ప్రాతినిధ్యము ఏవిధంగా సాధించవలెనో నాకు బోధపడుటలేదు. ఈ సందర్భములలో, ఆపరిషత్తు ఏమిచేయగలదు? రాజ్యాంగప్రణాళిక పూర్తిగా సవరింపవలసినదనుటలో నాకేమాత్రం సందేహములేదు. కాని ఇక్కడుండే మంత్రివర్గము ఏదిన్నీ ఇండియాకు స్వాతంత్ర్యమును ఆపద్ధతిని తన స్వంతరాజ్యాంగప్రణాళికను తయారు చేసుకొను హక్కును, ఎలాప్రకటించ ప్రయత్నించగలదో నాకు బోధపడుటలేదు. ముస్లిలీగుకు నోరున్నది, పలుకుబడి ఉన్నది. ముందు జరిగే వ్యవహారములలో తిమ్మలెక్కసేయకుండ వీలులేదని వరేంద్రులందరు కలసి తమబలమును ఏకీకృతము చేసుకొని ప్రజలకు జ్ఞాపకము చేస్తున్నారు.

నరేంద్రులసంగతి

బ్రిటిషుఇండియాకు ఫెడరేషనులేకుండ ఆటంకపరచడానికి నరేంద్రులకు హక్కులేదని నా అభిప్రాయము. తమ సంస్థానములలో రాష్ట్రములలోవలె బాధ్యతాయుత ప్రభుత్వము స్థాపింపనిదే నరేంద్రులను ఫెడరేషనుతో చేరనీయకూడదు. రాజకీయముగా స్వతంత్రులుగా నుండేవారు అలా లేనివారిలో ఫెడరేషనుగా కలవడం బొత్తుగా మంచిదిగాదనిపిస్తున్నది. సంస్థానములు ఆచరణములోను సిద్ధాంతములోను నిరంకుశాధికారమును త్యజింపజేయ వీలులేనట్లయిన, వారు ఫెడరేషనుకు వెలుపలనే ఉండాలనే సిద్ధాంతమును అనుష్ఠించవలెను. కాంగ్రెసు అలాంటి వైఖరిని పూని, స్పష్టంగా తెలుపుటకు పరిపూర్ణమైన హక్కు కలిగియున్నది.

ముస్లిముల సంగతి

రాజ్యాంగ నియమములద్వారాను, కోర్టులచే వాటిని అమలుజరుపుటద్వారాను తమ మతమును మతన్యాయమును నిండుగా రక్షించవలసినదని కోరుటకు ముస్లిములకు పూర్తిన్యాయము ఉన్నాయి. కాని, అంతకంటె ఎక్కువ కోరడానికి వారికి హక్కు లేదు. నారు ప్రత్యేక జాతియని, ఒక రాజ్యములోపలనే మరొక రాజ్యముగా ఏర్పడాలనిగాని (ఇది విపత్తులో కూడినది) కోరుటకు వారికి అసలు హక్కు లేనేలేదు. మతమునకు కావలసిన రక్షణలన్నీ తమ కంగీకారమేగాని, ఇతర విషయములలో ప్రత్యేక ముస్లిం ప్రతిపత్తిని సృష్టించే ఉద్దేశాన్ని దేనినికూడా బలపరచమని బ్రిటిషు ప్రభుత్వము స్పష్టముచేయవలెను. ఇండియాప్రజలు ప్రతి ఒక్కరినీ, అందరినీ భారతీయులుగానే చూడాలి. వారి వివిధ మతములకు ప్రత్యేకరక్షణ లివ్వాలి. కాని, మతమునబట్టి అధికసంఖ్యాక అల్పసంఖ్యాక విభాగములు చేయకూడదు. ముస్లింరాజ్యమును స్థాపించే ఉద్దేశము అసాధ్యమని ప్రకటించాలి.

కాంగ్రెసుకు సూచన

మొదట ఈ క్లిష్టత సంభవించినప్పుడు నేను ఒక సూచన చేసాను. గవర్నరుజెనరలు కార్యనిర్వాహకవర్గంలో తమవారిలో గట్టివారిని నలుగురిని చేర్చుకొని, వారి అభిప్రాయములకు మంచి గౌరవము, ఆఖరు నిర్ణయము తనదైనా, ఇవ్వవలసినదని కాంగ్రెసువారు వైస్రాయిని స్పష్టంగా అడిగియుండవలసినది. వారు ఆసూచనప్రకారం చేస్తారని నేను అనుకొంటాను. ఈ విధంగా మార్పు యుద్ధానంతరమున మంత్రుల అధీనంలోనికి వచ్చుట చాలా సుకరమయ్యేది. దీనికి అంగీకరించియుంటే, కాంగ్రెసు రాష్ట్రాలలో తిరిగి బాధ్యతాయుతప్రభుత్వమును పునస్థాపితమొనర్చవలసియుండేది. తద్ద్వారా కాంగ్రెసు ఉద్యమానికి చాలా బలము కూడేది. యుద్ధానంతరమున చాలా గొప్ప జయము చేకూడేది.

సంపూర్ణ స్వాతంత్ర్యంగురించి ఆలోచించండి

ఇండియా డొమినియనుగా నుండి సహకారమొనర్చుటకు మారుగా సంపూర్ణస్వాతంత్ర్యమును పొందవలెనని కాంగ్రెసు నిజంగా కోరినచో బ్రిటిషుప్రభుత్వస్థితి కష్టముగా నుండును. అరి నరేంద్రులు ముస్లిముల సంగతి ఆలోచించాలి. ఈ పద్ధతులమీద శాంతిమార్గమున పరిష్కారము కాగలదని నాకు తోచుటలేదు. ఇంకా, ఇప్పుడుండే స్థితిబట్టి ఇప్పుడున్న ప్రపంచములో, బ్రిటిషు కామన్వెల్తు ఇతర భాగములలో కలిసియుంటేనే తప్ప ఇండియా ఎలా గట్టిగా భద్రంగా నిలువగలదో నాకు తోచుటలేదు. కెనడా ప్రజలు ఎక్కువమంది ఇంగ్లీషువారు కారు. కెనడాకు యునైటెడ్ స్టేట్సురక్షణ ఉన్నది అయినా, కెనడాప్రజలు బ్రిటనుపక్షమున నిలువవలెనని కోరుచున్నారు. అదేవిధముగా ఇండియా క్షేమమునకుగాను కాంగ్రెసు అలాంటి వైఖరిపూనితే విశేషముగా నుండునని నాకు తెలియునంతవరకు తోస్తున్నది. లేకపోతే ఇండియా అన్నిరకాల ఉపద్రవాలకు లోనుగాదగిన స్థితిలోనుండును.

ఏలన, జర్మనీపైన విజయము ఎంత సంపూర్ణమైనా, రష్యా ఫిన్లాండుమీదికి దూకుట, పోలెండు, జెకోస్లావాకియాలను జర్మనీ నాశనము చేయుటలో నున్న దురాక్రమణభావాలను నాకు తెలిసినంతవరకు అది తొలగింపజాలదు.

ఇంతకంటె ఎక్కువ సహాయకరంగా ఉండనందుకు నేను విచారిస్తున్నాను. కాని యథార్థము యథార్థమే. బాధ్యతాయుతప్రభుత్వమును సాధించుటకు మార్గము ఉండే దానిని చలాయిస్తూ ఇంకా యెక్కువ కోరుటే యని, నా అభిప్రాయము. కాంగ్రెసు రాష్ట్రాలను పాలిస్తూ ఉంటే, సంస్థానములను ఫెడరలు శాసనసభలో అభివృద్ధినిరోధకజట్టుగా తయారుకానీయకుండితే, కాంగ్రెసు త్వరలో కేంద్రములో అధికారం సంపాదించగలదని నే నెప్పుడూ అనుకుంటూ ఉంటాను.

కైలాసపట్టణము

కైలాసపట్టణంలో వోడరేవుండేపట్టణము ఇతర పట్టణాలకంటె కైలాసం ఇంగ్లాండుకు చాలా సమీపంలో వున్నది. డోవరుకు ఎదురుగా ఇంగ్లీషుఛానెలుమీద 21 మైళ్ల దూరంలో వున్నది. 600 సంవత్సరాలు ఈపట్టణం సైన్యాలకు వచ్చే, పోయేమార్గంగానూ, యుద్ధక్షేత్రంగానూ వుండెడిది; మధ్యయుగంలోని విల్లంబులూ, ఆధునికయుగానికి సంబంధించిన ఫిరంగులూ ఈరెంటినీ కైలాసపట్టణం చవిచూచింది. గడచిన ఐరోపా మహాసంగ్రామంలో జర్మనులీ పట్టణాన్ని పట్టుకోటానికి బ్రహ్మప్రయత్నంచేశారు వారి ఫిరంగులమోతలకు కైలాసపట్టణంవూగిపోయి నప్పటికీ చివరకు ఏమీ మొక్కపోలేదు.

3 వ ఎడ్వర్డు యొక్క సైన్యాలు పదకొండు మాసాలు ముట్టడించి 1347 లో ఇంగ్లీషువారు కైలాసు వశపరుచుకొనిరి. రాణిగారి ప్రార్థనలవల్ల ప్రజలప్రాణాలు దక్కినవి. కాని వారిని దేశంనుంచి తరిమివేసి ఆంగ్లేయులు పట్టాన్ని 200 సంవత్సరాలవరకు తమకిందనే వుంచుకొన్నారు. 1558 లో డ్యూల్ ఆఫ్ గైజుగారు ఆంగ్లేయులను తరిమివేశారు. అప్పటినించీ అక్రమించివారి పట్టంగానే వున్నది. డోవరుకు కైలాసు మధ్య ఒక టనెలును నిర్మించవలెనని ఒకప్పుడు ఆలోచన వుండేది. కాని యుద్ధం సంభవిస్తే తను దేశాని కిందువల్ల ఏమి కీడు మూడుతుందో అన్న భయం ఉభయులకూ ఏర్పడటంచేత 1900 సం॥ అనంతరం ఆ సంకల్పం వుభయులూ వగులుకున్నారు.

1914-18 సంగ్రామంలో బ్రిటిషు, ఫ్రెంచి దేశాల సంబంధ బాంధవ్యాలకు కైలాసం చాలా ముఖ్యమైన రేవుపట్టణంగా ఉపకరించింది. ఆంగ్ల పరాసు-అమెరికను డివిజనులకు రైలుమార్గాన్ని కలిపిన పట్టణం కైలే. యుద్ధం జరిగినంతవరకు లక్షలు కోట్లు టన్నులు ఆంగ్లేయుల ఆయుధాలు, సైన్యాలు ఈ పట్టణంగుండా వెళ్లినవి.

అనేక పరిశ్రమలీ పట్టణంలోవున్నవి. ఓడల నిర్మాణం జరుగుతుంది. బ్రిటిషు దీవులనించి ఫ్రాన్సుకువచ్చే ప్రయాణీకుల కిది మజిలీ అవటం చేత ఈ పట్టాని కింతటి ప్రఖ్యాతివచ్చింది. జన సంఖ్య 1921 సంత్సరంలో 73,000

డంకర్కు

డంకర్కు ఫ్రాన్సులో నార్డ్‌జిల్లాలో రేవు వోడరేవు జలసంధి ముఖమునన్నది. ఇదికోటలతో రక్షితమైనరేవు. ఇది కైలాసు ఈశాన్యమున 28 మైళ్లదూరమున, బెల్జియను సరిహద్దుకు అనతి దూరమునన్నది గత ప్రపంచ మహాసంగ్రామందు దీనిపై అనేకమార్లు జర్మనులు సముద్రమునుండి, ఆకాశమునుండి బాంబువేసిరి. యుద్ధంవల్ల దీని జనాభా 40 వేలనుండి 5 వేలకు తగ్గిపోయినది, కాని, క్రమేణ అభివృద్ధి అయి 1931 నాటికి పట్టణములో 35 వేల ప్రజలు చేరిరి. దిగుమతులు, ఎగుమతుల ప్రమాణమున డంకర్కు ఫ్రాన్సులోని రేవులలో మూడవది. దిగుమతులలో ఉన్ని, ప్రత్తి, జనుము, ప్లాస్టుముడిగా తెప్పించడం ఎక్కువ. ఎగుమతులలో ఉన్ని, దూదిబట్టలు, ఇనుము,ఉక్కు, రసాయన వస్తువులు, యంత్రములు, సిమెంటు ఉన్నవి. ప్రజలలో అనేకమంది చేపలను పట్టి జీవిస్తారు. ఐస్లండు చేపల స్థానములకు నావలు పంపబడుతాయి. ఉత్తర సముద్రము నుండి హెరింగ అనే రకం చేప విస్తారంగా తెస్తారు. ఈ రేవు విస్తీర్ణం 115 ఎకరాలు. అందులో అయిదు మైళ్ల పొడుగుగల స్టీమర్ల నిలవగలగు స్థానములున్నాయి. అందు ప్రపంచములో కెల్ల పెద్దవైన నావలు గూడ నిలచుటకు కావలసిన సౌకర్యము లున్నవి.

గవర్నరుతో సంప్రదింపు

ఉదకమండలము, మే 28:—

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు నేడుదయము 11 గం. గవర్నరుతో మాట్లాడిరి. (అ. ప్రె.)

శాసనసభ్యులజీతములరద్దు

పరిష్కార ప్రయత్నమునకు ప్రత్యక్ష విరుద్ధము

శ్రీ సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయము

చెన్నపురి, మే 27:—

'అయిన శాసనసభను రద్దుచేయవలెను లేదా సభనుంచివచో సభ్యత్వస్థానములను గౌరవింపవలెను' అని శాసనసభ్యుల జీతములరద్దు విషయమున మద్రాసు మాజీప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారు పత్రికా విలేఖరి సందర్శింపగా చెప్పిరి. ప్రతిష్టంభనము నంతి మొందించుటకు గనుపరచు ఆసక్తిగాకు ఈచర్య ఎంతమాత్రము సరిపడుట లేదనియు, ప్రత్యక్షవిరుద్ధముగ నున్నదనియు ఆయన చెప్పిరి.

శ్రీ రాజగోపాలాచారిగారి రిటుల చెప్పిరి.

మనమంత్రివర్గము స్పీకరు,కౌన్సిలు అధ్యక్ష ఉపాధ్యక్షులు గతరెండున్నర సంవత్సరములలోను తిక్కువజీతముల పుచ్చుకొని ప్రభుత్వమునకు రు 10 లక్షలు రూపాయలు పొదుపుచేసి పెట్టిరి. ఈ పొదుపుచేసిన ధనమునుండి అసమము అయిదేండ్లవరకైనను సభ్యుల జీతములనిచ్చుచుండవచ్చును.

మద్రాసులో సభ్యునిజీతము 75అయియుండగా కొన్ని ఇతరరాష్ట్రములలో 250 వరకుగూడా నుండెను. కాంగ్రెసుసభ్యులు జీతములువదలివేయవలెననియే యుండిరి. ఈ విషయమై పార్టీలో ఒకప్రతిపాదన యుండియుండెను. ప్రభుత్వప్రతిపాదన వినుటవలనమాత్రమే మేము ముందుగా జీతములు వదలుకొనదలచుకో లేదు. ఈ ప్రతిపాదనలో సామాన్య సిద్ధాంతము, అధికారములు ఇమిడియున్నవి. ప్రజల ఓటులచే సభల కెన్నుకొనబడిన ప్రతినిధులకు, ప్రజాప్రతినిధిసభవారు నిర్ణయించిన జీతములను ఒక నిరంకుశాధికారవర్గము తీసివేయుట కెంతమాత్రము అధికారములేదు. ఆనిరంకుశాధికార వర్గము పూర్తిగ శాసనసభనే రద్దుచేయవలసియున్నది. కాని ప్రభుత్వమువారు అట్లు చేయసాహసించలేదు. అటుల సభను రద్దునుచేయరు. ఇటుల సభ్యులకు జీతములు ఇవ్వనూ ఇవ్వరు. అందువల్ల గవర్నరుగారు అటుల సభను చేయుటగాని, ఇటుల సభ్యుల మరతుల ఆమోదించి గౌరవించుటగాని యుక్తము.

భారత ప్రభుత్వ చట్టం 1935 ప్రకారం గవర్నరు శాసనసభాధికారములు గూడా గైకొనవచ్చును. ఇది సర్వాధికారముగ నన్పట్ట వచ్చునుగాని న్యాయశాస్త్ర ప్రాథమిక సూత్రముల ననుసరించి తాను గైకొను శాసన సభాధికారములు తాను గైకొన్న పరిపాలనాధికారములకు సన్నిహిత సంబంధము గలిగినవే అయి వుండవలెను. అది శాసనసభను రద్దుచేసి సభ్యుల రద్దుచేయుటకు గవర్నరు దలపెట్టలేదు. సభ్యులింకనూ తమ పదవులందున్నారు. అందువలన వారి అధికారకాలములు జీతములు మార్చుటకు గవర్నరుచట్టమును సవరించినంత మాత్రమున సాధ్యపడదు. 93 వ సెక్షనువలన వచ్చిన ప్రత్యేకాధికారమును కొంచెము ఉచితజ్ఞతతో పరిశీలించిన ఇట్టి అధికారము గవర్నరుకున్నట్లు గనపడదు చట్టములోని ప్రతిమాటనుబట్టి నేను వ్యాఖ్య నొనర్చుటలేదు. సామాన్యసిద్ధాంతము ననుసరించి నే నూహించినది తెలుపుచున్నాను.

స్పీకరు అధ్యక్ష ఉపాధ్యక్షుల సందర్భమున అధికారములు మరింత అడ్డువచ్చును. 65 (4) సెక్షను 72 వ సెక్షనుల పోల్చిచూచిన స్పీకరుజీతము ఒకసారి నిర్ణయించిన తరువాతి దానిని మార్చుటకు శాసనసభకే అధికారములేదు. తిరిగి ఎన్నికలుజరిగిన క్రొత్త శాసనసభవారువచ్చి వారు తిరిగి నిర్ణయించవచ్చును. 93 వ సెక్షనుక్రింద అధికారము శాసనసభాధికారముల మించిపోజాలవు. స్పీకరు, డెప్యూటీస్పీకర్లను శాసనసభవారు తప్ప తొలగించుటకు గవర్నరుకు అధికారములేదు. ఇటులనే కౌన్సిలు అధ్యక్ష ఉపాధ్యక్షుల సందర్భమునను. అటువంటి అధికారుల జీతముల బలవంతముగ గవర్నరు ఒకరూపాయి తగ్గించుటవింతయైనది. ఇది యన్నియు చర్చింప ఉత్సాహకరమైన విషయములు. శాసనసభ్యుల జీతముల రద్దుచేయు చర్య భారతప్రజాప్రతినిధులలో పరిష్కారము చేసుకొను ప్రయత్నములకు ప్రత్యక్ష విరుద్ధముగ నున్నది.

మద్రాసు ప్రభుత్వము ఆలోచించుచుండుట

ఉదకమండలం, మే 27:—

మద్రాసు ప్రభుత్వమువారు శాసనసభ్యుల జీతములు రద్దుచేయుటా మానుటా అను విషయము నింకనూ ఆలోచించుచున్నారు. ఇతర రాష్ట్రములవారివలెనే వీరునూ జీతములు ఆపుజేయవచ్చును. శాసనసభవారి అనుమతి పొందిగాని స్పీకరు అధ్యక్షుల జీతము రద్దుచేయ వీలులేదు. ఈ విషయము యెటుల లేలునో చెప్పవలను పడదు. డెప్యూటీ ప్రెసిడెంటు అదివరకే జీతము నిరాకరించెనుగాన ఆతనిసమస్య రాదు. 60 మంది దగ్గరదగ్గరగా శాసనసభ్యులు ఫస్టుక్లాసు ట్రెయిన్ ఫేరు, అలవెన్సులు పుచ్చుకొనుచు మరతుపై జీతముల పుచ్చుకొన ఇదివరకే నిరాకరించిరి.

ఈరోడ్, మే 27:—

జస్టిస్‌పక్ష నాయకులను ఇ. వి. రామస్వామి నాయకర్‌గారు శాసనసభ్యుల జీతము ఆపివేయవలెనని మద్రాసు ప్రభుత్వమును కోరుచున్నారు.

స్థానికవార్తలు

నేటి ఎండవేడిమి

అత్యధికోష్ణం	102.8 డిగ్రీలు
అల్పోష్ణం	85.3 డిగ్రీలు

స్త్రీలకు ప్రభుత్వోద్యోగములు

మదరాసు, మే 27:—

స్త్రీలను టైపిస్టుగా, సైనో టైపిస్టులుగా, టెలిఫోను సమస్తాలుగా జుడిషియలు శాఖలో తప్ప చెన్నపురి ప్రభుత్వ కార్యాలయములందు సెక్రిటేరియట్‌లో సహా నియమించుటకు ప్రభుత్వము నిశ్చయించినది. పెండ్లి కానట్టియు, వితంతువులైనయెడల బిడ్డలులేని స్త్రీలే యీ ఉద్యోగములకు అర్హులగుదురు. నియామకము అనంతరము అట్టి స్త్రీలు పెండ్లాడిన యెడల వారు ఉద్యోగములకు అర్హులు గోల్పోవుదురు. అని ప్రభుత్వ ప్రకటన దెలుపుచున్నది.

రాకపోకలు

మదరాసు మే 28:—

గౌ॥ డా॥ యు. రామరావుగారు నిన్నరాత్రి బెంగ్లూరుకు వెళ్లిరి.

శ్రీ పర్లాకిమిడి మహారాజాగారు పర్లాకిమిడి నుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

రా॥ బి॥ కే. గోవిందాగారిగారు ఉదకమండలమునుండి నేడుదయమున మదరాసుకు వచ్చిరి.

మార్కాపూరు గజ్జలకొండ మధ్య రైలుమార్గము బాగగుట

మదరాసు, మే 27:—

యం. యస్. యం. రైల్వే డి. టి. యస్ తర్లపాడునుండి యిట్లు తంతిపంపుచున్నాడు:—

గుంతకల్లు బెజవాడ లైనులో మార్కాపూరు రోడు గజ్జలకొండ స్టేషనులమధ్య 404/15, 406/15 మైళ్లవద్ద రైలు మార్గమున పడినగండ్లు మరమ్మతు చేయబడెను. ప్రయాణీకులు పొద్దెక్కేళ్లు మారుదల మార్కాపూరురోడు తర్లపాడు మధ్య 102/10 వద్ద జరుగుచున్నది. (అ. ప్రె.)

మాంబళములో నొక యింటిలో దొంగలుపడుట

పొరుగింటివానిని దొంగలు పిస్తోలుతో భయపెట్టిరి

మదరాసు మే 28:—

నిన్న మధ్యాహ్నము ముస్సరు ఉత్తర ఇంటియా నివాసులను చోరులు బజులుల్లా వీధి రెండవ వీధిలో నొక యింటి తాళమును పగులగొట్టి లోనికి ప్రవేశించిరి. అపుడు పొరుగింటవాడొక కొడువా రెవరని అడుగగా పిస్తోలువలె కనపడిన నొక వస్తువును జూపివారా తనిని బెదరించిరి. అంతట ఆవ్యక్తి పారిపోయెను దొంగలు ఆయింటిలో విలువైన వస్తువులేమో దొరరకక పోవుటచేత పారిపోయిరి. పోలీసువారు యీవిషయమై దర్యాప్తు జేయుచున్నారు.

వ్యాయామక్రీడలు

యం. యు. సి. హాకీ

(*)

నిన్నటి ఆటఫలితము

మదరాసు, మే 28:—

యం. యు. సి. హాకీ పందెములలో నిన్న సాయంకాలము ముస్లిము యునైటెడ్ క్లబ్బు (ఏ) జట్టు జి. ఇ. సి. సోపులు క్లబ్బును 5-1 గోలులతో ఓడించెను. ముస్లిములు ప్రారంభము నుండి ఎదిరిజట్టు గోలును బాగా ముట్టడించిరి. జి. ఇ. సి. క్లబ్బువారు వ్యతిరేకముగా నొసగిన పినాల్టిని ముస్లిములు జారవిడిచిరి. అనంతరము జి. ఇ. సి. జట్టుకు చెందిన వాల్టర్సు అద్భుతముగ ఒక గోలువేసెను. అప్పటికి బాగాతడుచుకొనిన ముస్లిము ఆటకాడు రహీము మొదటి గోలు చేసెను. వెంటనే అన్వర్ రెండవ గోలునేసెను. తిరిగి కొంతసేపటికి జెయింట్ మూడవ గోలు వేసెను. ఇట్లు అర గంట విశ్రాంతి సమయమునకు ముస్లిములు 3-1 గోలులతో పైచేయిగా నుండిరి. రెండవ అరగంటలో రహీము మరి రెండు గోలులు గావించెను.

రేపటి ఆట

రేపు 29-వ తేదీ సాయం 5-10 గం. యస్. వి. రైల్వే తిరుచినాపల్లిజట్టునకు, యంగ్ ఇండియన్స్ జట్టుకును పోటీ జరుగును.

నేటిప

లండను మార్కెట్టు

(యూ. ప్రె. కేబుల్)

లండన్, మే 27.—

గిల్టు ఎడ్జిల ధరలు ప్రారంభమున అభివృద్ధి గాంచి ఆలాగేయుండెను. 2½% కన్వర్షన్ స్టాక్ డివిడెండు మినహాయించి 98½ వెలతోనుండెను. ఇతర వాటాలకు గిరాకి లేక ధరలు మందముగా నుండెను. వాల్‌స్ట్రీటు వ్యాపారము స్థిరముగా నుండెను.

విదేశ ధరలు

(యూనైటెడ్ ప్రెస్ సౌజన్యం)

లండను వెండి బంగారు

	లండను, మే 27 కడపటి ధర	నేటిధర
ఎడి సోజక	22-7/16	22 5/16
వాయిదా	22-1/4	21-13/16
న్యూయార్కు బార్ బంగారు పౌ.	34-8-0	34-8-8

లండను స్టాక్ మారకము

	లండను, మే 27 కడపటిధర	నేటిధర
రూటాయిపత్రములు 3½%	పౌ 62¼	62½
లోన్‌సోల్సు 2½%	పౌ 73¾	74/-
కన్వర్షనులోను 4½% 1961		99¼
యుద్ధపత్రములు 3½ 1952	పౌ 98½	99⅛
ఫండింగులోన్ 4% 1960/90	110½	110½
నేషనల్ డిఫెన్సు 4%	పౌ 109½	109½
వార్టర్లుబ్యాంకి ఐ ఎ.అండ్ సి.	3-3/4	3-3/4
ఈస్టర్నరన్ బ్యాంకు	పౌ 5/-	4-7/8
హాంగ్‌కాంగ్ షాంగేబ్యాంకు	పౌ 82½	83/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	పౌ 81/-	81/-

లండను మారకము

	లండను, మే 27 కడపటిధర	నేటిధర
కంతెమీద		
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.03½
లండను - బ్యూనిసుసు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	36.25	36.25
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్‌స్టర్‌డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	62.75	63.00
,, జరకాసు	17.85/17.95	17.85/17.95
,, బొంబాయి (బి)	1/6-31/32	1/6-31/32
,, బొంబాయికి (వి)	1/6 1/32	1/6-1/32

వేరుసెనగ

(రూటరు) లండను, మే 27

కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	కడపటిధర	నేటిధర
పౌ.	17-0-0	మే 16-17.6
	Quoted	Quoted
	17-0-0	జూన్ 16-17.6
	Quoted	Quoted

న్యూయార్కుడూది

	న్యూయార్కు, మే 27 కడపటిధర	నేటిధర
[illegible]	9.49	9.62
[illegible]	10.41	10 48
జూలై (క్రొత్తకంట్రాక్టు)	9.67	9.83
[illegible] ,, ,,	9.79	9.91

(నామకము)

అవిసెనూనె

	లండను, మే 27. కడపటిధర	నేటిధర
గాట్టుతీసినది లండన్-హాండ్రెడ్ పైటు	47/6	47/6

లండన్ ధాన్యాగులు

(రూటరు) లండను, మే 27

టన్ను	కడపటి	నేటిధర
టోరియా		
కడపటి ధర	16-7-6	మే-జూన్ 16 7 6
	Quoted	Quoted
అమెరికా పుగింజలు బొంబాయి టన్ను		
పౌ.	20-10-0	మే-జూన్ 20-10 0
	Quoted	Quoted
[illegible]		
[illegible]	3 2 6	మే-జూన్ 3 2 6
	Quoted	Quoted

కొలంబో రబ్బరు

కొలంబో, మే 27:—

నేటి మధ్యా. 2-15 గం. రబ్బరు వెల యీ విధముగా నుండెను.

చాప 53½ క్రేప్ 50½ సెంట్లు.

నిన్నటియుగింపు ధర ఆనే

సంహళపు పంటలు

కొబ్బెర రూ. 28/75

కొబ్బెరనూనె (యస్. ఫీ. బి.) రూ. 227/50

(నామకము) (ఆ. ప్రె)

బొంబాయిపంటలు

బొంబాయి, మే 27:—

గోధుమలు	(సెప్టెం)	రూ. 3-18-6
అవిసెగింజలు	(సెప్టెం)	6-12.0
వేరుసెనగలు	(ఆగస్టు)	36-15-0

(ఆ. ప్రె)

అహార్ నాయకునికి స్వాగతము

న్యూఢిల్లీ, మే 26:—

అహార్ ట్రాబ్లిగ్ సభకై అహార్ నాయకు డగు సయ్యద్ అతహుల్లా బుఖారీగారు యిచ్చటికి వచ్చిరి. స్థానిక నాయకులును, అహార్ శాంతి సైనికులును ఆయనకు ఘనమగు స్వాగత మొసంగిరి. (ఆ. ప్రె.)

బొంబయిషేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 27.—

మారకము

తంతిద్వారా (రయాయి)	పి 1/6-31/32
డిమాండు డ్రాఫ్టుబిల్లు	పి 1/6-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	333/-

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 1%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, మే 27:—

వెండి 100 తులములకు	రయాయి	64-12.0
మొదటి వాయిదా (డ్యూటితో)		64.12.0
రెండవ వాయిదా	,,	65-2-0
టంకశాల బంగారు రయాయి తు 1-కి		48.2.0
మొదటి వాయిదా (డ్యూటితో)		48-2-0
రెండవ వాయిదా	,,	48-0-0
పవరను	1-కి	82-5-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, మే 27:—

బొంబాయి ప్రత్తిమార్కెటు ధరలు నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:—

			రు. అ. పై
బ్రోచ్	జూలై-ఆగస్టు	(1940)	207.0 0
,, న్యూ	ఏప్రిల్-మే	(1941)	228.8-0
ఉమ్రా	జూలై	,,	182-0-0
,,	డిసెం-జనవరి	,,	194 8-0
బెంగాల్	జూలై	,,	146-8-0
,,	డిసెం-జనవరి	,,	154 8-0
బ్రోచ్ (జూలై-ఆగస్టు)		అత్యధికధర	208-0-0
,,		అత్యల్ప ధర	202 0-0

బొంబాయి మార్కెటు

బొంబాయి, మే 27:—

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి ఫార్వర్డుమార్కెటు కాలనిర్ణయములేకుండా పూర్తిగా మూసబడెను. నగదురేట్లు ఏదేనివ్యాపారముజరిగినపుడే లభించగలదు. (ఆ. ప్రె.)

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, మే 28

పవరను 1-కి (టోకుధర)		82 6 0
పవరను 1-కి (చిల్లరధర)		82 7 0
మంటుబార్ గోల్డుతులము 1-కి (రెడి)		47 8 0
,, ,,	(వా)	47 10 0
గోల్డుమోహరు తులము 1-కి		47 0 0
కేసువెండి తులము 100-కి	(రెడి)	65 8-0
వెండి ,,	(వాయి)	64 15.0
వెండిరేకు		0 11 0

వేరుసెనగలు

చిన్నపురి, మే 28

కోరమాండల్ మెషీన్ పప్పు ప్రెంచి ఆఫీసు లిమిటెడ్ క్రొత్త మెషీన్	33-12-0	34-0-0
గ్రామఫోనుగోలు		
[illegible] (ఇంగ్లీషుకొండి 500 పౌనులు		
[illegible] 1-కి	పొండుచ్చేరి	తంగు కడబాడు
[illegible]	రెడి	68-0-0 69-0-0
[illegible]	రెడి	68-0-0 69-0-0
[illegible]		
500 పౌనులు కలది వెల		
కొలంబో		69-0.0
[illegible] 500½ పౌనులు తూకం		
గల డబ్బా పరంగల్ రకము)		7-12.0
అమెరికా	(మిల్ డెలివరి)	ఎక్సు పెల్లరు
ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు		
గలది		98-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, మే 28.—

చక్కెర (3 హండ్రెడ్ పైట్ బస్తా 1-కి)	
ప్యారీస్ "యస్" షుగర్ బస్తా	33-12-9 34.0 9
జావా రెడి	
స్వదేశీ కృష్ణట్టే పంచదార	35-0.9
మాండేయా ఇండియన్ షుగర్	
సైండు ప్రిటిష్ చక్కెర	

మద్రాసు రేడియో

(30-5-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీయస్. నాగరాజన్ (గాత్రం) 8-0 గం. తెలుగులో వార్తలు. 8-10 గం. తమిళమునవార్తలు. 8.20 గం. గ్రామఫోను రికార్డులు 8 50 గం. ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యా: 1-0 గం. శ్రీ కే. పార్థసారథి రావు (ఫిడేలు) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై కార్యక్రమం (తమిళము) 2-0 గం. శ్రీ టి. డి. శంకరయ్యరు (ఫిడేలు) 2-30 గం. ముగింపు.

సాయం: 4-0 గం. శ్రీ యస్. నాగరాజన్ (గాత్రం), 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. వాద్యసంగీతం 5-10 గం. తెలుగులో వార్తలు. 5-15 గం. తమిళమున వార్తలు. 5 20 గం. శ్రీ సి. పార్థసారథి (నాగస్వరం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి అనంతలక్ష్మి నాగరాజన్ (గాత్రం) 6-30 గం. తమిళ నాటకం. 6-45 గం. ఫిలింపాటల రికార్డులు. 7-0 గం. తెలుగులో ప్రపంచవార్తల విమర్శ. (శ్రీ జి. వి. కృష్ణారావు) 7-15 గం. గ్రామఫోను రికార్డులు. 7-20 గం. తెలుగువార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ సి. పార్థసారథి (నాగస్వరం) 8-30 గం. శ్రీమతులు లీలా, సరోజిని (గాత్రం) 9-0½ గం. ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లవార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. తదనంతరం మదరాసు 2 లో వలె. 10-30 గం. ముగింపు.

మదరాసు 2. సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గ్రామీణుల కార్యక్రమం 6-30 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9.30 గం. శ్రీమతులు లీల, సరోజినిగార్లు (గాత్రం) 10-0 గం. శ్రీ టి. డి. శంకరన్ (ఫిడేలు) 10-30 గం. ముగింపు.

యస్. యస్. యల్. సి. పరీక్షల దారుణం

ఈనెల 28 వ తారీఖున ప్రకటింపబడిన యస్. యస్. యల్. సి. పరీక్షా ఫలితములు చూచినవారికి అవి మిక్కిలి దారుణమనిపించును. నూటికి 30 మంది మాత్రమే ఉత్తీర్ణులనుట చాల శోచనీయము. ఇతర విశ్వవిద్యాలయములవారు 100 కి 55, 60, 65 వరకు ప్యాసుచేయుచుండ ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు 100 కి 30 మందిని మాత్రమే ప్యాసు చేయుట లో అర్థమేమైన నున్నదా? ఇది మిక్కిలి గర్హించదగిన విషయము. గత సంవత్సరము మద్రాసు విశ్వవిద్యాలయమువారు 100 కి 55 మందిని ప్యాసుచేసికొనగ, మనవారు 100 కి 36 మందిని మాత్రమే ఉత్తీర్ణులజేసిరి 3-వ లిస్టు ప్రకటించుమని మనవారు చెప్పినా వినలేదు. ఇతర విశ్వవిద్యాలయములవారు ఆప్షనల్ సబ్జక్టు (గ్రూపు) కు 100 కి 15 మార్కులు వచ్చినను ప్యాసుచేయుచున్నారు. కనుక మనవారుకూడ 15% వరకు (గ్రూపుకుమాత్రము) కన్సెషన్ ఇవ్వవలెనని కోరుచున్నాము. పబ్లిక్ మెంటరీలిస్టు ప్రకటించునపుడు మొదటిలిస్టులోమాదిరిగ నూటికి 30 మంది యుత్తీర్ణులగునట్లు చూడవలయును. ఆప్షనల్ అనగా గ్రూపులో మాత్రము పట్టుదల చూపరాదు. 15% వరకు కన్సెషన్ ఇయ్యవలెను. మనవారే ఒక సంవత్సరము నున్నవచ్చినవారుకూడ (ఆప్షనలులో) ప్యాసు చేసియున్నారు. కాబట్టి 3 వ లిస్టు ప్రకటించునపుడు కారుణ్యమానక మరల 100-కి 30 మందిని (అధమపక్షము) అయిన ప్యాసుచేయుదురని దృఢముగా విశ్వసించుచున్నాము.

"ఒక విద్యాభిమాని"

తిరువాన్కూరులో అంధ్రగాయకునకు సన్మానము

తిరువాంకూరు, మే 24:— నేడు సాయంత్రం 4-30 గంటలకు మూలారామవర్మ సంఘము వారి యాజమాన్యమున, 53 వ సాంవత్సరిక ప్రదర్శనము జరుపబడినది. తిరువాన్కూరు గవర్నమెంటువారి ప్రధాన కార్యదర్శి యైన శ్రీయుత నీలకంఠ అయ్యరుగారు రంగాసనాధిపత్యము వహించి పదగు సంఘాభివృద్ధినిగూర్చి ప్రశంసించుచు, ఇది యీపట్టణమున ఆంధ్ర దివానుగారను కీ. శే. నాగయ్యగారి అధ్యక్షతకింద నెలకొల్పబడి ఇప్పటివరకు జయప్రదముగ నిర్వహింపబడుచున్నదనియు బహు పురాతనసంస్థ యనియు వ్రాసుచ్చిరి.

ఆంధ్రులను శ్రీ సంగీతసుధాకర మంగిపూడి రామలింగశాస్త్రిగారు, సుమారు 20 దినములు నుండి యిక్కడనేయుండి, తిరువాన్కూరు సంస్థానాధిపతియగు శ్రీ స్వాతితిరుణాళ్ల వారి హిందీపాటలకు బహురంజకమగు శైలిని పొందుపరచి తిరువాన్కూరు గాయకులయొక్కయు, సదస్యులయొక్కయు మెప్పును బడసిరి. అందు ముఖ్యముగా శ్రీయుత ముత్తయ్య భాగవతార్ గాయకశిఖామణిగారున్ను, అస్. శ్రీనివాసన్ గారును వారినిగూర్చి చాలా ప్రశంసించి, ప్రదర్శనానంతరం వారికి "రజత సరస్వతీవిగ్రహము"నుబహూకరించిరి. (ఆ. వి.)

నాగపూరు మిల్లుపనివారి అసంతృప్తి

అలవెన్సు హెచ్చింపగోరుట

నాగపూరు, మే 26:—

వస్తువులు ప్రియమైనందుకు అలవెన్సులు కావలెనని పనివారు కోరియుండిరి. తమకోర్కెను సాధించుటకు వారు మే 26 తారీఖునుండియు సమ్మెచేయదలచిరి. కాని మధ్యరాష్ట్ర ప్రభుత్వము వారు నియమించిన కమిటీవారు చేసిన సలహాలను సభవారు విచారించినమీదట సమ్మెను మానిరి. సదరు కమిటీవారు సిఫారుసుచేసిన అలవెన్సు చాల స్వల్పమనుగానున్నదని సభవారు తీర్మానించిరి. 100 కి 1 వంతు ఖర్చులు పెరిగినచో 1 దమ్మిడీ అలవెన్సు యివ్వవలెనని కమిటీవారు సలహానిచ్చిరి. ఇది చాలదనియు, 100 కి 1 వంతు ఖర్చు హెచ్చినపుడు 3 దమ్మిడీలు అలవెన్సు యివ్వవలెననియు పనివారు కోరిరి. ఈ కోర్కెలు సఫలము కానిచో సమ్మెచేయుటకు సిద్ధముగా నుండవలెనని సభవారు పనివారి నుద్బోధించిరి. (ఆ. ప్రె)

వస్త్రములు ప్రియమైనందుకు అలవెన్సు

కార్మికుల లేఖ

అహమ్మదాబాదు, మే 26:—

సమస్తాన్నలతోసహా ప్రతిపనివానికి 'ప్రియము' అలవెన్సు నివ్వవలెనని మిల్లుపనివారి సంఘము వారు యజమానుల సంఘమునకు ఉత్తరము వ్రాసిరి. 6, 7 మిల్లులు తమసమస్తాలకు ఈ అలవెన్సు నిచ్చినట్లు కనబడుచున్నది. ఇతర మిల్లులవారుగూడ యిట్లుచేయనిచో ఇండస్ట్రియల్ కోర్టువారి నిర్ణయము సమస్తాలకు వర్తించునా లేదా యని కనుగొనబడును. వస్త్రములు ప్రియమైనందుకు అలవెన్సు నివ్వవలెనని ఇండస్ట్రియల్ కోర్టువారు సిఫారసు చేసియుండిరని పాఠకులకు తెలిసియేయున్నది. (ఆ. ప్రె.)

ఖాక్సార్ల అరెస్టు

లాహోరు, మే 26:—

నేటిసాయంకాలము 5 గురు ఖాక్సార్లు నగర పోలీసుస్టేషనుయెదుట ప్రదర్శనము గావించిరి. వీరు ఖాకీ యూనిఫారములలోనుండిరి. వారివద్ద పారలుండెను. వీరు షేరాన్‌వాల మసీదునుండి బయలుదేరి సంఘంగాండులలో, తిరిగి నగరపోలీసు స్టేషనుకు వచ్చిరి. అచ్చట పోలీసులు వారిని అరెస్టుచేసిరి.

నలుగురు ఖాక్సారులు గల మరియొక జట్టు బాద్‌షాహీమసీదునుండి వచ్చిరి. వారు జకీంబక్షు మసీదునుప్రవేశించి అరెస్టుతప్పించుకొనిరి. 8 మంది ఖాక్సార్లుగల మరియొకజట్టు అనార్కాలీ వీధిలో ప్రదర్శనము గావించిరి. వారు మసీదులో తలదాచుకొనుటచే అరెస్టుచేయ వీలు కాలేదు. (ఆ. ప్రె.)

సవరలు పట్టుకొనుట

కష్టమ్సుపోలీసు చర్య

కరాచీ, మే 26:—

పర్షియనుగల్ఫుకు వెళ్లుచున్న ఓడనుండి కష్టమ్సు పోలీసువారు 4 లక్షల రూపాయిల విలువగల సవరణలను పట్టుకొనిరి. మెరైన్ మహాశాయమునుండి గూడ 10 వేల రూపాయల విలువగల సవరలు పట్టుకొనబడెను. ఒక ప్రయాణీకుడు తెలివిగా ఈ సవరలను తన బుస్తులలో దాచెనని చెప్పబడుచున్న (ఆ. ప్రె.)

హరిజనవాడ తగలబడుట

బరోడా, మే 26 —

బరోడా సంస్థానములో నొక గ్రామము తగలబడుటవలన దాదాపు నూరు హరిజనగృహములు నాశమైనవి. నష్టపడినవారికి బరోడాస్టేటు హరిజన సేవకసంఘ కార్యదర్శి సహాయపడుచున్నాడు. సహాయముకై ఆయన విజ్ఞప్తి గావించుచున్నాడు. (ఆ. ప్రె.)

పినుకొండ తాలూకా రైతుమహాసభ

పినుకొండతాలూకా రైతుమహాసభ దొడ్డపాడుగ్రామంలో జూనులో 1 తేదిన పుదుమం 11 గంటలకు చరలవాడ పిచ్చయ్యగారి అధ్యక్షతను జరుపబడును. శ్రీ గిరిరాజు సోమనారాయణగారు ప్రారంభకులు. శ్రీ కొల్లా వెంకయ్యగారు రైతుజండా ఎగురవేయుదురు. అని ఆంధ్ర సంఘంవారు తెల్పుచున్నారు.



మూడు సైజులలో దొరకును.

ఈ పరీక్షలవల్ల ఏల పార్కర్ వాక్యుమేటిక్ జీవితకాలం పూచీ యివ్వబడినదో విశదము కాగలదు



ఇనుమును కూడ తినివేసిన ద్రావకంతో నింపినా 24 గంటలసేపు 5 మైళ్ల పొడుగున వ్రాసినవి.

పార్కర్ "ఎలక్ట్రోక్యూషన్" పరీక్షలన ప్రతి డయాఫ్రం ఫిల్లరు వద్దను 5,000 ఎలెక్ట్రిక్ వోల్టు లుద్భవింపజేయును...



అత్యున్నత సౌధం మీద నుండి క్రింద పడవేయండి. మళ్లీ తీసి చెక్కచెదరదు. ఇట్టి దారుణ పరీక్షలు ఈ ఆధునిక కలముయొక్క బలము నిరూపించగలవు.



జలోక్లిప్ వైన నీల రత్నం గుర్తుగల పార్కర్ కలములు జీవితకాలం పూచీగలవి.

పూర్తిగా టెలిస్కోపు నీరా సప్లయి.

పట్టువలె మృదువైన పాయింటు.

Parker VACUMATIC

అన్ని పార్కర్ కలములకు 14 క్యా॥ సాలిడ్ గోల్డు అప్పిరిడియం కప్పగల పాయింటుండును

"నీలపు రత్నము గుర్తుగల కలములు బలవంతంగా విరగకొట్టిన తప్ప యజమాని జీవితకాలం పనిచేయును. ఒకవేళ చెడిపోయినట్లైయిన తపాలాఖర్చు, ఇన్సూరెన్సు మున్నగు ఖర్చులకు కొద్ది పైకము మాత్రము తీసుకొని మరమ్మతు చేసి యివ్వబడును. 71-87

బ్లు డైమండు పెన్నులు రు 36/-, 31/8- తదితర తక్కువ రు 7/- పైన ఫ్యాక్టరీ సేల్సు రిప్రెజంటేటివులు:— గాడ్ఫ్రే & సీమన్ (ఇండియా) లిమిటెడ్. బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, కరాచీ, లాహోరు, మద్రాసు.

పామ్ ఆలివ్ సబ్బుతో ఉచితము!

వ్యయం లేకుండా మూడు నక్షత్రముల కాస్మెటిక్ పదార్థములను ఉపయోగించగల గొప్ప అవకాశం వున్నది చూడండి. ప్రతి మూడు పెద్దసైజు పామాలివ్ సబ్బుబిళ్లలతోను యీప్రసిద్ధమైన కాస్మెటిక్ పదార్థములయొక్క మూడు పెద్ద పొట్లములు ఉచితముగా నొసంగబడును.

ఒక కాశ్మీరు బోకే అత్తరును, ఒక కాశ్మీరు బోకే ముఖచూర్ణమును, ఒక చార్మిస్ అత్తరును ఇవ్వబడును. సుఖము, శ్రేయము అనేవి ఆపాదించుకొనుము అందుగల మంచుడు. పామాలివ్ సబ్బువందలి ఆలివ్, పామునూనెల మరుగున చర్మమందలి లోపలిభాగములకు పోయి మంచి ఆరోగ్యము, యౌవనము, సౌందర్యము నొసంగును. పామాలివ్ నందు జంతువుల కొవ్వు కలియదు. అది చాల కాలము వచ్చును. ఖర్చు తక్కువ చేయును.

నేడే స్వీకరించుడు!

9 అణాలు

ఆంధ్రపత్రిక

1940 సం॥ మే 28 తేది మంగళవారము

సరిహద్దురాష్ట్రములలో పండిత నెహ్రూ

కైలైవద్ద పెద్దయుద్ధము

ప్రజాప్రతినిధి సంఘం

సర్ స్టాఫర్డు క్రిప్సు

యునైటెడ్ ప్రెస్ విలేఖరి సర్ స్టాఫర్డు క్రిప్సుగారితో సంభాషింపగా యీక్రింది విధముగా జెప్పిరి:—

లండను, (విమాన బపా)

"ఇండియాలో ప్రజాప్రతినిధిసంఘం యేర్పడితేనేగాని ఇండియాలో కలిగిన చిక్కులు తొలగవు. భారత కాంగ్రెసువారు భారతకార్మికులలో విద్యావచ్చినవారితో కలిసి మెలిసి ప్రజలకైన ఆందోళనం చేస్తున్నారు. భారతీయుల కోరికలను బ్రిటిషు పార్లమెంటువారు సరిగా తెలుసుకొనవలిగేటట్లు చేయడానికి ఇండియాలో ప్రజల నైతిక శక్తిని కేంద్రీకరింపజేసే విషయంలో కాంగ్రెసువారిప్పుడు గట్టిప్రయత్నం చేస్తున్నారు. భారతీయుల కోరికలనుగురించి పార్లమెంటువారూ చాలా ఆశ్రద్ధగావున్నారనే నమ్మకం యిప్పుడు ఇండియాలో అన్నిపక్షాల వారికి కూడా చాలా అధికంగా కలిగింది. కాంగ్రెసు మహాసభ భారతదేశీయుల కందరికీ సామాన్య ప్రజలకూ కూడా ప్రతినిధి అనే విషయంలో యే విధమైన సందేహము మూలేదు. అందువల్ల కాంగ్రెసువారి కోరికలు భారత జనసామాన్యంయొక్క కోరికలే. కాని కాంగ్రెసువారికోరికలను బ్రిటనుదొరతనంవారు గౌరవించేలాగ కనపడడంలేదు. అప్పుడు కాంగ్రెసువారు మళ్లీ సత్యాగ్రహమును ప్రారంభించవలసివస్తుంది. ప్రజల నైతికశక్తి యీవస్తూ సత్యాగ్రహమునకు తోడ్పడుతుందని కాంగ్రెసువారు నమ్ముతున్నారు. కాంగ్రెసువారి కున్న ఆయుధాలన్నిటిలోను మిక్కిలి గొప్ప ఆయుధం సత్యాగ్రహమే. సత్యాగ్రహం ప్రారంభమైతే ఇండియాదేశమంతంటాకూడా సార్వజనికమైన సమ్మెకట్టజరుగుతుంది. మిల్లులయజమానులు మొదలైన పెట్టుబడిదారులవల్ల కార్మికులకున్న భూస్వాములు జమీందారులు మొదలయిన వారివల్ల రైతులకున్న నష్టంకలగకుండా కాంగ్రెసువారు కాపాడుతారని రైతులూ కార్మికులూ గట్టిగా నమ్ముతున్నారు. ఈ విషయంలో కాంగ్రెసువారు జనసామాన్యంలో మిక్కిలి గొప్ప ప్రచారం చేశారు. కాంగ్రెసువారు తిప్పమనే పార్టీవారున్న భారతదేశానికి స్వరాజ్యమును సమకూర్చజాలరన్న గట్టినమ్మకం భారతదేశీయుల కందరికీ చాలా అధికంగానే వుంది. భారతదేశాన్ని రెండు ఖండాలుగా విడదీయవలెనని జిన్నాగారు చేసిన సూచనను జిన్నాగారి పక్షంవారు తప్ప తక్కిన భారతీయులందరూ కూడా నిరసించారు. జిన్నాగారిపక్షం నాయకులలో కొందరు కూడా జిన్నాగారి సూచనను నిరసించారు.

గాంధిగారు పూర్తిగా అహింసానిరతుడు. బౌర్జన్యం యెంతమాత్రం పనికిరాదని గాంధిగారు దృఢంగా నమ్ముతున్నారు. "బౌర్జన్యమును ప్రోత్సాహపరచడంవల్ల నైతికబలం తగ్గిపోతుంది. సత్యంయొక్క అప్రతిమానశక్తియందు ప్రజలకు అపనమ్మకం కలుగుతుంది- అని గాంధిగారు ప్రకటిస్తూవున్నారు. అందువల్ల ఇండియాలో మిక్కిలి హెచ్చుమంది పశుబలమును గురించిన ఆందోళనమును పూర్తిగా నిరసిస్తున్నారు. సత్యాగ్రహ ఉద్యమమునకు బౌర్జన్య ప్రచారం మిక్కిలి హానికరమని వారు నమ్ముతున్నారు. నేను ఇండియాలో సంచారం చేసినప్పుడు భారతీయులలో అన్ని రాజకీయ పక్షాల నాయకులతోను, అన్ని తరగతుల ప్రజల నాయకులతోను, అన్ని మతసంఘాల నాయకులతోను కూడా నేను మాట్లాడాను. "పరుష వాక్యాలవల్ల మన పుణ్యమానికి అనుకూలులైన వారికే హానికలుగుతుంది. గాని ప్రతికూలులైన వారికి హాని కలగదు." అని చాలామంది నాతో చెప్పారు.

ఇప్పుడు ఇండియాలో ప్రజలందరూ చదువు వచ్చినవారూ, చదువురాని వారూకూడా స్వయంనిర్ణయం, స్వాతంత్ర్యం, న్యాయక్రమాలు మొదలైన వాటినే కోరుతున్నారు.

ఇప్పుడు ఇండియాలో స్థితి చాలా విషమంగా వుందిగాని బ్రిటను రాజకీయ నాయకులు దానిని సరిగా తెలుసుకోవడం లేదు. ఇండియాదేశమంతంటా కాంగ్రెసుకు మిక్కిలి అధికమైన పలుకుబడివుంది. వారు తలచుకుంటే క్షణమాత్రంలో యిండియాకు పూర్ణస్వరాజ్యం వస్తుంది. కాంగ్రెసువారు ముస్లింలీగుతో కలిసి పనిచేయాలనని కోరుతున్నారు. గనుక వారికి స్వరాజ్యం యింకా రాలేదు.

ఇండియాలో వెంటనే ప్రజాప్రతినిధి సంఘమును యేర్పరచవలెను. దానివల్ల అన్నిచిక్కులూ తొలగుతాయనే గట్టినమ్మకం నాకు కలిగింది. యుద్ధం ముగిసిన తేదీనుండి 12 నెలలలోగా యిండియాలో స్వపరిపాలన విధానము యేర్పరచబడును అని వెంటనే బ్రిటను దొరతనంవారు ప్రకటించినట్లయితే యుద్ధం ముగిసిందాకా కాంగ్రెసువారు యేవిధమైన ఆందోళనమూ చెయ్యరు. సాంఘికసమస్యకూడా తొలగుతుంది అని నేను నిశ్చయముగా చెప్పగలను.

చీనా-జపాను యుద్ధము

నేను చీనాలో ముఖ్యమైన నగరాలన్నిటిని చూశాను. రెండేళ్లలోపలనే చీనావారు జర్మనుల నందరినీ చీనాలోనుంచి తరిమివేస్తారు. జపానువారి మరణులకు చీనావారు రంగికరించరు.

రష్యాదొరతనంవారికి కిట్లరుమీద నమ్మకం లేదు. జర్మనులతోటివారు నిర్బంధసైనికశిక్షణము ఉండవలెను. ఇట్లు జరిగినచో స్థితిగతులన్నియూ మారి, భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము లభించును. భారతదేశముయొక్క పదుద్దేశ్యము కాంగ్రెసు నాయకు లన్నట్లు ప్రజాప్రతినిధిపరిషత్తు నేర్పరచుటవలన తెలియరాదు. విదేశీయుల దండయాత్రను తిరగగొట్టు శక్తి దేశమునకు కలుగజేయుటవలన తెలియును. గాంధిగారి అహింసలో యెక్కువ విశ్వాస ముండుటవలన ఈ విషయమునకు ప్రాముఖ్య మొసంగ బడుట లేదని తలచుచున్నాను. భారతదేశము అహింసనవలంబించును గనుక ప్రపంచ మంతయు భారతదేశముపై నభిమానము కలిగియుండురని గాంధిగారనుకొనుచున్నారు. అందుకనే సైన్యము లవసరము లేదని ఆయన చెప్పుచున్నాడు. ఈ అభిప్రాయము గాంధిగారి మెదడులో మాత్రమున్నది. ఎప్పటికిని యిది నేరవేరదు.

(అ. ప్రె.)

భారతసైన్య విస్తరణం

తీసికొనుచున్న చర్యలు

సిమ్లా, మే 27:—

ఇండియా సైన్యంయొక్క మొదటి విమాన దళము (స్క్వాడ్రను) పూర్తిగా తయారగుట వలన రెండవ సైమానికదళమునకు, మనుష్యులను సేకరించుచున్నారు. విమానములను నడుపుటలో శిక్షణపొందినవారిని గ్రౌండు ఇంజనీర్లను వెంటనే స్వీకరించి, ఎక్కువ విద్యావంతులైనవారిని ఈ దళములో చేర్చుకొని తరువాత వారికి వైమానికశిక్షణ ఇచ్చుపని కొంతకాలమైన తర్వాత ప్రారంభింతురు.

టెరిటోరియల్ సైన్యమునకు 8 క్రొత్తదళములు చేర్చబడినవి. కాబట్టి ఆ సైన్యములో మొత్తముదళముల సంఖ్య 24.

సంస్థానసైన్యములో నాలుగు బెటాలియనులు సంస్థానములలోనికేంద్రములకు పంపివేయబడెను. ఒక తుపాకులదళము మాత్రం బ్రిటిషిండియాలో అట్టిపెట్టుకొనిరి. మరికొన్ని సంస్థానముల సైనికదళములను, నవీనకాలపు యుద్ధపద్ధతులలో శిక్షణ ఇచ్చుటకుగాను పిలిపించుచున్నారు.

ఫ్రాన్సుకు పంపిన ఇండియా సైన్యభాగము రాయల్ ఇండియన్ ఆర్మీ సర్వీస్ కార్ప్సుకు సంబంధించినది. ఈ కార్ప్సుకు సంబంధించిన కమిషను అధికారపదవులకు క్రొత్తవారిని ఈ నెలలో చేర్చుకొనిరి. 18 మంది భారతీయుల కీ అధికారపదవు లొసగబడెను. మరి 14 మంది భారతీయులకు అవకాశ ముదయించినపుడు డిట్టి అధికారపదవు లిత్తుగు.

సైనికశాఖ ప్రకటనలో తెలిపిన సైనిక విస్తరణపు తేర్పాట్లు ఎట్లు చేయ లచినది, త్వరలో ప్రకటన వెలువడగలదు. (యు. ప్రె)

పంజాబు శాసనసభలోని మంత్రివర్గ మెంచీలను బాంబులతో కూల్చుటకు కుట్రచేసినాడన్న నేరముపైన సోషలిస్టు మహమ్మద్ హుసేను సైఫీ కాంగ్రీమీదికేసు, ఇవాళ లాహోరులో ఎత్తుకొనబడింది సాక్ష్యము తీసుకొనుటకుగాను జూన్ 6 వరకు వాయిదా వేయబడింది.

భారతదేశ రక్షణము

బ్రిటిష్‌వారి అశ్రద్ధ

సర్ చిమన్‌లాలు సెటల్‌వాదు ఖండనము

బొంబాయి, మే 27:—

భారత దేశరక్షణమును గూర్చియు, ఇంగ్లండుయొక్క అశ్రద్ధనుగూర్చియు మితవాద నాయకుడగు సర్ చిమన్‌లాల్ సెటల్‌వాదు గారిట్లు ప్రకటన గావించుచున్నాడు:-

చాల దీర్ఘసంవత్సరములు నిద్రపోయి లేచిన వారవలె ఇండియా ప్రభుత్వమువారు యిప్పుడు మేల్కొని యెంతవరకు పీలగనో అంతవరకు సైన్యములను అభివృద్ధిచేయు టవసరమని గ్రహించిరి. భూమిమీదను, సముద్రముమీదను, వాయువులోను పోరాడి తమ్ము దాము రక్షించుకొనుశక్తి భారతదేశమునకు లేకుండ బ్రిటిషువారు తమ 150 సంవత్సరముల పరిపాలనములో చేసిరి. భారతదేశములో 40 కోట్ల ప్రజలు కలరు రాజపుత్రులు, మహారాష్ట్రులు, మహమ్మదీయులు మున్నగు క్షాత్రజాతులవారు కలరు. వీరితో గొప్ప సైన్యములను అభివృద్ధి చేసియుండినచో దేశమును రక్షించుటకు మాత్రమే గాక, సామ్రాజ్యమునకు తోడ్పడుటకు గూడ నని పరికిన చెప్పితిని కొన్నాళ్లక్రిందట బొంబాయి విశ్వవిద్యాలయోపాధ్యాయుడుగా నుంటిని. అప్పుడు విల్లింగ్డన్ ప్రభువు విశ్వవిద్యాలయమునకు ఛాన్సెలరుగా నుండెను. మే మిరువురము కలిసి యానివర్సిటీ బ్రెయిండింగుకొరకు నేర్పరుచ ప్రయత్నించితిమిగాని సైనికాధికారులు మాకేమో ఆటంకములు కలిగియుండిరి. ఈ యుద్ధము సెప్టెంబరులో ప్రారంభమయ్యెను. అప్పుడే ప్రయత్నములు ప్రారంభించి యుండినచో యిప్పటికి బ్రహ్మాండమైన సేన అభివృద్ధియై యుండెడిది. సెప్టెంబరునుండి యిప్పటివరకు ఇంగ్లండులో నెంతపని జరిగెనో మనకు తెలియును. అంతపని గాకపోయినను కొంతపనియైనను మనదేశములో జరిగియుండవచ్చును. దేశరక్షణకు తగిన యేర్పాటులున్నగాని అధినివేశ ప్రతిపత్తిరక్షణను, స్వాతంత్ర్యమునను మనము ప్రయోజనముండెడు. జపానువారు మనవలె పౌరులందరికిని నిర్బంధసైనికశిక్షణము ఉండవలెను. ఇట్లు జరిగినచో స్థితిగతులన్నియు మారి, భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము లభించును. భారతదేశముయొక్క పదుద్దేశ్యము కాంగ్రెసు నాయకు లన్నట్లు ప్రజాప్రతినిధిపరిషత్తు నేర్పరచుటవలన తెలియరాదు. విదేశీయుల దండయాత్రను తిరగగొట్టు శక్తి దేశమునకు కలుగజేయుటవలన తెలియును. గాంధిగారి అహింసలో యెక్కువ విశ్వాస ముండుటవలన ఈ విషయమునకు ప్రాముఖ్య మొసంగ బడుట లేదని తలచుచున్నాను. భారతదేశము అహింసనవలంబించును గనుక ప్రపంచ మంతయు భారతదేశముపై నభిమానము కలిగియుండురని గాంధిగారనుకొనుచున్నారు. అందుకనే సైన్యము లవసరము లేదని ఆయన చెప్పుచున్నాడు. ఈ అభిప్రాయము గాంధిగారి మెదడులో మాత్రమున్నది. ఎప్పటికిని యిది నేరవేరదు.

(అ. ప్రె.)

కాంగ్రెసుదే తప్పు!

జిన్నాగారి ప్రకటన

ఎమెరీప్రకటనపై అభిప్రాయము

బొంబాయి, మే 27:—

దేశస్థితియు, అంతర్జాతీయ స్థితియు చాల విషమముగా నున్నవని నేను సంపూర్ణముగా గ్రహించుచున్నాను. ప్రస్తుతసమయమున ముస్లింలీగు చేయదగిన దేమని మనము విచారింపవలసియున్నది. ఇంతవరకు మనము బ్రిటిషుప్రభుత్వమువారికి యిబ్బందులు కలుగజేసియుండలేదు. యుద్ధమును జరుపుటలో బ్రిటిషుప్రభుత్వమువారికి మనము ప్రతిబంధకములు కలిగించియుండలేదు. కొన్ని విషయములలో మనము బ్రిటిషువారి వాగ్దానమును కోరితిమి. లీగువారి ఆమోదము లేకుండ భావి రాజ్యాంగ విధానము విషయమై బ్రిటిష్‌వారు ప్రకటన చేయరాదని ముఖ్యముగా కోరితిమి. ఇట్టి ప్రకటన జరుగులోపుగా లీగువారు హెచ్చుగా నున్న రాష్ట్రములలో ప్రభుత్వములవారు బ్రిటిషు ప్రభుత్వమునకు తోడ్పడ వచ్చునని గూడ చెప్పితిమి. రాష్ట్రములలో కాంగ్రెసువారును, మనమును గౌరవప్రదమగు ఒడంబడిక చేసుకొనవలెనని గతనవంబరులో రాజప్రతినిధి కోరగా నందుకై మనము ప్రయత్నించితిమి. ఇట్లు జరిగియుండినచో ప్రస్తుత రాజ్యాంగవిధానమునకు లోబడియు, ప్రస్తుత చట్టములకు లోబడియు, కేంద్రప్రభుత్వములోగూడ మన ప్రతినిధులనియమింపబడి యుండెడివారు. కాని ఈ సూచనను గాంధిగారును, కాంగ్రెసువారును నిరాకరించిరి. ఫిబ్రవరిలో రాజప్రతినిధి యిందుకై మరియొక ప్రయత్నము గావించెనుగాని అదియు విఫలమయ్యెను. అప్పటినుండియు కాంగ్రెసువారి మాటకుగాను రాజప్రతినిధి వేచియున్నాడని తోచుచున్నది.

ఇది యిట్లుండ కొందరు పత్రికలలో నేమేమో వ్రాతలు వ్రాయుచున్నారు. కాంగ్రెసుపైనను, మనపైనను గూడ వాయుతప్పబట్టుచున్నారు. వీరికి సంగతులు తెలియవు. నిష్కపటముగా మాటాడ వారు భయపడుచున్నారు. కాంగ్రెస్ వారిని, లీగువారిని ఒకేకట్టితో వారు కొట్టుచున్నారు. ఇతరవరకు మనము సహాయనిరాకరణమును ప్రకటింపలేదు. సత్యాగ్రహము ప్రకటింపలేదు. లీగుహారిని కాంగ్రెసు దయాధర్మ భిక్షముపై నాధారపడునట్లు చేయుట కాంగ్రెసువారి ఉద్దేశ్యమని మనకు బాగుగా తెలియున్నను శాసనోల్లంఘనము ప్రారంభించుటకు మనము సన్నాహములు చేయుటలేదు. కేంద్రశాసనసభలో కాంగ్రెస్‌పార్టీ డిప్యుటేషనుకు సత్యమూర్తిగా దేమి చెప్పుచున్నారో చూడుడు: "రాష్ట్రములలోను, కేంద్రమునందును ప్రజాప్రతినిధి ప్రభుత్వము నేర్పడవలెను. ఎంతత్వరగా నేర్పడిన నంతమంచిది. 'పాకిస్థాను లేదు, కొయిలిమను మంత్రివర్గములు లేవు. వీలుగాని రక్షణలు లేవు. మీరు మెజారిటీతో రాజీపడవలెను' అని ఎమెరీగారు లీగువారితో చెప్పినచో ఆయన సామర్థ్యము కనబడును. ఇట్లు ఆయన చెప్పినచో తక్కినదంతయు సుకర మగును.

కాంగ్రెసువారి పన్నాగములను లీగువారు ప్రతిఘటించుచుండుటవలననే కాంగ్రెసువారు శాసనోల్లంఘనమును వెంటనే ప్రారంభింపక మహమ్మదీయుల తలలపై విచ్ఛుకత్తులను పట్టుకొని యున్నారని బ్రిటిష్ ప్రభుత్వమువారు గ్రహించియుండవలెను.

నెహ్రూగారితో ముఖ్యమగు చర్చలు

సరిహద్దు కాంగ్రెసు సంఘ సభ్యుల సమావేశం

సంభాషణాంశములు రహస్యముగా నుంచుట

పెషావరు, మే 27:—

సరిహద్దు రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘ సభ్యులును, ప్రముఖులగు రెడ్‌షర్టు నాయకులును, సరిహద్దు రాష్ట్రమాజీ కాంగ్రెసు మంత్రులును నెహ్రూగారితో అతి ముఖ్యమగు సమస్యలను చర్చించుటకుగాను, సమావేశమైరి. 8 గంటల నేపు చర్చలు జరిగెను. జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను గురించి చర్చలు జరిగెననియు, సరిహద్దురాష్ట్రమునకు సంబంధించిన ప్రత్యేక సమస్యలు గూడ చర్చకు వచ్చెననియు నెహ్రూగారు చెప్పిరిగాని అంతకన్న ఎక్కువగా ఏమియు చెప్పలేదు. సంభాషణాంశములు రహస్యముగా నుంచబడుచున్నవి. నెహ్రూగారు తా మిటీవల చేసిన వివిధ ప్రకటనలయొక్క అర్థమును ప్రాముఖ్యమును సమావేశములో వివరించినట్లు తెలియుచున్నది. నెహ్రూ మాజీ కాంగ్రెసు ప్రధాని ఖాన్‌సాహెబు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గార్లు నిన్న రాత్రి చాలాసేపు ముచ్చటించిరి.

బన్నూజిల్లాలో కాంగ్రెసు ప్రచారము చేయుచున్న దాదాభాయినౌరోజి మనుమరాలు ఖుర్షిద్దీన్ కన్య, నేటి మధ్యాహ్నం నెహ్రూగారిని సందర్శించి, సరిహద్దు జాతులదోపిడులను, బాలికాపహరణములను నివారించుటకు తాను చేయుచున్న పనిని ఎరిగించెను. ముస్లిం మతగురువులచేత సరిహద్దుజాతులకు, దోపిడులు బాలికాపహరణములు జరుపరాదని ఉత్తర్వుచేయించినసంగతి తెలిపెను.

ఖుదాయి కిత్మత్‌గారల వాయువులతో నెహ్రూగారు రెండు గంటసేపు సంభాషించిరి. అబ్దుల్‌గఫార్ ఖానుగారు కూడ ఆ సమయమున అక్కడ నుండిరి. నెహ్రూగారు నేటి సంభాషణలలో అంతర్జాతీయ పరిస్థితులను గురించి ఎక్కువగా మాట్లాడించినట్లు తెలియుచున్నది.

ఆఫ్ఘను స్వాతంత్ర్య జనోత్సవ సందర్భమున జరిగిన విందులో నెహ్రూగారు పాల్గొనిరి.

అమెరికాకు నెహ్రూగారి ఆహ్వానము

నెహ్రూగారు నిరాకరించుట

పెషావరు, మే 27:—

అమెరికాలోని రాజకీయ ప్రముఖులును, ప్రజానాయకులును నెహ్రూగారిని అమెరికా రావలసినదని ఆహ్వానించుచున్నారట. అమెరికా వచ్చుట తమ కెంత సంతోషప్రదమైనను, అంతర్జాతీయపరిస్థితులవల్లను, ప్రస్తుతసందర్భములలో ఇండియాలో చాలా ముఖ్యమగు సమస్యలు బయలుదేరుచు తమకు చాలాపని కల్పించుటవల్లను, తాము అమెరికాకు రాజాలమని నెహ్రూగారు ప్రత్యుత్తర మిచ్చినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

ఆఫ్ఘను స్వాతంత్ర్యదినము

నెహ్రూగారు పాల్గొనుట

పెషావరు, మే 27:—

ఆఫ్ఘనిస్థానం స్వాతంత్ర్యము సంపాదించిన దినమును స్మరించుటకు నే డిక్కడ జరుగుచున్న విందులో నెహ్రూగారును, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాను, ఖాన్‌సాహెబు గార్లును పాల్గొనిరి. ఆఫ్ఘనీస్థానమునకు వర్తక ప్రతినిధి మహమ్మద్ హకింఖానుగారు కీర్తిశేషులైన ఆఫ్ఘనిస్థాన పురాజు నాదిర్షాగారిని చాలా పొగడిరి.

(అ. ప్రె.)

ఎమెరీగారి ప్రకటన విషయమునను, రాజప్రతినిధి విజ్ఞాపనము విషయమునను ఒక్కటొక టెప్పదగియున్నది. బ్రిటిష్ వారు మహమ్మదీయ నాయకులను విశ్వసింపవలెను. ఈవిశ్వాసము ప్రకటింపమార్గములు అనేకములు కలవు. వారు సన్మిత్రులవలె మన హృదయపూర్వక సహకారము నాశించునో మనము తోడ్పడకపోము. జూన్ మధ్యభాగమునకు పూర్వమే నేను లీగు వర్కింగ్ కమిటీని సమావేశపరుతును. అసభలో అన్నివిషయములు విచారింపబడును." (అ ప్రె)



సరిహద్దు సమస్య

పండిత నెహ్రూగారి ప్రకటనము

కాంగ్రెసువారు పరిష్కరింప గలుగుదురనుట

పిషావరు, మే 28:—

రాత్రి నమ్మక్ మండీలో కొప్పళభ నందు ఉపన్యసించుచు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు సరిహద్దు సమస్యనుగూర్చి ప్రస్తావించిరి. అంతర్జాతీయ స్థితిగతులు మరింత విషమముగనో కొండజాతులవారు బ్రిటిష్ దేశములోనికి దాడులుచేయుటకు కాంగ్రెస్‌వారెన్నటికిని సహింపరు. కాని సరిహద్దుప్రజలకు మిత్రభావమును చేయుచాది, వారి కష్టము లేవో సానుభూతితో విచారింప కాంగ్రెసువారు సిద్ధముగా నుండిరి. సరిహద్దుప్రజలలోనికి వెళ్లి వారిని సంప్రదింపఖాన్ అబ్దుల్ గఫూర్‌ఖానుగారు కోరుచుండెను. ఎన్నిసారులో తన అభిప్రాయమును ఖానుగారు ప్రభుత్వమువారికి తెలిపిరి. కాని యింతసైన్యము, సాధనసంపత్తియుండిన తామే ప్రయత్నించి విఫలమనోరథులైనప్పుడు కాంగ్రెసువారిని పరిష్కరింపనిచ్చుట వారికి అవమానకరము కదా! వజీరుస్థానమునకు రాయబారము వెళ్లవలసినదని సరిహద్దు రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘమువారు ప్రభుత్వమునకు విజ్ఞప్తి పంపిరి. కాని అదియేమైందో తెలియదు. విదేశదండయాత్ర జరుగునని యెన్నడును యెట్లు భీతిపడరాదు. ఈ విషయమునగూడ నెవ్వరు భీతిపడరాదు. సమయమువచ్చినప్పుడు కాంగ్రెస్ వారు సమస్యను సరిగా పరిష్కరింపగలుగుదురు అని ఆయన చెప్పెను. (అ. ప్రె)

మైసూరు శాసనసభ ఎన్నికలు

కాంగ్రెసువారు పోటీ చేయరు

బంజుల్‌గడ్, మే 27:—

సంస్కరింపబడిన రాజ్యాంగవిధానము ననుసరించి రెండు శాసనసభలకు జరుగు ఎన్నికలలో పోటీ చేయుటకు మైసూరు స్టేటుకాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు నిన్న తీర్మానించిరి. వర్కింగ్ కమిటీ నిర్ణయమును ధృవపరుచుచు అఖిల మైసూరు స్టేట్ కాంగ్రెస్ సభ జూన్ మూడవవారమున సమావేశ మగుచున్నది.

(అ. ప్రె.)

సర్ రోజర్ లూమ్‌లీగారు

సిమ్లా, మే 28:—

బొంబాయి గవర్నరు సర్ రోజర్ లూమ్‌లీగారు ఈ నెలాఖరున శాసనసభనుండి సిమ్లావస్తారు. ఇచ్చట ఆయన రాజప్రతినిధితో దేశస్థితిగతులను ముచ్చటింతురు. (అ. ప్రె)

సాంఘికసమస్యా పరిష్కారం

సిక్కులకు మహాత్మునివాగ్దానం

లాహోరు, మే 24:—

ముస్లిములు ఇష్టము ప్రకటించుచో దేశవిభజన పద్ధతికిగూడ అంగీకరింతునని మహాత్ముడు సిమ్లకోకసందర్భమున వ్రాసిన వ్యాసము దేశవిభజన ప్రతిఘటనమునను ప్రతిఘటించుటకై రక్షణ ధారపోయుటకు నిశ్చయించుకొన్న సిక్కులలో కలవరము కలిగించుటవలన వారి నాయకులను మాస్టరు తారాసింగుగారు మహాత్ముని లేఖ ద్వారా మహాత్ముడిట్లు ప్రత్యుత్తరము వ్రాయుచున్నాడు:—

"లాహోరు కాంగ్రెసు తీర్మానమును కాంగ్రెసు అనుసరించును. సిక్కుల కిష్టములేనట్లైతే మన సాంఘికసమస్యను పరిష్కరించుదు."

(యు. ప్రె.)

'ప్రతాప్' కార్యాలయ సోదా

లాహోరు, మే 25:—

లాహోరు దేశభాషా దైనిక పత్రిక యగు ప్రతాప్ కార్యాలయమును పోలీసులు సోదా చేసి అమృతసరము రిపోర్టరుచే పంపబడిన ఒక వార్తను తీసికొనిరని చెప్పబడుచున్నది. రిపోర్టరు నిన్న అరెస్టుచేయబడెను. ఆతడు ఖాన్సారులకు సంబంధించిన వార్త నొకదానిని పంపియుండెను. సోదా డిప్టీ అఫ్ ఇండియా పబ్లిసిటీ వలన జరిగెనని తెలియుచున్నది.

(అ. ప్రె)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.